భవిష్యత్ ప్రజాపాలన
మా వార్త రేపటి భవిష్యత్తుకు నిదర్శనం
bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in
తెలుగు దినపత్రిక
ASN NEWS
ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి  తెలంగాణ - రంగారెడ్డి  సంపుటి : 01  సంచిక : 83 శనివారం , ఏప్రిల్ 25 , 2026 ,  పేజీలు - 12  వెల : 1 /-

# చర్చలతోనే పరిష్కారం..

## ప్రాణాలు తీసుకోవద్దు: ఆర్టీసీ నేతలతో భట్టి విక్రమార్క

**మంత్రుల బృందంతో జేఏసీ నేతల భేటీ**

**డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన మల్లు భట్టి**

**ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ**



**హైదరాబాద్,ఏప్రిల్24 :** ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సచివాలయంలో మంత్రుల బృందంతో కలిసి జేఏసీ నేతలతో భేటీ అయిన ఆయన, సమస్యలు ఎంత క్లిష్టమైనా చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని, ప్రాణాలు తీసుకోవడం సరైన నిర్ణయం కాదని హితవు పలికారు. ఇది మనందరి 'ప్రజా ప్రభుత్వం' అని, ఎవరినీ శత్రువులుగా చూసే స్వభావం తమకు లేదని స్పష్టం చేశారు. **మిగతాది 2లో...**

# హుగ్లీ నదిలో ప్రధాని విహారం

**బెంగాలీల్లో గంగానదికి ప్రత్యేకత ఉంది**

**ఎక్స్ వేదికగా ఫోటోలు పంచుకున్న మోడీ**



**కోల్‌కతా,ఏప్రిల్24 :** ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమ బెంగాల్లో పర్యటిస్తున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని హుగ్లీ నదిలో బోట్ రైడ్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా కెమెరాను చేతపట్టి నది అందాలను క్లిక్‌మనిపించారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఆయన ఎక్స్‌లో పంచుకున్నారు. హుగ్లీ నది బెంగాల్ సంస్కృతితో ముడిపడి ఉందని మోదీ పేర్కొన్నారు. బెంగాలీల జీవితాల్లో గంగానదికి ఒక ప్రత్యేక స్థానం ఉందని, దాని జలాలు ఒక ప్రాచీన నాగరికత స్ఫూర్తిని మోసుకెళ్తాయన్నారు. ఉదయం హుగ్లీ నది తీరంలో కొంత సమయం**మిగతాది 2లో...**

# బీజేపీలోకి రాఘవ్ చద్దా

**ఆమ్ ఆద్మీ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ..**

**మూడింట రెండొంతుల మంది ఆప్ రాజ్యసభ ఎంపీలతో కలిసి బీజేపీలో విలీనం!**

**పార్టీ తన ఆశయాలకు దూరమైందంటూ చద్దా విమర్శలు**

**రాజ్యసభ ఉపనేత పదవి నుంచి తొలగింపే కారణమని ప్రచారం**



**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి భారీ రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు, కీలక నేత, రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా బీజేపీలో చేరనున్నట్లు సంచలన ప్రకటన చేశారు.

మిగతాది 2లో...

# ఆర్టీసీ కార్మికులకు రేవంత్ తీరని ద్రోహం

**రేవంత్ నిర్లక్ష్యమే శంకర్ గౌడ్‌ను బలితీసుకుంది**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్,ఏప్రిల్24 :**

వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసి డ్రైవర్ శంకర్ గౌడ్‌ది ఆత్మహత్య కాదు.. అది ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రెండున్నరేళ్లుగా సీఎం రేవంత్ ఆర్టీసి కార్మికులకు చేస్తున్న తీరని ద్రోహాన్ని తట్టుకోలేకే శంకర్ గౌడ్ బలవన్మరణానికి పాల్పడ్డారని అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణకు, తోటి కార్మికుల హక్కుల సాధనకు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ శంకర్ గౌడ్ పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి నివాళులు అర్పించేందుకు కూడా అనుమతించకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ మండిపడ్డారు. పు÷-టటెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితోపాటు, బీఆర్ఎస్ నేతలు, ఆర్టీసీ కార్మికులు, కార్మిక సంఘాల నేతలను నర్సంపేటలో అరెస్టుచేయడం చాలా దారుణమని అన్నారు. **మిగతాది 2లో...**



# ఆర్టీసీ సమ్మెకు బలయిన శంకర్‌గౌడ్

**పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం**

**చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి**

**సిఎం రేవంత్ సంతాపం, మంత్రి పొన్నంల సంతాపం**



**హైదరాబాద్,ఏప్రిల్24 :**

ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చెందారు. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. అపోలో ఆస్పత్రిలో శంకర్ గౌడ్ మృతదేహానికి పోస్టుమార్టం పూర్తైంది. **మిగతాది 2లో...**


# మహిళా బిల్లుపై అసెంబ్లీలో చర్చ

**వ్యతిరేకించిన పార్టీల తీరును ఎండగతాం**

**ఎన్‌డిఎ నేతలతో చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్**

**అమరావతి,ఏప్రిల్24**

చట్టసభల్లో మహిళ రిజర్వేషన్ బిల్లుపై ఇండియా కూటమి వైఖరిని ప్రజలకు ముఖ్యంగా మహిళలకు వివరించాలని ఎన్డీయే కూటమిలోని పార్టీల నేతలకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతిలో ఎన్డీయే నేతలు, ఆయా పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. అందులో ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీతోపాటు ఇతర భాగస్వామ్య పక్షాల వైఖరిని ప్రజలకు వివరించాలని సీఎం చంద్రబాబును పీవీఎన్ మాధవ్ కోరారు. అందుకు సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. రాబోయే 10 రోజుల్లో **మిగతాది 2లో...**



# ఏడుగురు ఐపిఎస్‌ల బదిలీలు

**హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్**

**ఫ్యూచర్ సిటీ కమిషనర్‌గా తరుణ్ జోషి**


2లో.


# నేడు పార్టీపేరును ప్రకటించనున్న కవిత

**కార్యకర్తల సమక్షంలో జెండా, ఎజెండా వెల్లడి**

**తెలంగాణ ప్రజా జాగృతి అంటూ ప్రచారం**

**హైదరాబాద్,ఏప్రిల్24 :**

తెలంగాణలో మరో కొత్త పార్టీ పురుడుపోసుకుంటుంది. శనివారం కవిత కొత్త పార్టీ ప్రకటించబోతున్నారు. పార్టీ పేరు ప్రకటన విడుదల కాబోతున్నది. శనివరాం ఉదయం 10 గంటలకు.. కవిత తన పార్టీ పేరును ప్రకటించబోతున్నారు. జెండా, ఎజెండా విడుదల చేయబోతున్నారు. **మిగతాది 2లో...**



# ప్రజాపాలన ప్రత్యేక కార్యక్రమాలు అమలు

**10 థీమ్ లపై శాఖల వారీగా కార్యక్రమాలు -డ్రగ్స్ అడ్డుకట్టకు పిల్లలు, యువతలో చైతన్యం**

**హైదరాబాద్,ఏప్రిల్24:**

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా 10 థీమ్ లతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో విస్తృత స్థాయిలో కార్యక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలను ఆయా కార్యక్రమాల్లో భాగస్వాములను చేసి, థీమ్ ల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో ఇప్పటివరకు పరిశుభ్రత-ఫైళ్ల పరిష్కారం, ఆరోగ్యం, ఆరైవ్- అలైవ్ కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. **మిగతాది 2లో...**



# ఆర్టీసీ సమ్మెకు బలయిన శంకర్‌గౌడ్

(మొదటి పేజీ తరువాయి)

బంధువులకు శంకర్ గౌడ్ మృతదేహాన్ని అప్పగించారు. స్వస్థలానికి శంకర్ గౌడ్ మృతదేహం తరలించారు. గురువారం ఆర్టీసీ డ్రైవర్ పెట్రోల్ పోసుకొని నిప్పంటిచుకున్న విషయం తెలిసిందే. గత రెండ్రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. ఈ సమ్మెలో భాగంగా గురువారం రాష్ట్రంలోని అనేక చోట్ల కార్మికులు నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలోనే వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సమ్మెలో పాల్గొన్న శంకర్‌గౌడ్(55) పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆయనను వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే 80 శాతం కాలినగాయాలు కావడంతో హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందారు. అత్యక్రియలకు ప్రముఖ రాజయకీయ నాయకులు హాజరుకానున్నారు. మరోవైపు.. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ బలవన్మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోబలం కలగాలని ప్రార్థించారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆ కుటుంబాన్ని దు:ఖసాగరంలో ముంచిందని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేస్తుందని గుర్తు చేశారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆర్టీసీ కార్మికులు ఆందోళన చెందవద్దని క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

# బీజేపీలోకి రాఘవ్ చద్దా

(మొదటి పేజీ తరువాయి)

తనతో పాటు మూడింట రెండొంతుల మంది ఆప్ రాజ్యసభ సభ్యులు కూడా బీజేపీలో విలీనం కానున్నారని చెప్పడం సంచలనం సృష్టించింది. ఈరోజు ఢిల్లీలో సీనియర్ ఎంపీలు అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్‌లతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాఘవ్ చద్దా ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "15 ఏళ్లుగా ఆప్‌కు అంకితభావంతో పనిచేశాను. కానీ ఒకప్పుడు అవినీతి నిర్మూలన నినాదంతో అధికారంలోకి వచ్చిన పార్టీ ఇప్పుడు నిజాయతీ రాజకీయాలకు దూరమైంది. నేను సరైన వ్యక్తినే, కానీ తప్పుడు పార్టీలో ఉన్నాను. అందుకే పార్టీకి దూరమై ప్రజలకు దగ్గరవుతున్నాను" అని వ్యాఖ్యానించారు. ఆప్‌కు రాజ్యసభలో మొత్తం 10 మంది సభ్యులు ఉండగా, వారిలో మూడింట రెండొంతుల మంది తనతో పాటు బీజేపీ వైపు వస్తున్నారని చద్దా పేర్కొన్నారు. వీరిలో ప్రముఖ క్రీడాకారుడు హర్భజన్ సింగ్, స్వాతి మాలివాల్ వంటి వారు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా పార్టీలో రాఘవ్ చద్దా అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇటీవల ఆయన్ను రాజ్యసభలో ఆప్ ఉప నాయకుడి పదవి నుంచి తొలగించి, ఆ స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించారు. ఈ పరిణామం పార్టీ అంతర్గత విభేదాలను బహిర్గతం చేసింది. ఈ నేపథ్యంలోనే చద్దా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇప్పటికే పలు సవాళ్లను ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ నాయకత్వానికి ఈ పరిణామం మరింత ఇబ్బందికరంగా మారింది.

# మహిళా బిల్లుపై అసెంబ్లీలో చర్చ

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ సమావేశాల వేదికగా 'ఈ అంశం' పై చర్చిద్దామన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ మినహా అన్ని పక్షాలు సమర్థించాయని ఆయన గుర్తు చేశారు. మహిళ రిజర్వేషన్ బిల్లును మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని వివరించారు. 2023లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై మోదీ ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఒక కమిటీని నియమించినట్లు సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, జనసేన పార్టీ నేత, మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ కమిటీలో ఉంటారని పేర్కొన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ.. ఇప్పటికే నిడదవోలులో నిరసన ర్యాలీ నిర్వహించిన విషయాన్ని పీవీఎన్ మాధవ్ ప్రస్తావించారు. ప్రతి ఎమ్మెల్యే.. తన అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రెస్ మీట్ పెట్టి ఈ అంశాన్ని వివరించాలని నేతలకు సూచించారు. అదే విధంగా త్వరలో ఆ అంశాన్ని ప్రజలకు వివరించేందుకు మూడు ప్రాంతాలు.. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలో బహిరంగ సభలు ఏర్పాటు చేయాలని ఈ టెలి కాన్ఫరెన్స్‌లో కూటమి నేతలు నిర్ణయించారు.

# హుగ్లీ నదిలో ప్రధాని విహారం



(మొదటి పేజీ తరువాయి)

గడిపినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో నదిలో పడవ నడిపేవారితో పాటు, ఉదయపు నడకకు వచ్చిన వారితో కాసేపు ముచ్చటించినట్లు తెలిపారు. పడవ నడిపేవారి శ్రామిక శక్తిని ఈసందర్భంగా మోదీ కొనియాడారు. ఎన్నికల్లో గెలిపిస్తే.. పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హుగ్లీ నది ఒడ్డున తాను వెచ్చించిన సమయం చాలా ప్రత్యేకమైనదని మోదీ మరో పోస్టులో పేర్కొన్నారు. చరిత్రాత్మక విద్యాసాగర సేతు, హావ్‌డా వంతెనను దగ్గరగా చూడటం ఆనందంగా ఉందన్నారు.

-------------------

# ఏడుగురు ఐపిఎస్‌ల బదిలీలు

## హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్

## ఫ్యూచర్ సిటీ కమిషనర్‌గా తరుణ్ జోషి

**హైదరాబాద్,ఏప్రిల్24**

రాష్ట్రంలో ఏడుగురు సీనియర్ ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు సీఎస్ రామకృష్ణా రావు ఉత్తర్వులు జారీ చేశారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్ నియమితులయ్యారు. విజిలెన్స్ డీజీగా డీఎస్ చౌహాన్ బదిలీ అయ్యారు. మల్టిజోన్ 2 ఐజీగా షానవాజ్ ఖాసిం నియిమితులయ్యారు. ఆయన పోలీసు పర్సనల్ ఐజీగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు. ఫ్యూచర్ సిటీ కమిషనర్‌గా తరుణ్ జోషి నియమితులయ్యారు. డ్రగ్స్ కంట్రోల్ డీజీగా అవినాష్ మొహంతిని నియమిస్తూ, ఆయనకు ఏసీబీ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇకపోతే మల్కాజిగిరి పోలీసు కమిషనర్‌గా బి.సుమతి, ఐజీ కార్తికేయకు ఎస్ఐబీ ఐజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

# ఆర్టీసీ కార్మికులకు రేవంత్ తీరని ద్రోహం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అక్రమంగా అరెస్టు చేసిన వారందరినీ బేషరతుగా విడుదల చేయడంతోపాటు, శంకర్ గౌడ్ కుటుంబసభ్యులు, ఆర్టీసి కార్మికుల విజ్ఞప్తిమేరకు ఆర్టీసి డిపో వద్ద నివాళులు అర్పించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కారు రాక్షసత్వం వల్ల కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అలాగే శంకర్ గౌడ్ గారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అన్నివిధాలా ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నా, కనీసం సోయి లేని సర్కారు అంతులేని నిర్లక్ష్యం వల్లే ఇవాళ ఉద్యమం నాటి దృశ్యాలు, ఆత్మబలిదానాలు చేసుకునే పరిస్థితులు చూస్తున్నామని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల వేళ సవాలక్ష హామీలిచ్చిన రేవంత్ రెడ్డి కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా ఇప్పటికీ నెరవేర్చకపోవడంతోనే ఆర్టీసీ కార్మిక లోకం ఇవాళ తీవ్ర నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతోందని కేటీఆర్ అన్నారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్రలను ఇకనైనా మానుకుని ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి, ఇచ్చిన హామీలను, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. రాష్ట్రంలో ఒకేరోజు ముగ్గురు ఆర్టీసీ డ్రైవర్లు ఆత్మహత్య ప్రయత్నాలు చేసిన సంఘటన తెలంగాణ చరిత్రలో ఓ చీకటి రోజుగా మిగిలి ఉంటుందని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో ఏకకాలంలో ఇన్ని బాధాకరమైన సంఘటనలు జరిగినా మానవత్వం లేని కాంగ్రెస్ సర్కారులో కనీసం చలనం లేకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఆర్టీసీ కార్మిక సోదరుల్లారా.. దయచేసి మనోధైర్యాన్ని కోల్పోకండి. మీ పోరాటాలకు బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ నిరంకుశ కాంగ్రెస్ సర్కారు, ఈ అసమర్థ ముఖ్యమంత్రి మెడలు వంచి ఆర్టీసీ కార్మికుల న్యాయమైన హక్కులను సాధించే వరకూ మనమంతా కలిసి సంఘటితంగా ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు.

------------------

# నేడు పార్టీపేరును ప్రకటించనున్న కవిత

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు కాబోతున్నది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, కామ్రేడ్ పార్టీలకు ధీటుగా పోరాటానికి సిద్ధం అవుతున్న కవిత పార్టీ ప్రకటన ఎలా ఉండబోతుంది అనేది ఉత్కంఠ రేపుతోంది. కవిత పార్టీకి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ అద్వయ కన్వెన్షన్ సెంటర్ వేదికగా బహిరంగ సభలో కవిత తన పార్టీ పేరును ప్రకటించబోతున్నారు. ఈ సభకు సుమారు 30 వేల మంది జన సమీకరణ చేస్తున్నట్లు జాగృతి శ్రేణులు తెలిపారు .మేడ్చల్ సభలోనే కవిత పార్టీ పేరు జెండా, ఎజెండాను ప్రకటించనున్నారు. కవిత పార్టీ పేరు 'తెలంగాణ ప్రజా జాగృతి', 'తెలంగాణ ప్రజా వికాస సమితి' అంటూ జోరుగా ప్రాచారం సాగుతోంది. ఈమేరకు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులతో కవిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. తెలంగాణ జాగృతి పేరుతోనే ఇప్పటికే చేరికలు ప్రారంభమయ్యాయి. బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు, పలువురు కార్యకర్తలు కవిత సమక్షంలో పార్టీలో చేరారు. జాగృతి జనం బాట కార్యక్రమంతో పార్టీకి సంబంధించిన గ్రౌండ్ వర్క్‌ను ఆమె పూర్తి చేశారు. అటు అధికార పార్టీ కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ పార్టీ నీ ,మరోవైపు బిజెపిని టార్గెట్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు కవిత. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు కవిత. కవిత పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు నాంది పలకనున్నారు. ఇంటిపార్టీతో బందం తెంచుకున్న ఆమె తెలంగాణ రాజకీయాల్లో కొత్త జెండా పాతబోతున్నారు. తనకున్న పరిచయాలు, వాక్చాతుర్యంతో ఆమె ముందుకు నడవాలని చూస్తున్నారు. ప్రధానంగా మహిళలను, ఎస్సీ, బిసి వర్గాలను అక్కున చేర్చుకోవడం ద్వారా పార్టీని బలోపేతం చేసేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# ప్రజాపాలన ప్రత్యేక కార్యక్రమాలు అమలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ నెల 26 వరకు సంక్షేమం పై కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 27 నుండి మే నెల 2 వ తేదీ వరకు పిల్లల భద్రత లో భాగంగా డ్రగ్స్ కు అడ్డుకట్ట వేయుటకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై విద్యార్థులు, యువత, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారు. మే 4 నుంచి 10 వరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, రెవెన్యూ, విద్యుత్, నీటి పారుదల అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అభివృద్ధికి విద్య దిక్సూచిగా నిలుస్తుందనే సంకల్పంతో మే నెల 11 నుంచి 16 వరకు విద్య యొక్క ప్రాధాన్యత, ప్రామాణిక విద్యను అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పై విద్యార్థులు, తల్లిదండ్రులను చైతన్య వంతం చేస్తారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో యువత కీలకపాత్ర పోషిస్తుంది. అందులో భాగంగా క్రీడలకు ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతుల ను ఎలా సద్వినియోగం చేసుకోవాలో స్పష్టం చేసేందుకు మే 18 నుంచి 23 వరకు క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే మే 25 నుంచి 30 వరకు రాష్ట్రంలో ఒక కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయుటకు చేపట్టిన పథకాలపై కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూన్ 1 నుంచి 12 వరకు పర్యావరణం థీమ్ పై కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని , అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంచుటకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమనీ ను ప్రభుత్వం నిర్వహిస్తున్నది.

# చర్చలతోనే పరిష్కారం..

(మొదటి పేజీ తరువాయి)

గత పదేళ్లలో ఆర్టీసీ చిన్నాభిన్నమైందని, అప్పట్లో కార్మికుల పట్ల పాలకులు కఠినంగా వ్యవహరించారని అన్నారు. తాము అలా చేయబోమని భరోసా ఇచ్చారు.

వివిధ రాష్ట్రాల ఎన్నికల ప్రచారం, ఇతర ప్రభుత్వ పనుల వల్ల తాము బిజీగా ఉన్న సమయంలో అకస్మాత్తుగా సమ్మె నిర్ణయం తీసుకోవడం వల్లే శంకర్ గౌడ్ ను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీని బలోపేతం చేసి, కార్మికుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

తెలంగాణలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ అయింది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ భేటీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రత్యేక సీఎస్ వికాస్ రాజ్ కూడా హాజరయ్యారు.

వరంగల్ జిల్లా నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మంత్రులు, జేఏసీ నేతలు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రులు భరోసా ఇచ్చారు. ఏ కార్మికుడు కూడా ఆవేశంతో అనాలోచిత నిర్ణయం తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటిని తక్షణమే అమలు చేయాలని జేఏసీ నేతలు పట్టుబట్టారు.

కార్మికులు లేవనెత్తిన 32 డిమాండ్లలో 29 అంశాలకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రులు తెలిపారు. మిగిలిన మూడు అంశాలపై అధ్యయనం కోసం కొంత సమయం కావాలని అన్నారు. అయితే ఏయే డిమాండ్లు ఎప్పటిలోగా అమలు చేస్తారో లిఖితపూర్వక హామీ ఇవ్వాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు.

**శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.10 లక్షలు, ఉద్యోగం**

ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది. స్థానిక ఆర్డీవో ఉమారాణి ఆయన మృతదేహానికి ఈరోజు నివాళులర్పించారు. అనంతరం ఈ ప్రకటన చేశారు. పరిహారంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఆర్టీసీలో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు, నర్సంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వ్యక్తిగతంగా రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు.

# నర్సంపేటకు వెళుతుండగా, సబితా ఇంద్రారెడ్డి, వినోద్ కుమార్ అరెస్టు

**అరెస్టు చేసి రఘునాథపల్లి స్టేషన్‌కు తరలించిన పోలీసులు**

**పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు**

**ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**

**నర్సంపేట**

వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నం చేసి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. శంకర్ గౌడ్ మృతదేహానికి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళుతున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో అరెస్టు చేశారు.



మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారిని రఘునాథపల్లి పోలీసులు అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌కు పెద్ద ఎత్తున చేరుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నర్సంపేట వెళుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను స్టేషన్ ఘనపూర్ పోలీసులు మార్గమధ్యంలో ఆపి, అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఇదిలా ఉండగా, నర్సంపేటలో శంకర్ గౌడ్ మృతదేహాన్ని డిపో వరకు తీసుకువెళ్లడానికి కార్మికులు ప్రయత్నించారు. డిపో వద్ద ఆయనకు నివాళులు అర్పిస్తామని వారు తెలిపారు. అయితే అందుకు పోలీసులు నిరాకరించారు. దీంతో పోలీసులు, కార్మికుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. శంకర్ గౌడ్ మృతదేహాన్ని డిపోకు తరలించి, కార్మికులు ఆయనను కడసారిగా చూసి నివాళులు అర్పిస్తామని చెబుతుంటే పోలీసులకు వచ్చిన ఇబ్బంది ఏమిటని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఆయన వరంగల్ పోలీస్ కమిషనర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులు, కార్మికుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. 22 ఏళ్లకు పైగా నర్సంపేట ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న శంకర్ గౌడ్ మృతదేహానికి కార్మికులు డిపో వద్ద నివాళులు అర్పిస్తేనే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు.

# దేవరకొండలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ ఏర్పాట్ల పనులను పరిశీలించిన 16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రుప్లానాయక్

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్త్య**

దేవరకొండ పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నూతనంగా చేపట్టిన జెండా ఆవిష్కరణ పనులను 16వ వార్డు కౌన్సిలర్ రుప్లానాయక్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జెండా స్తంభం దిమ్మె పనులు జరుగుతున్న తీరును ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి, జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేలా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు,శ్రీధర్, రాజు కార్యకర్తలు పాల్గొన్నారు





## శంకర్ గౌడ్ అమరుడైన రోజును అపాయింటేడ్ " డే " గా ప్రకటించి ఆయన త్యాగానికి తగిన గౌరవం ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు నాయక్

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్త్య**



ఆర్టీసీ కార్మిక శంకర్ గౌడ్ ఆత్మబలిదానం తీవ్రంగా కలిచివేస్తుంది జనసేన పార్టీ ముఖ్య నాయకులు చందు నాయక్ విలేకరులకు ప్రకటన విడుదల చేస్తూ సంస్థను కాపాడేందుకు కార్మికుల హక్కుల కోసం ప్రాణ త్యాగం చేసిన శంకర్ గౌడ్ కు ఘన నివాళులు అర్పిస్తూ హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలి తప్ప ఇలాంటి ఆత్మా బలిదానాలకు ఎవ్వరూ వడిగట్ట వద్దని హృదయపూర్వకంగా మనవి చేస్తున్నాం శంకర్ గౌడ్ మృతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే బాధ్యత ఈ ప్రభుత్వ ఆలసత్వం నిర్లక్ష్యం వల్ల ఇలాంటి పరిస్థితి వచ్చింది అధికారంలోకి రాగానే ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేస్తామని ఇతర అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి మాట తప్పడం వలన ఈ దుస్థితి వచ్చింది మేనిఫెస్టో ఇచ్చిన వాగ్దానాలు సైతం అమలు చేయకుండా ఇంకెన్నాళ్లు కాలం గడుపుతూ రేవంత్ రెడ్డి ఇలా ఎంతమందిని బలి తీసుకుంటావు ఆర్టీసీ కార్మికుల న్యాయం ఆవేదన పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం తక్షణమే సమస్యలు పరిశీలించాలని చర్యలు ప్రారంభించి కార్మికుల విశ్వాసం కల్పించాలి శంకర్ గౌడ్ అమరుడైన రోజును అపాయింట్మెంట్ "డే గా ప్రకటించి ఆయన త్యాగానికి తగిన గౌరవం ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాం ఆర్టిసి కార్మిక సోదరులారా మీరు చేసిన పోరాటానికి మేము అంతా అండంగా ఉన్నాం. భయానికి లోను కాకండి కలిసికట్టుగా న్యాయబద్ధంగా పోరాడుదాం తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల గోసను జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ గారి దృష్టికి తీసుకువెళ్లే విధంగా రాష్ట్రస్థాయి నాయకులతో చర్చిస్తామని జనసేన పార్టీ ఆర్టీసీ సంస్థను కాపాడుకునే విధంగా కృషి చేస్తామని చందు నాయక్ అన్నారు.

# నర్సంపేటలో ఆర్టీసి డ్రైవర్ శంకర్ గౌడ్ గారిది ఆత్మహత్య కాదు.

- అది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హత్యే
- తెలంగాణలో కార్మికుల ప్రాణాలు ఇలా చవకబారిపోయాయా? ఇందుకోసమేనా పోరాడి తెలంగాణ సాధించుకుంది
- ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఒక అమాయక ప్రాణం బలైంది.
- రెండున్నరేళ్లుగా సీఎం రేవంత్ ఆర్టీసి కార్మికులకు చేస్తున్న తీరని ద్రోహాన్ని తట్టుకోలేకే శంకర్ గౌడ్ గారు బలవన్మరణానికి పాల్పడ్డారు
- 40 రోజుల ముందే నోటీసు ఇచ్చినా స్పందించని నిర్లక్ష్యపు ప్రభుత్వం
- ఈ మృతికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే
- ప్రజల కోసం పని చేసే ఆర్టీసీ కార్మికులను ఇంతలా నిర్లక్ష్యం చేయడం దారుణం.
- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**

నర్సంపేటలో ఆర్టీసి డ్రైవర్ శంకర్ గౌడ్ గారిది ఆత్మహత్య కాదు అని అది ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యే అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు అన్నారు. శు క్రవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.....తెలంగాణలో కార్మికుల ప్రాణాలు ఇలా చవకబారిపోయాయా? ఇందుకోసమేనా పోరాడి తెలంగాణ సాధించుకుంది అని ఆయన అడిగారు.ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఒక అమాయక ప్రాణం బలైంది అని ఆయన అన్నారు.రెండున్నరేళ్లుగా సీఎం రేవంత్ ఆర్టీసి కార్మికులకు చేస్తున్న తీరని ద్రోహాన్ని తట్టుకోలేకే శంకర్ గౌడ్ గారు బలవన్మరణానికి పాల్పడ్డారు అని ఆయన అన్నారు.ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి మోసం చేసిన ప్రభుత్వం అని ఆయన అన్నారు.కార్మికుల కష్టాలను పట్టించుకోని క్రూర వైఖరి రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని ఆయన తెలిపారు.40 రోజుల ముందే నోటీసు ఇచ్చినా స్పందించని నిర్లక్ష్యపు ప్రభుత్వం అని ఆయన అన్నారు.ఈ మృతికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని ఆయన అన్నారు.ప్రజల కోసం పని చేసే ఆర్టీసీ కార్మికులను ఇంతలా నిర్లక్ష్యం చేయడం దారుణం. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, వారి ప్రాణాలతో ఆడుకుంటోంది అని ఆయన అన్నారు.శంకర్ గౌడ్ కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.కాంగ్రెస్ సర్కారు రాక్షసత్వం వల్ల కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ గారి కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం చెల్లించాలి అని ఆయన డిమాండ్ చేశారు.అలాగే శంకర్ గౌడ్ గారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అన్నివిధాలా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అసెంబ్లీ ఎన్నికల వేళ సవాలక్ష హామీలిచ్చిన రేవంత్ రెడ్డి కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా ఇప్పటికీ నెరవేర్చకపోవడంతోనే ఆర్టీసి కార్మిక లోకం ఇవాళ తీవ్ర నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతోంది అని ఆయన అన్నారు.ఆర్టీసిని నిర్వీర్యం చేసే కుట్రలను ఇకనైనా మానుకుని ఆర్టీసి కార్మికులతో చర్చలు జరిపి, ఇచ్చిన హామీలను, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి.రాష్ట్రంలో ఒకేరోజు ముగ్గురు ఆర్టీసి డ్రైవర్లు ఆత్మహత్య ప్రయత్నాలు చేసిన సంఘటన తెలంగాణ చరిత్రలో ఓ చీకటి రోజుగా మిగిలి ఉంటుంది అని ఆయన అన్నారు.తెలంగాణలో ఏకకాలంలో ఇన్ని బాధాకరమైన సంఘటనలు జరిగినా మానవత్వం లేని కాంగ్రెస్ సర్కారులో కనీసం చలనం లేకపోవడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు.ఆర్టీసి కార్మిక సోదరుల్లారా.. దయచేసి మనోధైర్యాన్ని కోల్పోకండి. మీ పోరాటాలకు బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుంది అని ఆయన తెలిపారు.ఈ నిరంకుశ కాంగ్రెస్ సర్కారు, ఈ అస మర్థ ముఖ్యమంత్రి మెడలు వంచి ఆర్టీసి కార్మికుల న్యాయమైన హక్కులను సాధించే ఉద్యమిద్దాం అని ఆయన తెలిపారు.

## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- సర్పంచ్ రాంసింగ్ నాయక్**



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్త్య**

మన గ్రామాన్ని మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ అన్నారు శుక్రవారం దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ గారి అధ్యక్షతన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామసభ. నిర్వహించారు ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడారు ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలూ నాయక్.పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్. వార్డు సభ్యులు కొర్ర లక్ష్మీ ప్రశాంత్.కొర్ర కిషన్ నాయక్.పులిజలా సంతోష వెంకట్. పులిజాల నాగరాజు. ఏయన్యం విజయ. యంఎల్హెచ్పి స్వాతి. అంగన్వాడీ టీచర్లు కమలమ్మ. బుజ్జి. లచ్చి. ఆయా కలమ్మ. గ్రామస్థులు పాల్గొన్నారు

## గొట్టిముక్కల గ్రామంలో గ్రామాభివృద్ధి దిశగా పంచాయతీ రాజ్ వేడుకలు

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్త్య**



దేవరకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని గ్రామ సర్పంచ్ ఎరుకల పార్వతి వెంకటేష్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థ గ్రామ స్వయంపాలనకు బలమైన ఆధారం అని, ప్రజలంతా కలిసికట్టుగా పనిచేస్తేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. "గ్రామమే దేశానికి పునాది" అనే భావాన్ని మరింత బలపరచాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామం అభివృద్ధి చెందుతుందని, ముఖ్యంగా మహిళలు మరియు యువత ముందుకు వచ్చి గ్రామ అభివృద్ధిలో చురుకుగా పాల్గొనాలని తెలియజేసారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్,గ్రామ వార్డు సభ్యులు, గ్రామ సెక్రటరీ,గ్రామ ఆశ వర్కర్స్, అంగన్వాడీ టీచర్, గ్రామ పెద్దలు,మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శాస్త్రోక్తంగా 15వ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆరాధన దినోత్సవం.

**-ఆర్టీసీ బస్టాండ్,ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో 3వేలకు పైగా మందికి అన్న ప్రసాద పంపిణీ...**

**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :**

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 15వ ఆరాధన దినోత్సవ కార్యక్రమాలు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు హకిం విశ్వప్రసాద్ తెలిపారు. శ్రీసత్య సాయి బాబా దేవాలయంలో తెల్లవారుజామున భక్తులు సామూహికంగా స్వామివారికి ప్రత్యేకంగా అభిషేక పూజలు,ప్రత్యేక భజనలు,అర్చనలు,హారతు లు చేశారు.బాబా వారి15వ ఆరాధన దినోత్సవ సందర్భంగా నాగర్ కర్నూల్ ఆర్టీసీ బస్టాండ్ లో అన్నప్రసాద పంపిణీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూలుకు స్వయంగా బాబా వారు 1979లో వచ్చిన సందర్భాన్ని గుర్తు చేశారు.సత్యసాయిబాబా ట్రస్ట్, సత్యసాయి సేవా సంస్థ లు సామాజిక ఆధ్యాత్మిక నిత్య అన్నప్రసాద కార్యక్రమాలు ఇతోదికంగా నిర్వహిస్తుందని అన్నారు.ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో సత్యసాయిబాబా నిత్య అన్నప్రసాద పంపిణీ శిబిరంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు హకిం మురళి, ఆసుపత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ.రోహిత్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య లు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రోగి సహాయకులకు అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆస్పత్రి ఆవరణలో సత్యసాయి సంస్థ ద్వారా నిత్యం ప్రతిరోజు మధ్యాహ్నం 150 మందికి రోగి సహాయకులకు అన్న ప్రసాద పంపిణీ చేయడం ఎంతో పుణ్యకార్యం అని అన్నారు. సత్య సాయి సంస్థ ద్వారా ఈరోజు 3వేల మందికి పైగా స్వామివారి అన్న ప్రసాదాన్ని పంపిణీ చేసిన ట్లు సత్యసాయి సేవా సంస్థ కన్వీనర్ బాలరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్య సాయి భజన మండలి, యువత,మహిళ,





సేవాదళ్ కన్వీనర్లు, పట్టణంలోని వివిధ వార్డుల బాధ్యులు, కన్వీనర్లు,సభ్యులు,బాల వికాస్ గురువులు, సభ్యులు,సాయి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## దేవరకొండలో బీఆర్ఎస్ నేతకు జన్మదిన శుభాకాంక్షలు

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్త్య**



దేవరకొండ నివాసంలో బీఆర్ఎస్ సీనియర్ నేత, ప్రముఖ న్యాయవాది గాజుల ఆంజనేయులు గారిని కలిసి బీఆర్ఎస్ 16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రుప్లానాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రుప్లానాయక్ మాట్లాడుతూ, ఆంజనేయులు గారు పార్టీకి అందించిన సేవలు అమోఘమని, న్యాయవాదిగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, శ్రీదర్ ,రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ధనరాజ్ రాథోడ్ జన్మదిన వేడుకలు

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం సంతోష్ నగర్ డివిజన్ యూత్ అధ్యక్షులు ధనరాజ్ రాథోడ్ తన స్వగృహంలో జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిప్యూటీ కలెక్టర్ ఫణి రాజ్ తండ్రి లీలభాయి దేవీలాల్ నాయక్,ప్రియాంక జగదీష్ నాయక్, బిందు పృధ్వీరాజ్ చౌహాన్, చిన్నారి అదిరా చౌహాన్, కర్మన్ ఘాట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేష్ నాయక్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ రాథోడ్ పద్మ తారా సింగ్, ధనరాజ్ రాథోడ్, నవదీప్ రాథోడ్, గిరిజన యువజన విద్యార్థుల సంఘం అధ్యక్షులు చరణ్ తేజ్, సోనా భాయి, పీకి, కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు నాయకులతో కలిసి ఆయన కు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. పెద్దలకు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పెద్దలు స్నేహితులు బంధువులు స్థానిక నాయకులు అభిమానులు నాయకులు చిన్నలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో అక్రమ నాటు సారా రవాణా - ఇద్దరు అరెస్ట్, 8 లీటర్ల సారా స్వాధీనం





**దేవరకొండ, భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య**

దేవరకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ శాఖ అధికారులు చేపట్టిన రూట్ వాచ్ లో అక్రమంగా నాటు సారా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు.ఎక్సైజ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, రూట్ వాచ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న రెండు వాహనాలను తనిఖీ చేయగా నాటు సారా బయటపడింది. ఈ ఘటనలో రెండు ఐడి కేసులు నమోదు చేశారు.స్వాధీనం చేసుకున్నవి:- నాటు సారా: 8 లీటర్లు- వాహనాలు: 1. స్కూటీ పెప్ - రిజి. నెం. ఏపీ 05 బిఎక్స్ 8150 2. హోండా యాక్టివా - రిజి. నెం. ఎపి 24 ఎఆర్ 3857ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు దేవరకొండ ఎక్సైజ్ ఎస్హెచ్ఓ తెలిపారు. అక్రమ మద్యం రవాణాపై నిఘా మరింత పెంచామని, ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారులతోపాటు ,ఏరియా హాస్పిటల్, సి హెచ్ సి, పి హెచ్ సి, మెడికల్ ఆఫీసర్లతో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ .





**నాగర్ కర్నూల్ భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రతి వైద్యుడు ప్రజలకు అందుబాటులో ఉండి సమయానికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు..అన్ని ఆసుపత్రుల్లో అవసరమైన ఔషధాలు, తాగునీరు, శుద్ధి చర్యలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, హీట్‌స్ట్రోక్, డీహైడ్రేషన్ వంటి సమస్యల నివారణకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు..గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేసి, ఎమర్జెన్సీ పరిస్థితుల్లో తక్షణ స్పందన అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రవి నాయక్, ఉప వైద్యాధికారి డా తారా సింగ్ , మెడికల్ ఆఫీసర్లు, వైద్యులు, పాల్గొన్నారు...

## హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ కుట్ర రాజకీయాలకు చెక్


**- గండిచర్ల గోవర్ధన్ రెడ్డి, బద్దం శశిధర్ రెడ్డి మండిపాటు**
**- మన్నె శ్రీకాంత్ ముదిరాజ్, ఉషాకిరణ్ విజయ్ సహా పలువురు బీఆర్ఎస్ నేతల హాజరు**



**శంకర్‌పల్లి, ఏప్రిల్ 24 భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి / చేవెళ్ల నియోజకవర్గం :-** హైకోర్టు తాజా తీర్పుతో కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలిందని శంకర్‌పల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపుల కోసం ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ నివేదికను హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టిందని ఆరోపించారు.మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గండిచర్ల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బద్దం శశిధర్ రెడ్డి మాట్లాడుతూ సభా న్యాయ సూత్రాలు, ప్రాథమిక హక్కులు, ఎంక్వైరీ యాక్ట్-1952 నిబంధనలను ప్రభుత్వం ఉల్లంఘించిందని కోర్టు స్పష్టం చేసిందన్నారు. విచారణ కమిషన్ నివేదిక పూర్తిగా పీసీసీ నివేదికలా మారిందని విమర్శించారు.కమిషన్ తన నివేదికలో కేసీఆర్, హరీష్ రావు, సీతారామారావు తదితరులపై చేసిన ప్రతికూల వ్యాఖ్యలను హైకోర్టు "ఇన్‌ఆపరేటివ్"గా ప్రకటించిందని తెలిపారు. వారికి నోటీసులు ఇవ్వకుండా, వాదనలు వినకుండా నివేదిక ఇవ్వడం చట్టవిరుద్ధమని కోర్టు అభిప్రాయపడిందన్నారు.ప్రజా సమస్యలను పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులపై దృష్టి పెట్టిందని ఆరోపించారు. ఇలాంటి చర్యలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిన్న నర్సింలు, అడ్వకేట్ ఉపేందర్ రెడ్డి, సొసైటీ మాజీ డైరెక్టర్ మహేందర్ రెడ్డి, శేరిగూడ సర్పంచ్ నివేదిత ఇంద్రసేన రెడ్డి, చెందిప్ప సర్పంచ్ మల్లికార్జున్, మాజీ సర్పంచులు బి. శ్రీధర్, మన్నె శ్రీకాంత్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, కౌన్సిలర్ ఉషాకిరణ్ విజయ్, ప్రశాంత్, బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మహేష్, జూలకంటి మహేందర్ రెడ్డి, మానయ్య, ఆసిఫ్, భాస్కర్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్లెయిన్ ఏరియా గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్లలో అన్యాయం దేశ అత్యున్నత స్థాయికి వినతిపత్రం



BANJARA BHARATH
बंजारा भारत
ABMS Regd. No. 14/2025
AKHIL BHARTEEYA BANJARA MAHA SEVA SANGH अखिल भारतीय बंजारा महा सेवा संघ
# 6-3-609/155 (201), Anand Nagar, Khairathabad, Hyderabad-500004, Telangana. Mob: 8333944944, Email: ravindranayak2047@gmail.com
Founder, Patron & National Chairman: RAVINDRA NAIK, MA, LL.B., Ex. M.P. | National Working Chairman: RAMPAL NAIK BANOTH | National Co-ordinator: RAVINAIK RATHOD | Sr. Advisor: P. BALRAM NAIK, M.P. (L.S.)

To
1) Honourable President of India, Rastrapathi Bhavan, New Delhi.
2) Honourable Prime Minister of India, New Delhi.
3) Honourable Union Home Minister of India, New Delhi.
4) Honourable Law Minister, Govt. of India, New Delhi.
5) Honourable Minister of Tribal Affairs, Govt. of India, New Delhi.
6) Honourable Chairman, National ST Commission, Govt. of India. New Delhi.
7) Honourable Chairman, Law Commission, Government of India, New Delhi.
8) Honourable Chairman, National Human Rights Commission, New Delhi.
9) Honourable Chief Election Commissioner of India, New Delhi.
10) Honourable Chief Justice of India, Supreme Court New Delhi. Respected Sir,
11) Honourable Chief Justice, High Court of Telangana State, Hyderabad.
12) Honourable State Election Officer, Telangana State, Hyderabad.

Date :20-04-2026
Camp:- New Delhi

20 APR 2026

Respected Madam/Sir,

Sub: Regarding the injustice in reservation for plain-area tribal communities in Legislative Assemblies and Parliament.

In Telangana state, out of the total tribal population (10.45%), nearly 70% belong to plain areas. However, while reservations are provided in local bodies, these plain-area tribal communities have not been given reservation in legislative bodies such as the Assembly and Parliament. For the past 78 years, they have been facing discrimination and injustice regarding.

Particularly, reservations are limited to Agency areas where only tribal candidates can contest elections. This denies representation to the 70% tribal population living in plain areas and violates their constitutional rights, especially Article 14 (Right to Equality).Since independence, tribal people from plain districts of Telangana—Nalgonda, Mahabubnagar, Rangareddy, Medak, Nizamabad, Karimnagar, and Hyderabad—have effectively been prevented from entering legislative bodies. Therefore, we request both the Central and State Governments to recognize this injustice and issue directions to the Election Commission to ensure reservation for plain-area tribal communities in legislative bodies. Moreover, during the upcoming delimitation process, political leaders and parties often arbitrarily define SC/ST reserved constituencies. Boundaries are manipulated, and populations are fragmented to suit political interests. The Election Commission must take proper legal action and hold responsible officials accountable to ensure justice for tribal communities. As a nation that prides itself on being the world's largest democracy, we must ensure that SC/ST communities receive fair and just representation in legislative bodies.

Further, we request to take the plain area districts Tribal population on the count ,and on the basis of their population reservation must be provide to the plain area Tribals and do justice,as they were denied their rights since Independence.

Thanking you,

(V. HANMANAIK) Core Committee member (Banjara Bharath)

(GAURAV SINGH NAIK) National Co-ordinator (YUVA BANJARA BHARATH)

Yours sincerely,
RAVINDRA NAIK MA,LLB.
Former M.P. & Member
National Commission for Scheduled Castes & Scheduled Tribes, Govt. of India
Mob: 83339 44944

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య**

తెలంగాణలో ప్లెయిన్ ఏరియా గిరిజనులకు శాసనసభ, పార్లమెంట్‌లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ గిరిజన నేతలు దేశ అత్యున్నత నాయకత్వాన్ని ఆశ్రయించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌తో పాటు కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, మాజీ మంత్రి మరియు బంజారా భారత్ ఫౌండర్ అధ్యక్షుడు ధరావత్ రవీందర్ నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు వి. హనుమ నాయక్, ఛత్తీస్‌గఢ్ బంజారా భారత్ సెంట్రల్ కన్వీనర్ గౌరవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**70% ప్లెయిన్ ఏరియాల్లోనే గిరిజన జనాభా కానీ ప్రాతినిధ్యం శూన్యం**

తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల మొత్తం జనాభా సుమారు 10.45% కాగా, అందులో దాదాపు 70% మంది ప్లెయిన్ ఏరియాల్లో నివసిస్తున్నారు. అయినప్పటికీ స్థానిక సంస్థలకే పరిమితమైన రిజర్వేషన్లు, శాసనసభ మరియు పార్లమెంట్ స్థాయిలో మాత్రం లేకపోవడం తీవ్ర అన్యాయమని గిరిజన సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

**ఏజెన్సీ ప్రాంతాలకే పరిమితమైన అవకాశాలు**

ప్రస్తుతం రిజర్వేషన్లు ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కావడంతో అక్కడి గిరిజనులకే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లభిస్తోంది. ప్లెయిన్ ఏరియాల్లో ఉన్న భారీ గిరిజన వర్గం రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా మిగిలిపోతోంది.

**సమానత్వ హక్కుకు విరుద్ధమని అభ్యంతరం**

ఈ పరిస్థితి రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు)కు విరుద్ధమని గిరిజన నేతలు స్పష్టం చేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, కరీంనగర్, హైదరాబాద్ జిల్లాల ప్లెయిన్ ఏరియా గిరిజనులు శాసనసంస్థల్లో ప్రవేశించలేకపోయారని వారు పేర్కొన్నారు.

**డిలిమిటేషన్‌పై అనుమానాలు ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి**

డిలిమిటేషన్ ప్రక్రియలో రాజకీయ ప్రయోజనాల కోసం నియోజకవర్గాల సరిహద్దులు మార్చడం, జనాభాను విభజించడం వంటి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ప్రభుత్వాలకు విజ్ఞప్తి జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కల్పించాలిప్లెయిన్ ఏరియా గిరిజనుల జనాభాను పరిగణలోకి తీసుకుని, వారి వాటాకు అనుగుణంగా శాసనసభ మరియు పార్లమెంట్‌లో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నారు. రాబోయే డిలిమిటేషన్‌లో ఈ అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకుని దశాబ్దాలుగా కొనసాగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలని విజ్ఞప్తి చేశారు.

## కౌన్సిలర్ రాయిస్ ను పరామర్శించిన కౌన్సిలర్ రుప్లానాయక్



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య**

దేవరకొండ 4వ వార్డు కౌన్సిలర్ రాయిస్ గారి మాతృమూర్తి గౌసియా బేగం ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న 16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రుప్లానాయక్ శుక్రవారం రాయిస్ గారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ రుప్లానాయక్ రాయిస్ గారిని ఓదార్చి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గౌసియా బేగం గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కౌన్సిలర్ తోపాటు స్థానిక నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజుగారు భవాని శ్రీధర్ షేక్ జమీర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.కౌన్సిలర్ రాయిస్ గారిని పరామర్శిస్తున్న 16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రుప్లానాయక్

## దేవరకొండలో విషాద ఛాయలు. శంకర్ గౌడ్ బలవన్మరణానికి నిరసనగా దేవరకొండ జేఏసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య**

దేవరకొండ బస్టాండ్ ఎదుట ప్రారంభమైన ఈ ర్యాలీలో జేఏసీ చైర్మన్ విరుగదిండ్ల శ్రీనివాసులు, వైస్ చైర్మన్ ఓరుగంటి రమేష్, కోశాధికారి నందు రాజేందర్, జాహేద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. శంకర్ గౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో సుమారు 200 మంది కార్మికులు కొవ్వొత్తులు పట్టుకుని సంఘీభావం తెలిపారు. అనంతరం మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు.





# నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్







**గుడిపల్లి భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి** మండలంలోని మదాపురం గ్రామానికి చెందిన రామావత్ లక్ష్మి - శంకర్ నాయక్ గారి కుమారుడు వివాహ (రిసెప్షన్) వేడుక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.మదాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, ఇంటి యాజమానికి హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కోదండాపూరం గ్రామంలోని వడ్ల కొనుగోలు వద్ద ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. రైతులు తాము పండించిన పంటను అమ్ముకోవడానికి ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేకుండా వారి గ్రామాల్లోనే కొనుగోలు సౌకర్యం కల్పించాలన్నదే మా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం.రైతులు ఆష్టకష్టాలు పడి పండించిన ప్రతి గింజకు మద్దతు ధర కల్పించడంతో పాటు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేలా మేము చర్యలు తీసుకుంటున్నాము. క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తూకం నుంచి నగదు జమ వరకు ప్రతి ప్రక్రియ వేగంగా పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశాము.వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం మరియు రైతుల సంక్షేమమే ధ్యేయంగా మా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుంది. అన్నదాతల ముఖాల్లో చిరునవ్వు చూడటమే మా అసలైన విజయం. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో మద్యం డబ్బు- ఈడీ సోదాల్లో షాకింగ్ నిజాలు



**హైదరాబాద్ :** రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో చోటుచేసు కున్న మద్యం కుంభకోణంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఉచ్చు బిగిస్తోంది. మద్యం కేసు నిందితులకు సంబంధించిన వ్యక్తుల ఇళ్లల్లో సోదాలు జరుపుతోంది. హైదరాబాద్, తిరుపతి, విజయవాడలో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. సుమారు రూ. 3,500 కోట్ల వరకు ప్రజాధనం పక్కదారి పట్టినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం- సిట్ నిర్ధారించింది. సిట్ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేపట్టిన ఈడీ మరికొన్ని కీలక విషయాలను గుర్తించింది. మద్యం కుంభకోణంలోని నిధులను షెల్ కంపెనీల ద్వారా మళ్లించి మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు సంచలన విషయాలను బయటపెట్టింది. నిందితులు నెలకు సగటున వంద కోట్ల రూపాయల చొప్పున అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది.రంగంలోకి ఈడీ: ఈ తరుణంలో మరింత లోతుగా దర్యాప్తు జరిపేందుకు ఈడీ మద్యం కేసులో కీలక నిందితుల ఇళ్లు, కార్యాలయాల్లో మరోసారి సోదాలు చేపట్టింది. అక్రమంగా సంపాదించిన ముడుపులను నిందితులు కేవలం ఏపీకే పరిమితం చేయకుండా దేశవ్యాప్తంగా విస్తరించారు. అక్రమ నగదును వైట్ మనీగా మార్చడానికి హైదరాబాద్‌లోని రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రధాన అడ్డాగా మార్చుకున్నారు. 'ఓల్విక్', 'అరోయో', 'ఈజీలోడ్' వంటి డమ్మీ సంస్థల పేరిట నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించి నిధులను మళ్లించారు. తమిళనాడులోని జువెలరీ సంస్థల ద్వారా నగదును బంగారం రూపంలోకి మార్చి భద్రపరిచినట్లు ఈడీ గుర్తించింది. సిట్ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధా రంగా ఈడీ రంగంలోకి దిగి- మనీలాం డరింగ్ కింద గత ఏడాది ఏప్రిల్- మే నెలల్లో కేసు నమోదు చేసింది.ఆస్తులు జప్తు: జులై నెలలో సిట్ ప్రాథమిక ఛార్జిషీటు దాఖలు చేసిన దాని ఆధారంగా దర్యాప్తు వేగవంతం చేసింది. కీలక నిందితులకు ఈడీ నోటీసులు ఇచ్చింది. ఏపీ, తెలంగాణ, దిల్లీ సహా ఎనిమిది రాష్ట్రాల్లో గత ఏడాది సెప్టెంబరులో ఈడీ ఏకకాలంలో సోదాలు జరిపి- కీలక పత్రాలు స్వాధీనం చేసుకుంది. ఈ ఏడాది జనవరిలో ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి, రాజ్ కెసిరెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, కృష్ణమోహనరెడ్డి, బాలాజీ గోవిందప్ప ఇళ్లల్లో ఈడీ సోదాలు జరిపింది.్డి, వాసుదేవరెడ్డిలకు చెందిన 441 కోట్ల రూపాయల మొత్తాన్ని జప్తు చేసింది. మద్యం కేసులో రాజ్ కేసిరెడ్డి ఒక్కరికే చెందిన 270 కోట్ల రూపాయల ఆస్తులు జప్తు అయ్యాయి.

## కాళేశ్వరంపై అసత్య ప్రచారం చేస్తే చెప్పులతో కొడతారు



**చేర్యాల(సిద్దిపేట):** కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ప్రచారాలు చేస్తే తెలంగాణ ప్రజలు చెప్పులతో కొడతారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం చేర్యాల పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ మాత్రమే కాదని, అది తెలంగాణ ప్రాంత వరప్రదాయిని అని పేర్కొన్నారు. పీసీ ఘోష్ కమిషన్ పీసీసీ కమిషన్‌గా మారిందని విమర్శించిన ఆయన,హైకోర్టు తీర్పు అందుకు నిదర్శనమన్నారు. అనంతరం వివిధ మండలాల లబ్ధిదారులకు రూ.13.50 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపి ణీ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ ముస్త్యాల అరుణ, వైస్ చైర్మన్ ఉమ, బీఆర్ ఎస్ నేతలు అనంతుల మల్లేశం, మేక సంతోష్, మంద యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం



**హైదరాబాద్, ఏప్రిల్ 24:** టీజీఎస్‌ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు మండిపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ' ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోకుండా తీవ్ర అన్యాయం చేస్తుంది. ఆర్టీసీ సమ్మె సమస్యను పరిష్కరించాల్సింది పోయి కమిటీల పేరుతో కాలయాపన చేయడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసింది. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన పోరుబాట చివరకు సమ్మెకు దారితీసి.. తద్వారా రాష్ట్రంలో పరిస్థితిని ఆందోళనకరంగా మార్చింది.ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ముగ్గురు ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడడం ఎంతో కలచివేసింది. ముఖ్యంగా ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ఆత్మహత్యాయత్నం చేసిన వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటకు చెందిన డ్రైవర్ కోల శంకర్ గౌడ్ చికిత్స పొందుతూ మరణించడం అత్యంత బాధాకరం. కాంగ్రెస్ సర్కారు ఆర్టీసీ కార్మికుల డిమాండ్లతోపాటు వారి సమస్యలు పరిష్కరించక పోవడం వల్లే ఈ దారుణ పరిస్థితి ఎదురైంది. శంకర్ గౌడ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆయన కుటుంబానికి తగిన పరిహారం చెల్లించాలి. ఆర్టీసీ కార్మికులు ముందుగానే నోటీసులు ఇచ్చినా ప్రభుత్వం మాత్రం పట్టించుకోక పోవడం అత్యంత దురదృష్టకరం. బాధ్యతారా హిత్యానికి నిదర్శనం.గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కూడా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలంటూ కార్మికులు సమ్మెకు దిగినప్పుడు, భారతీయ జనతా పార్టీ కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేసింది. అదే విధంగా, 2017 నుంచి ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ బకాం యిలు చెల్లించకపోవడం, రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకపోవడం కూడా ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నా యి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇలాంటి చర్యలు ఇప్పటికే అమలు చేసిన విషయం తెలిసిందే. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలి. కార్మికుల ఆత్మహత్యలకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి. ఆర్టీసీ కార్మికులకు బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది. వారి హక్కుల కోసం మేము పోరాటం కొనసాగిస్తున్నాం.. కొనసాగిస్తూనే ఉంటాం. ఆర్టీసీ కార్మికుల పక్షాన బీజేపీ ఎల్లప్పుడూ నిలుస్తుంది. తెలంగా ణ సమాజం మొత్తం కూడా ఈ పోరాటంలో కార్మికుల పక్షానే నిలుస్తోంది. అయితే, ఈ సందర్భంగా నేను ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నాను.. ఎవరూ కూడా ఆత్మహత్యలకు పా ల్పడవద్దు. మీ సమస్యల పరిష్కారం కోసం బీజ ేపీ పోరాటం కొనసాగుతుందని'పార్టీ తెలంగాణ చీఫ్ ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు.

## సెక్రటేరియెట్‌కు ఆర్టీసీ జేఏసీ నేతలు - ఉద్యోగ సంఘాలతో సీనియర్ ఐఏఎస్ కమిటీ సభ్యుల భేటీ



**హైదరాబాద్:** తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో పలు ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన సందర్భంలో జేఏసీ నాయకులను ప్రభుత్వం చర్చలకు పిలిచిన సంగతి తెలిసిందే. దీంతో ఆర్టీసీ జేఏసీ నాయకులు హైదరాబాద్‌లోని సెక్రటేరియెట్‌కు వెళ్లారు. సచివాలయంలో ఆర్టీసీ ఉద్యోగ సంఘాలతో సీనియర్ ఐఏఎస్ కమిటీ సభ్యులు భేటీ అయ్యారు. శంకర్ గౌడ్ మృతి, ప్రభుత్వం చర్చలకు పిలుపు నేపథ్యంలో అంతకుముందు ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు అత్యవసరంగా సమావేశం నిర్వహించారు. ఈ భేటీ అనంతరం ప్రభుత్వంతో తమ సమస్యల పరిష్కారంపై చర్చించడానికి సచివాలయానికి వెళ్లారు.ఆర్టీసీ ఉద్యోగ సంఘాలతో సీనియర్? ఐఏఎస్ కమిటీ సమావేశం అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నంతో ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు తమ సమస్యల పరిష్కారాల కోసం చర్చించనున్నారు. ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపేందుకు ప్రభుత్వం భట్టి విక్రమార్క, ఉత్తమ్, శ్రీధర్‌బాబు, పొన్నం, జూపల్లితో సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. అంతకుముందు ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ ఈదురు వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వంతో చర్చలకు సచివాలయానికి వెళుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, ప్రభుత్వ వాగ్దానాలు నెరవేర్చాలని కోరుతున్నామన్నారు. ప్రధాన సమస్యలపై చర్చలకు వెళ్తున్నాం. ఆర్టీసీ కార్మికుల 32 డిమాండ్లలో 27 పూర్తి చేసినట్లు చెబుతున్నారు. ప్రభుత్వ కమిటీపై నమ్మకంతోనే చర్చలకు వెళ్తున్నాం. కార్మికుల సంక్షేమం దృష్ట్యా వాగ్దానాలు నెరవేర్చాలని కోరుతున్నాం. శంకర్ గౌడ్ మృతి వంటి ఘటనలు మళ్లీ జరగవద్దని జేఏసీ నిర్ణయం తీసుకుంది. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఐఏఎస్ కమిటీతో చర్చలు ఉంటాయి. కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు. జేఏసీ అండగా ఉంటుంది. సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం నెరవేర్చే డిమాండ్లపై అగ్రిమెంట్ రాసుకుని రావాలి - జేఏసీ నేతలుసమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నాం : మరోవైపు ఆర్టీసీ కార్మికులు అధైర్యపడవద్దని, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్చలు జరుపుతోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటన విడుదల చేశారు. కార్మికులు ప్రజాస్వామ్య పద్ధతి లో నిరసనలు తెలుపుకోవాలని, ఆవేశంలో ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేస్తునా ్నమన్నారు. రాజకీయ పార్టీలు నిరసనలకు మద్దతు ఇవ్వడం వల్ల అభ్యంతరం లేదని, అయితే కార్మికులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికాదని హితవు పలికారు. రాజకీయ పార్టీల రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లే శంకర్? గౌడ్? లాంటి ఘటనలు జరుగుతున్నాయన్న పొన్నం, నేతలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మధుసూదన్ రెడ్డి ఎన్నిక పట్ల అభినందన.



**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎస్ మధుసూదన్ రెడ్డి గారిని నాగర్కర్నూల్ డిఈఓ రమేష్ కుమార్ గారు అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో రెండవ శనివారం ఆదివారం విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రెండు జజూ ం మంజూరు చేయవలసిందిగా వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రమేష్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ పూర్వాధ్యక్షులు ఎస్ మురళి జిల్లా నాయకులు కరుణాకర్ మండల బాధ్యులు బాలస్వామి, సురేష్ , శేఖర్ నరసింహ, పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్‌ను పరామర్శించిన కేటీఆర్



**హైదరాబాద్ :** ఇటీవల మరణించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు చిత్రపటానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని నాదెండ్ల నివాసానికి వెళ్లి ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ ) ను, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చరు.ఈ సందర్భంగా తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ రాజు శంభీపూర్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు నాదెండ్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన వారిలో ఉన్నారు. నాదెండ్ల మనోహర్ గారిని మరియు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రిటైర్డ్ ఉద్యోగుల కోసం మంత్రులు, ఎమ్మెల్యేల త్యాగం.. బకాయిల చెల్లింపు కోసం జీతాల్లో 50 శాతం కోత



**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల పట్ల మానవీయ దృక్పథంతో కీలక నిర్ణయం తీసుకుంది. గత పదేళ్లుగా పేరుకుపోయిన రూ.6,200 కోట్ల రిటైర్మెంట్ బకాయిలను రాబోయే 100 రోజుల్లో చెల్లించాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది. 2014 తర్వాత కాలంలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ పెండింగ్‌లో పడటంతో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కొంత ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ.. విశ్రాంత ఉద్యోగుల ఆవేదనను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసు కుంది. మంత్రులు, ఎమ్మెల్యేలకు ఇచ్చే జీతాల్లో 50 శాతం నిలుపుదల చేసి ఆ నిధులను రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల సర్దుబాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలన్న ప్రతిపాదనపై మంత్రులంతా ఉదారంగా ముందుకొచ్చి తమ ఆమోదం తెలియజేశారు. బకాయిల చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు, నిధుల సమీకరణకు గానూ ప్రభుత్వం తక్షణమే రెవెన్యూ రిసోర్సెస్ మొబిలైజేషన్ కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో సభ్యులుగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు ఉన్నారు. ఈ కమిటీ శుక్రవారం నుంచే తన పనిని ప్రారంభించనుంది. ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంత ఉద్యోగుల సంఘాలతో చర్చించి పక్కా ప్రణాళికను సిద్ధం చేయనుంది.ఇక గురువారం నాటి కేబినెట్ భేటీ అనంతరం.. లేదని నేడు ఉన్న రూ.6,200 కోట్ల భారాన్ని బాధ్యతగా తాము స్వీకరిస ్తున్నామని పేర్కొన్నారు. పదవీ విరమణ వయోపరిమితి పెంచడంతోపాటు.. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన ప్రయో జనాలు ఇవ్వకపోవడంతో.. రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బంది పడుతున్నాయన్నారు. రాష్ట్ర మంత్రివర్గం ఈ సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందని అన్నారు.

# వారికి సమాధానం చెప్పాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదు



**అమరావతి, ఏప్రిల్ 24:** మాజీ సీఎం జగన్ రెడ్డిపై మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మ, అమరావతి, ఆంధ్రపదేశ్ అంటే ఇష్టం లేని వారిని ప్రజలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. సమాధానం చెప్పాల్సిన అవసరమూ ప్రభుత్వానికి లేదని తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడ ుతూ.. జగన్ రాజకీయం చేయాలనుకుంటే.. ముందు ఇంటిని చక్కబెట్టుకోవాలని హితవు పలికారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై వైసీపీ నేతల కు అసూయ ఎక్కువై, కడుపుమంటతో మొసలి కన్నీరు వ్యాఖ్యానిం చారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసింది.. చేసేది తామే అని మంత్రి స్పష్టం చేశారు. ఒక్క అవకాశం ఇస్తే ఉత్తరాంధ్రను, విశాఖను కబ్జా చేసి, ఎవరూ బతకలేకుండా ఆస్తులు లాక్కున్నారని ఆరోపించారు. విశాఖ వాసుల మంచితనాన్ని దౌర్జన్యంగా దోచుకున్నారని అన్నారు. రుషికొండను బోడికొండను చేయటంతో పాటు స్టీల్ ప్లాంట్‌ను మూసివేయించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారాలు, వ్యవహారాలను సర్వనాశనం చేసిన వారు ఇప్పుడు ఉత్తరాంధ్ర మంచి చెడుల గురించి మాట్లాడటానికి సిగ్గుపడాలన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక స్టీల్ ప్లాంట్‌ను తిరిగి ఓపెన్ చేయించామని మంత్రి సంధ్యారాణి అన్నారు. సీఎం చంద్రబాబు, లోకేశ్ కృషితో ప్రపంచ ప్రఖ్యాత గూగుల్ సంస్థ ఏపీకి వచ్చిందన్నారు. అర్సెల్లార్ మిట్టల్‌తో పాటు ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలు ఉత్తరాంధ్రకు క్యూ కడుతున్నాయని తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వందేళ్ల పండుగను కూటమి ప్రభుత్వం ఉందనే ధైర్యంతో సగర్వంగా జరుపుకుంటోందన్నారు. వైసీపీ హయాంలో పార్టీ మీటింగ్‌లు పెడతారని వీసీలు కూడా భయపడిపోయారని సంధ్యారాణి పేర్కొన్నారు.

# పదోన్నతి ఉత్తర్వులు ఇవ్వండి'-ఐఏఎస్ కు హైకోర్టు ఆదేశాలు

ఐఏఎస్ అధికారి అహ్మద్‌బాబుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మాకే అధికారం ఉంటే ఇప్పుడే ఆయన్ని సస్పెండ్ చేసేవాళ్లమని వ్యాఖ్యానించింది. ఉద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడింది. తీవ్ర ఆరోపణలున్న నేపథ్యంలో ఐఏఎస్‌గా కొనసాగేందుకు ఆయన అర్హుడా కాదా అనే విషయంపై విచారణ జరపాలని కేంద్రాన్ని కోరతామని పేర్కొంది. ఆధారాలుంటే సర్వీస్ నుంచి డిస్మిస్ చేయమని ఆదేశిస్తామని తేల్చిచెప్పింది. ఐఏఎస్ అధికారి, రాష్ట్ర పన్నుల ప్రధాన కమిషనర్ అహ్మద్‌బాబుపై హైకోర్టు నిప్పులు చెరిగింది. రాగద్వేషాలున్న ఇలాంటి వ్యక్తి ఐఏఎస్?గా కొనసాగడానికి వీల్లేదని ఘాటు వ్యాఖ్యలు చేసింది. పదోన్నతులు ఇవ్వకుండా ఉద్యోగుల జీవితాలతో ఆడుకుంటారా అని నిలదీసింది. గతేడాది ఆగస్టు, సెప్టెంబర్‌లో డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ- డీపీసీ సమావేశం నిర్వహిస్తే ప్యానల్ ఇయర్ ముగిసేవరకు ఫైల్‌ను తొక్కిపడతారా అని మండిపడింది. పన్ను వసూళ్లలో ఖజానాకు నష్టం చేశారనే ఆరోపణలూ ఆయనపై ఉన్నాయంది. ఐఏఎస్ అయితే ఏమైనా చేయొచ్చని అనుకుంటున్నారా అని ప్రశ్నించింది. వాణిజ్య పన్నుల శాఖ ప్రైవేటు ఆస్తి కాదని అది రాష్ట్ర ప్రభుత్వంలో భాగమని కోర్టు పేర్కొంది. అధికారులు సంరక్షకులు మాత్రమే అనే




విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని స్పష్టం చేసింది. అహ్మద్‌బాబు సేవాభావంతో పనిచేయడం లేదని, ఒకటో తేదీన జీతం తీసుకుంటున్నారని గుర్తుచేసింది. చట్టమన్నా, కోర్టు ఉత్తర్వులన్నా ఆయనకు గౌరవం లేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. వాణిజ్య పన్నుల శాఖ ప్రైవేటు ఆస్తి కాదు: అహ్మద్‌బాబు ఇష్టారీతిగా వ్యవహరిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం, సీఎస్ ఏం చేస్తున్నారని, హైకోర్టు సూటిగా ప్రశ్నించింది. పిటిషనర్ ఈ ఏడాది జనవరి 12న ఇచ్చిన వినతిపై ఏం చర్యలు తీసుకున్నారో సీఎస్?ని అడిగి వివరాలు సమర్పించాలని ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్‌కు సూచిస్తూ విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. వాణిజ్య పన్నుల శాఖలో జరుగుతున్న ఇబ్బందులను సీఎస్. దృష్టికి తీసుకెళ్లాలని ఏజీకి సూచించింది. సీఎస్ అన్ని విషయాలనూ సరిచేయగల సామర్థ్యం కలవారని వ్యాఖ్యానించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. అహ్మద్‌బాబుపై చర్యలు తీసుకునేలా కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌ను ఆదేశించాలని కోరుతూ ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్‌కుమార్ హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా జరిగిన విచారణలో అహ్మద్‌బాబు తరఫున న్యాయవాది వీవీ. సతీష్ వాదనలు వినిపించారు. పిటిషనర్ వ్యాజ్యంలో చేసిన ఆరోపణకు సమాధానం ఇస్తూ కౌంటర్ సిద్ధం చేశామని, దాఖలు చేస్తామని తెలిపారు. డీసీపీ ప్యానల్ ఇయర్ ముగిసిందని, పదోన్నతులు ఇవ్వాలంటే తాజాగా డీపీసీ నిర్వహించాల్సి ఉందన్నారు. ఈ వ్యాఖ్యలపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎస్ ఏం చేస్తున్నారు?: గత ఫైల్‌ను తొక్కిపెట్టి తాజాగా డీపీసీ నిర్వహించాలంటారా అంటూ అహ్మద్‌బాబు తీరుపై మండిపడ్డారు. అర్హతలున్న వారికి పదోన్నతులు ఎందుకివ్వరని ప్రశ్నించారు. ఐఏఎస్‌లకు పదోన్నతులు ఇవ్వకపోతే ఊరుకుంటారా అని నిలదీశారు. అహ్మద్‌బాబు పై పలు ఆరోపణలు వస్తున్నా అదే పోస్టులో ఎందుకు కొనసాగిస్తున్నారని సూటిగా ప్రశ్నించారు. ఆయన వల్ల ఆదాయం పోతున్నా రాష్ట్రానికి చీమకుట్టినట్లు లేదని వ్యాఖ్యానించారు. సీఎస్‌ను కోర్టుకు పిలిపిస్తేకానీ, పరిస్థితి మారేలా లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరఫున ఏజీ దమ్మాలపాటి వాదనలు వినిపిస్తూ అహ్మద్‌బాబుపై పిటిషనర్ కేంద్ర ప్రభుత్వానికి వినతి సమర్పించారని తెలిపారు. దానిపై చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తే అభ్యంతరం లేదన్నారు. అహ్మద్‌బాబు అక్రమాలపై సీఎస్?కే మొదట వినతిపత్రం ఇచ్చామని, ఆయన స్పందించకపోవడం వల్లే కేంద్రానికి పంపామని పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కేఎస్? మూర్తి తెలిపారు. అహ్మద్‌బాబు న్యాయవాది స్పందిస్తూ సూపరింటెండెంట్ స్థాయి పోస్టుల పదోన్నతిపై డీపీసీ నిర్వహించలేదన్నారు. అహ్మద్‌బాబు హయాంలో 356 మందికి పదోన్నతి కల్పించాలని తెలిపారు. అహ్మద్‌బాబుకు చిత్తశుద్ధి ఉంటే పదోన్నతి ఇవ్వకుండా తొక్కిపట్టిన వారందరికీ ఈ రాత్రికే పదోన్నతి ఉత్తర్వులిచ్చి ఆ విషయాన్ని శుక్రవారం కోర్టుకు చెప్పాలని న్యాయమూర్తి ఆదేశించారు.

# 10 రోజుల్లో మళ్లీ అసెంబ్లీ సమావేశాలు: సీఎం చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్ 24:** చట్టసభల్లో మహిళ రిజర్వేషన్ బిల్లుపై ఇండియా కూటమి వైఖరిని ప్రజలకు ముఖ్యంగా మహిళలకు వివరించాలని ఎన్డీయే కూటమిలోని పార్టీల నేతలకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతిలో ఎన్డీయే నేతలు, ఆయా పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. అందులో ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీతోపాటు ఇతర భాగస్వామ్య పక్షాల వైఖరిని ప్రజలకు వివరించాలని సీఎం చంద్రబాబును పీవీఎన్ మాధవ్ కోరారు. అందుకు సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. రాబోయే 10 రోజుల్లో ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ సమావేశాల వేదికగా 'ఈ అంశం' పై చర్చిద్దామన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ మినహా అన్ని



పక్షాలు సమర్థించాయని ఆయన గుర్తు చేశారు. మహిళ రిజర్వేషన్ బిల్లును మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని వివరించారు. 2023లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై మోదీ ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఒక కమిటీని నియమించినట్లు సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, జనసేన పార్టీ నేత, మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ కమిటీలో ఉంటారని పేర్కొన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ.. ఇప్పటికే నిడదవోలులో నిరసన ర్యాలీ నిర్వహించిన విషయాన్నిపీవీఎన్ మాధవ్ ప్రస్తావించారు. ప్రతి ఎమ్మెల్యే.. తన అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రెస్ మీట్ పెట్టి ఈ అంశాన్ని వివరించాలని నేతలకు సూచించారు. అదే విధంగా త్వరలో ఆ అంశాన్నిప్రజలకు వివరించేందుకు మూడు ప్రాంతాలు.. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలో బహిరంగ సభలు ఏర్పాటు చేయాలని ఈ టెలి కాన్ఫరెన్స్‌లో కూటమి నేతలు నిర్ణయించారు.

# సింగపూర్‌లో శిక్షణ.. 'వీ ఫస్ట్' మోడల్‌పై ఏపీ మంత్రుల ఫోకస్

**సింగపూర్/ అమరావతి, ఏప్రిల్ 24:** సింగపూర్‌లో ఏపీ మంత్రుల బృందం శిక్షణ కార్యక్రమం నాలుగో రోజు కొనసాగుతోంది. సింగపూర్ ప్రభుత్వం ఆధునిక ప్రజాస్వామ్యంలో అవలంభిస్తున్న అభివృద్ధి, పారిశ్రామిక, సాంకేతిక, పర్యావరణ అనుకూల విధానాలను మంత్రులు అధ్యయనం చేస్తున్నారు. సింగపూర్‌లోని పరిస్థితులపై మంత్రులకు సింగపూర్ పీఎంవో, మాజీ మంత్రి మిస్టర్ లిమ్ స్వీ సే సమగ్రంగా వివరించారు. దేశ ప్రయోజనాలే కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ సాగే సమష్టి ప్రయాణ (పరిణామం, ప్రజలు, ప్రభుత్వ- ప్రైవేట్ రంగాలు సమన్వయంతో పనిచేయడం, దీర్ఘకాలిక అభివృద్ధి, నిజాయితీ ద్వారా ప్రజల్లో విశ్వసనీయతను నిర్మించడపై చర్చించారు. అలాగే నియోజకవర్గ స్థాయిలో స్పందన, ఫిర్యాదుల



పరిష్కార వ్యవస్థలు, స్థానిక సమస్యలను త్వరగా గుర్తించి, పరిష్కరించే వ్యవస్థలను బలోపేతం చేయడం వంటి అంశాలపై కూడా చర్చలు జరిపారు. సింగపూర్ అవలంభిస్తున్న విధానాలు రాష్ట్రంలో అమలు చేసేందుకు సాధ్యాసాధ్యాలపై మంత్రులు అధ్యయనం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, బి.సి. జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు.

# నర్సంపేటలో ఉద్రిక్తతలకు బండి సంజయ్ కారణం

**హైదరాబాద్, ఏప్రిల్ 24:** ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతి అత్యంత బాధాకరమని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. శంకర్ మృతిని కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయం చేస్తున్న తీరు హేయనీయం, సిగ్గుచేటు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వైపు బీఆర్ఎస్ నాయకులు కార్మికులను రెచ్చగొడుతుంటే.. మరోవైపు బీజేపీ నాయకులు శవరాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. నర్సంపేటలో ఉద్రిక్తతలకు కారణం బండి సంజయ్ అని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ శవ రాజకీయాలు చేస్తున్నారని దయాకర్ మండిపడ్డారు. కేంద్ర మంత్రి అన్న విషయాన్ని మర్చిపోయి బండి సంజయ్ కార్మికులను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలా స్పందించిందో అందరికీ తెలుసన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా శంకర్ గౌడ్ కుటుంబాన్ని కలిసి ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. శంకర్



గౌడ్ కుటుంబం పట్ల ప్రభుత్వం సానుభూతితో ఉందన్నారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరుపుతోందని, చనిపోయిన ఆర్టీసీ కార్మికుడి కుటుంబానికి అండగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే... బీజేపీ చిల్లర రాజకీయాలు చేస్తోందని ప్రభుత్వ విప్ మండిపడ్డారు. సీఎం, మంత్రివర్గం అంతా.. ఆర్టీసీ కార్మికులు తొందరపడవద్దని విజ్ఞప్తి చేశారన్నారు. సమస్య పరిష్కారానికి తాము ప్రయత్నిస్తుంటే.. బండి సంజయ్, బీఆర్ఎస్ నేతలు మాత్రం వెతుక్కుంటున్నారని విమర్శించారు.

# బీటెక్ విద్యార్థులను సైబర్ క్రైమ్‌లోకి ముఠాలు లాగుతున్నాయి

**విజయవాడ, ఏప్రిల్ 24 :** ఆంధ్రప్రదేశ్‌లో మనుషుల అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్)పై అవగాహన పెంచేందుకు ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కీలక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో శైలజ నేతృత్వంలో రైల్వే పోలీసులతో కలిసి విజయవాడలో ఈరోజు (శుక్రవారం) ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమం ద్వారా ట్రాఫికింగ్‌పై ప్రజల్లో అవగాహన పెంపుతో పాటు, గుర్తింపు విధానాలపై కూడా వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే డివిజనల్ అధికారులతో కలిసి పనిచేస్తున్నామని, ముఖ్యంగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ అంశంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాయపాటి శైలజ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తమిళనాడుకు చెందిన పీఎం నాయక్ హాజరయ్యారని పేర్కొన్నారు. సోషల్ మీడియా ద్వారా యువతను టార్గెట్ చేస్తున్నారు...ట్రాఫికింగ్ అంటే.. ఒకే రకమైన నేరం



కాదని, ఇది అనేక రూపాల్లో జరుగుతుందని రాయపాటి శైలజ వ్యాఖ్యానించారు. విద్యార్థులను విదేశాలకు పంపిస్తామని చెప్పి మోసం చేస్తున్నారని తెలిపారు. పలు మార్గాల్లో ట్రాఫికింగ్ జరుగుతుంతోందని వెల్లడించారు. ముఖ్యంగా, బాధితులను గుర్తించడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ట్రాఫికింగ్ మాఫియా తమ విధానాలను మార్చుకుంటున్నాయని, సోషల్ మీడియా ద్వారా కూడా యువతను టార్గెట్ చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా బీటెక్ చదువుతున్న విద్యార్థులను విదేశాలకు తీసుకెళ్లి, వారిని సైబర్ నేరాల్లో పాల్గొనేలా చేస్తున్నారన్నారు. ఇది సాధారణంగా కనిపించని కొత్త రకం ట్రాఫికింగ్ అని, దీనిపై ప్రత్యేక అవగాహన అవసరమని తెలిపారు. సైకలాజికల్ అవగాహన అవసరం ట్రాఫికింగ్ బాధితులను గుర్తించడం మాత్రమే కాకుండా, వారిని సైకలాజికల్‌గా ఎలా డీల్ చేయాలో కూడా ఈ కార్యక్రమంలో వివరించామని రాయపాటి శైలజ పేర్కొన్నారు. బాధితులు మానసికంగా చాలా ఒత్తిడిలో ఉంటారని, అందుకే వారికి సహాయం చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించేందుకు టెక్నాలజీని కూడా ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా విశాఖపట్నంలో రోబోటిక్ సిస్టమ్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇది భవిష్యత్తులో ట్రాఫికింగ్‌ను అరికట్టడంలో కీలక పాత్ర పోషించవచ్చని అభిప్రాయపడ్డారు. కేవలం పోలీసులు మాత్రమే కాదు, ప్రతి ఒక్కరూ కూడా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. తెలియని వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించాలని.. సోషల్ మీడియాలో అపరిచితులతో సంబంధాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇలా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉంటే ట్రాఫికింగ్‌ను తగ్గించవచ్చని చెప్పారు. గతంతో పోలిస్తే ట్రాఫికింగ్ కేసులు కొంతవరకు తగ్గాయని వివరించారు. అయితే, కొత్త పద్ధతులు వెలుగులోకి వస్తున్నందున నిరంతర అవగాహన అవసరమని రాయపాటి శైలజ స్పష్టం చేశారు.

# రూ.800 కోట్లతో 706 పురాతన ఆలయాల పునఃనిర్మాణం: మంత్రి ఆనం రామానారాయణ

**నెల్లూరు, ఏప్రిల్ 24:** రాష్ట్రంలో 706 పురాతన ఆలయాల పునఃనిర్మాణానికి రూ.800 కోట్లకు పైగా నిధులు కేటాయించామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం కృష్ణపట్నంలోని శ్రీ సిద్ధేశ్వర స్వామి ప్రాచీన దేవాలయ పునరుద్ధరణకు మంత్రి శంకుస్థాపన చేశారు. నిపుణుల బృందంతో కలసి ఆలయాన్ని మంత్రి ఆనం, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాబోయే రెండేళ్లలో రూ.750 కోట్లు కేటాయించి భజన మందిరాల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. గోదావరి పరిసర ప్రాంతాల్లో ఉన్న 43 ఆలయాలకు కూటమి ప్రభుత్వం రూ.52 కోట్లు వెచ్చించిందని మంత్రి వెల్లడించారు. ఆలయాల పునఃనిర్మాణం అపూర్వమైన ఘట్టమని అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం హిందూ జనోద్ధరణకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆలయాల విశిష్టతను కాపాడటంలో కూటమి ప్రభుత్వం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని తెలిపారు. గత ప్రభుత్వంలో దీపారాధనకు



కూడా ఆలయాలు నోచుకోకపోవడం బాధాకర మన్నారు. 10, 11 శతాబ్దాల కిందట గండగోపాలపురంగా పిలువబడ్డ ఈ ప్రాంతంలో సిద్ధేశ్వర ఆలయాన్ని నిర్మించారని తెలిపారు. ఆలయాల పునఃనిర్మాణం త్వరితగతిన జరగాలని ఆదేశించినట్లు చెప్పారు. ఆలయాల పునః నిర్మాణం కోసం శ్రమిస్తున్న కేంద్ర పురావస్తు శాఖ అధికారులను కూటమి ప్రభుత్వం అభినందిస్తోందని మంత్రి తెలిపారు. బ్యాంకుల్లో ఉన్న ఆలయాల ఫిక్సిడ్ డిపాజిట్లను ఎట్టి పరిస్థితుల్లో ఖర్చు చేయవద్దని.. ఫిక్సిడ్ డిపాజిట్ల నుంచి వచ్చే ఆదాయాలను మాత్రమే వినియోగించ వచ్చని ఆనం సూచించారు. ఆలయ కమిటీలు, బోర్డు మెంబర్ల నియామకంలో గత ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని మండిపడ్డారు. చట్టాలను గౌరవించే నాయకుడు సీఎం చంద్రబాబు అని ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ప్రాచీన పద్ధతుల్లోనే పునఃనిర్మాణం: సోమిరెడ్డి శతాబ్దాల కాలంనాటి సిద్ధేశ్వర ఆలయం పునఃనిర్మాణం జరగడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఆలయాన్ని కూల్చకుండా పునఃనిర్మాణం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఆలయాన్ని ప్రాచీన పద్ధతుల్లోనే పునఃనిర్మాణం చేస్తున్నారని వివరించారు. ఆలయానికి కావల్సిన నిధులు సిద్ధంగా ఉన్నాయని... దాతలు కూడా సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.

# విద్యుత్ కొనుగోళ్లపై మాట్లాడే హక్కు వైసీపీకి లేదు

**తిరుపతి:** 'లాభాల్లోని విద్యుత్ శాఖను వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసం చేశారు. తొమ్మిదిసార్లు విద్యుత్ చార్జీలను పెంచి.. ప్రజలతో కట్టించిన వైసీపీకి విద్యుత్ కొనుగోళ్లపై మాట్లాడే నైతిక హక్కు లేదు' అని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో గురువారం 18 మందికి కారుణ్య నియామక పత్రాలను సీఎండీ శివశంకర్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావుతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇప్పటివరకు విద్యుత్ శాఖలో 500కుపైగా కారుణ్య నియామకాలు చేపట్టినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతోనే ఈ నియామకాలు వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. త్వరలోనే ఏఈ స్థాయిలో శాఖాపరమైన నియామకాలు చేపడతామని స్పష్టం చేశారు. పరిశ్రమల రాకతో విద్యుత్ డిమాండు కూడా



గణనీయంగా పెరిగిందన్నారు. డిమాండుకు తగినట్టుగా విద్యుత్ శాఖ కూడా రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తి నమోదు చేస్తోందని వివరించారు. డైరెక్టర్లు కె.గురవయ్య, పి.అయూబ్ ఖాన్, కె.రామ మోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణాదేవి, ఎన్.శోభా వాలెంటీనా, కె.ఆదిశేషయ్య, ఎస్.రమణ, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె.జనార్దన్ నాయుడు, జాయింట్ సెక్రటరీ ఎం.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌తో కుదిరిన ఒప్పందంపై సోమవారమే న్యూజిలాండ్ సంతకం



**న్యూ ఢిల్లీ :**భారత్--న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఫ్టీఏ) మరో కీలక దశకు చేరుకుంది. ఈ ఒప్పందంపై సోమవారం (ఏప్రిల్ 27) అధికారికంగా సంతకం చేయనున్నట్లు న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా వీడి యో సందేశం విడుదల చేస్తూ ఈ ఒప్పందం రెండు దేశాల ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. న్యూజిలా ండ్‌లోని క్రైస్ట్‌చర్చ్‌లో హామిల్టన్ జెట్ అనే ప్రముఖ తయారీ సంస్థను సందర్శించిన సందర్భంగా లక్సన్ ఈ వీడియో తీశారు. ప్రపంచవ్యాప్తంగా 70కి పైగా దేశాలకు వాటర్ జెట్ పరికరాలను ఎగుమతి చేస్తున్న ఈ సంస్థ కు ప్రస్తుతం భారత్‌కు ఎగుమతులపై సుమారు 8.25 శాతం టారిఫ్ చెల్లించాల్సి వస్తోంది. అయితే కొత్త ఎఫ్‌టీఏ అమల్లోకి వస్తే ఈ టారిఫ్ భారం క్రమంగా తగ్గిపోతుందని ఆయన పేర్కొన్నారు. మరిన్ని ఉద్యోగాలు, అధిక ఆదాయాలుటారిఫ్‌ల తగ్గింపుతో న్యూజిలాండ్ కంపెనీలకు భారత్ మార్కెట్లో పోటీ సామర్థ్యం పెరుగుతుందని, దీని వల్ల మరిన్ని ఆర్డర్లు లభించి ఉద్యోగావకాశాలు కూడా పెరుగుతా యని లక్సన్ ఆశాభావం వ్యక్తం చేశారు. "భారత్‌తో ఈ ఒప్పందం మాకు కీలక మైలురా యి. ఇది మరిన్ని ఉద్యోగాలు, అధిక ఆదాయ ాలు, విస్తృత ఎగుమతులకు దారి తీస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. భారత్-- న్యూజి లాండ్ మధ్య ఈ ఒప్పందంపై చర్చలు 2025 మార్చి 16న అధికారికంగా ప్రారంభమ య్యాయి. కేంద్ర వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్, న్యూజిలాండ్ ట్రేడ్ మంత్రి టాడ్ మెక్‌క్లే మధ్య జరిగిన సమావేశంలో ఈ ప్రక్రియ ప్రారంభమైంది. అనంతరం ఐదు రౌండ్ల సమావేశాల ద్వారా వేగంగా చర్చలు పూర్తయ్యాయి. 2025 డిసెంబర్ 22న ఈ ఒప్పందం తుది రూపు దాల్చింది. ఈ ఎఫ్‌టీఏను భారత్ అత్యంత వేగంగా పూర్తి చేసిన ఒప్పందాలలో ఒకటిగా భావిస్తున్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా రూపొందించిన ఈ ఒప్పందం ఆర్థిక, వ్యూహాత్మకంగా కీలకంగా నిలుస్తోంది. ఒప్పం దం ప్రకారం భారత్‌కు చెందిన అన్ని ఎగుమ తులకు (100 శాతం టారిఫ్ లైన్లు) న్యూజిలా ండ్ మార్కెట్లో డ్యూటీ ఫ్రీ యాక్సెస్ లభించన ుంది. దీని వల్ల టెక్స్‌టైల్స్, రెడీమేడ్ దుస్తులు, లెదర్ ఉత్పత్తులు, పాదరక్షలు, సముద్ర ఆహారాలు, రత్నాలు, హస్తకళలు, ఇంజనీరింగ్ ఉత్పత్తులు, ఆటోమొబైల్ రంగాలకు భారీ ఊతం లభించనుంది. ఈ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు, మహిళలు, యువత, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ) ఇది పెద్ద అవకాశాలను తీసుకురానుంది. అదే సమయం లో న్యూజిలాండ్‌కు చెందిన 95 శాతం ఎగుమతులపై భారత్ టారిఫ్‌లను తగ్గించనుం ది. వూల్, కలప, బొగ్గు, వైన్, అవకాడో, బ్లూబెర్రీ వంటి ఉత్పత్తులకు భారత మార్కెట్లో మరింత సులభ ప్రవేశం లభించనుంది. అయితే రైతుల ప్రయోజనాలను కాపాడే ఉద్దేశంతో పాలు, క్రీమ్, చీజ్, పెరుగు వంటి డెయిరీ ఉత్పత్తులు, అలాగే ఉల్లిపాయలు, చక్కెర, మసాలాలు, తిన నూనెలు, రబ్బరు వంటి వస్తువులపై ఎలాంటి సుంక సడలింపులు హాలిడే వీసాలుఈ ఒప్పందం సేవల రంగంలో కూడా విస్తృత అవకాశాలను కల్పిస్తోంది. ఐటీ, విద్య, ఫైనాన్స్, టూరిజం, నిర్మాణ రంగాల్లో భారత నిపుణులకు న్యూజిలాండ్‌లో కొత్త అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా 5,000 మంది భారత నైపుణ్య ఉద్యోగులకు టెంపరరీ ఎంప్లాయ్మెంట్ ఎంట్రీ వీసా కేటాయించడం ద్వారా మూడు సంవత్సరాల వరకు పనిచేసే అవకాశం ఉంటుంది. ఇందులో ఐటీ, ఇంజనీరింగ్, హెల్త్‌కేర్, విద్య, నిర్మాణ రంగాలతో పాటు ఆయుశ్ వైద్యులు, యోగా గురువులు, చెఫ్‌లు, సంగీత ఉపాధ్యాయులు కూడా ఉంటారు. అదనంగా ప్రతి ఏడాది 1,000 వర్క్ అండ్ హాలిడే వీసాలు కూడా జారీ చేయనున్నారు. విదేశాల్లో చదవాలనుకునే భారత విద్యార్థులకు కూడా ఈ ఒప్పందం ప్రయోజనం కలిగించనుంది. ముఖ్యంగా ాజువీ కోర్సులు చేసిన వారికి మూడు సంవత్సరాల వరకు, డాక్టరేట్ పూర్తి చేసిన వారికి నాలుగు సంవత్సరాల వరకు పని చేసే అవకాశాలు ఉంటాయి. వాణిజ్యానికి సంబంధించిన నాన్-టారిఫ్ అడ్డంకులను తగ్గించే చర్యలు కూడా ఈ ఒప్పందంలో ఉన్నాయి. కస్టమ్స్ ప్రక్రియలను సులభతరం చేయడం, పారదర్శకత పెంపు, సానిటరీ, ఫైటోసానిటరీ ప్రమాణాల మెరుగుదల వంటి అంశాల ద్వారా వాణిజ్యానికి అనుకూల వాతావరణం కల్పించనున్నారు. భారత్-- న్యూజిలాండ్ మధ్య వాణిజ్య సంబంధాలు ఇప్పటికే స్థిరంగా పెరుగుతున్నాయి. 2024-25లో వస్తువుల వాణిజ్యం సుమారు 1.3 బిలియన్ డాలర్లకు చేరుకోగా, మొత్తం వస్తువులు, సేవల వాణిజ్యం కలిపి 2.4 బిలియన్ డాలర్లుగా నమోదైంది. సేవల వాణిజ్యం మాత్రమే 1.24 బిలియన్ డాలర్లకు చేరింది. ఈ కొత్త ఎఫ్‌టీఏతో వచ్చే ఐదేళ్లలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 5 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా వచ్చే 15 ఏళ్లలో సుమారు 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# కోర్టు భవనం పైనుంచి దూకి లాయర్ ఆత్మహత్య



**లక్నో:** ఒక యువ న్యాయవాది కోర్టు భవనం పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాల్యంలో తండ్రి అకృత్యాలే కారణమని సూసై డ్ నోట్‌లో ఆరోపించాడు. తన మృతదే హాన్ని తండ్రి తాకకూడదని అందులో పేర్కొన్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. 25 ఏళ్ల లాయర్ అయిన ప్రియాన్ష్ శ్రీవాస్తవ గురువారం కాన్పూర్‌లోని కోర్టు భవనం ఐదో అంతస్తు పైనుంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడిన అతడ్ని వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు ప్రకటించారు. ఈ సంఘటన వల్ల ఆ కోర్టు ప్రాంగణంలో భయాందోళనలు, గందరగోళానికి దారి తీసింది. కాగా, ఆత్మహత్యకు ముందు శ్రీవాస్త వవివరణాత్మక సూసైడ్ నోట్‌ను వాట్సాప్‌లో పోస్ట్ చేశాడు. మితిమీరిన తండ్రి కఠినత్వం, బాధాకరమైన బాల్యం అనుభవాలు, ఇష్టం లేని చదువు వంటివి తన ఆత్మహత్యకు కారణాలని పేర్కొన్నాడు. ఆరేళ్ల వయసులో అనుమతి లేకుండా మామిడి రసం తాగినందుకు తండ్రి తన బట్టలు విప్పి ఇంటి నుండి బలవంతంగా బయటకు గెంటేశాడని ఆరోపించాడు. ఇలాంటి సంఘటనలు తనలో నిరంతర అపరాధభావన, అవమానం, ఆత్మన్యూనతా భావాలు పెంచాయని పేర్కొన్నాడు. మరోవైపు 2025లో ఎల్ఎల్‌బీ పూర్తి చేసినప్పటికీ న్యాయ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడంలో ఇబ్బందులు, ఆర్థిక ఒత్తిడి, తండ్రి అనారోగ్యం వల్ల తలెత్తిన బాధ్యతలతో సహా, తన జీవిత పోరాటాన్ని సూసైడ్ నోట్‌లో శ్రీవాస్తవ ప్రస్తావించాడు. తనకంటూ సొంత, వృత్తిపరమైన గుర్తింపు లేకపోవడం, తండ్రి కింద పనిచేయడం పట్ల తీవ్ర నిరాశను వ్యక్తం చేశాడు. 'మా నాన్న నా శరీరాన్ని కనీసం తాకకూడదు' అని పేర్కొన్నాడు. తన మరణానంతరం తన తల్లిని వేధించవద్దని, తన చర్యలకు మరెవరినీ నిందించవద్దని అందులో కోరాడు.

# ప్రమాదవశాత్తూ గుంతలో పడిపోయిన 8 మంది.. ఏం జరిగిందంటే..



**ముంబై:** ఓ భవనంలో ప్రమాదం జరిగి 8 మంది గాయపడిన ఘటన పశ్చిమ భాండూ ప్‌లోని మెట్రో మాల్ సమీపంలో చోటు చేస ుకుంది. ప్రమాదవశాత్తూ గోతిలో పడడంతో బాధితులకు తీవ్రగాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక దళాలు, పోలీసులు రంగంలోకి దిగారు. ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను రక్షించారు. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఏప్రిల్ 23న రాత్రి జనతా మార్కెట్ సమీపంలోని మాతోశ్రీ హాల్‌లో ఓ వివాహ వేడుక జరిగింది. పెళ్లికి వచ్చిన కొంతమంది యువకులు రాత్రి 11:30 గంటల సమయంలో మురికివాడల పునరావాస ప్రాధికార సంస్థ)కి చెందిన స్థలం వద్దకు వెళ్లారు. నిర్మాణంలో ఉన్న భవనంలోకి ప్రవేశించారు. ప్రమాదవశాత్తూ అక్కడున్న గుంతలో పడిపోయారు. ఈ ప్రమాదంలో 8 మంది గాయపడగా.. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. బాధితుల సమాచారంతో ముంబై అగ్నిమాపక దళం, పోలీసులు, 108 అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. వారిని బయటకు తీసి తమ భుజాలపై ఎత్తుకుని మరీ అంబు లెన్స్‌ల వద్దకు చేర్చారు. అనంతరం సమీప ఆస్పత్రులకు తరలించారు. అయితే, అసలు వీరు ఆ భవనంలోకి ఎందుకు వెళ్లారనే విషయం ఇంకా తెలియరాలేదు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# బంగాల్ తొలిదశ ఎన్నికల్లో రికార్డు స్థాయి ఓటింగ్



**బంగాల్:**బంగాల్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ తర్వాత, జాబితా నుంచి పేర్ల తొలగింపుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, అత్యవసర విచారణ కోరే వారికి ప్రాధా న్యత ఇవ్వాలని శుక్రవారం అప్పీలేట్ ట్రిబ్యు నళ్లను సుప్రీంకోర్టు ఆదేశించింది. విచారణ ప్రారంభంలో, గురువారం బంగాల్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశలో భారీ ఓటింగ్ నమోదు కావడంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ హర్షం వ్యక్తం చేశారు. మొదటి దశలో 152 నియోజక వర్గాల కుగాను రికార్డు స్థాయిలో 92.72 శాతం ఓటిం గ్ నమోదైంది. దీంతో "భారత పౌరుడిగా, ఓటింగ్ శాతాన్ని చూసి నేను చాలా సంతోషి ంచాను. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగి ంచుకున్నప్పుడు, అది ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తుంది" అని సీజేఐ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం. పాం చోలీల త్రిసభ్య ధర్మాసనం, బంగాల్ ఎస్ఐఆర్కు సంబంధించి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్‌తో సహా, పలు పిటి షన్లపై విచారణ చేపట్టింది. అందులో భాగంగా, బంగాల్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ తర్వాత, జాబితా నుంచి పేర్ల తొలగింపుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, అత్యవసర విచారణ కోరే వారికి ప్రాధా న్యత ఇవ్వాలని శుక్రవారం అప్పీలేట్ ట్రిబ్యు నళ్లను సుప్రీంకోర్టు ఆదేశించింది. గతంలో హింసాత్మక ఎన్నికల చరిత్ర ఉన్న బంగాల్ రాష్ట్రంలో, ఈసారి ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా చూడడంలో కేంద్ర భద్రతా దళాల పాత్రను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కొనియాడారు. అంతేకాదు ఈసారి ఆ రాష్ట్రంలో భారీగా పోలింగ్ నమోదు కావడంపై కూడా హర్షం వ్యక్తం చేశారు. అప్పీలేట్ కోర్టులను ఆశ్రయించవచ్చు మరోవైపు, ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపు వంటి పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం, సదరు వ్యక్తులు కోర్టు నియమించిన 19 అప్పిలేట్ ట్రిబ్యునల్స్?ను ఆశ్రయించవచ్చని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. అలాగే ఓటర్ల జాబితాలో పేర్ల చేరిక కోసం అత్యవసర విచారణ కోరే వారికి (అవుట్ ఆఫ్ టర్న్-వరుస క్రమంతో సంబంధం లేకుండా) ప్రాధాన్యతనిస్తూ విచారణ జరపాలని ట్రిబ్యునళ్లను ఆదేశించింది. ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపుల అంశంపై బాధితులు కోల్‌కతా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని అటుపాలనాపరంగా, ఇటు న్యాయపరంగా సంప్రదించే స్వేచ్ఛను కూడా సీజేఐ కల్పించారు. "చాలా వరకు సమస్యలకు మా ఏప్రిల్ 13 నాటి ఉత్తర్వుల్లోనే సమగ్ర సమాధానాలు ఇచ్చాం. అయినప్పటికీ , రోజువారీగా తలెత్తే కొన్ని సమస్యల పరిష్కారానికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి లేదా అప్పీలేట్ ట్రిబ్యునల్ దృష్టి అవసరమని మేము భావిస్తున్నాం" అని ధర్మాసనం పేర్కొంది. కాగా, ఏప్రిల్ 21, 27వ తేదీల్లోపు అప్పీలేట్ ట్రిబ్యునళ్ల నుంచి అనుమతి పొందిన వ్యక్తులు వరుసగా మొదటి లేదా రెండో దశ ఎన్నికల్లో ఓటు వేయడానికి అనుమతించాలని కోర్టు ఇంతకు ముందే ఆదేశించింది. అయితే, ట్రిబ్యునళ్లలో అప్పీలు పెండింగ్‌లో ఉన్నంత మాత్రాన ఓటు వేసే హక్కు లభించదని స్పష్టం చేసింది.

# వాళ్లు ఝాల్‌ముడీ ఇస్తామంటే నేను భేల్‌పూరీ పెడతా



**బంగాల్:**అసెంబ్లీ ఎన్నికల వేళ బంగాల్ రాజకీయాలు ఝాల్‌ముడీ (మసాలా మరమరాలు) చుట్టూ తిరుగుతున్నాయి. ఝాల్‌ముడీ అంశంపై ఎన్ని కల ప్రచారంలో అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), బీజేపీ మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. కోల్‌కతాలోని బౌబజార్, చౌరంగీ ప్రాంతాల్లో జరిగిన భారీ బహిరంగ సభల్లో ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బంగాల్‌లో బీజేపీ గెలిస్తే ఝాల్‌ముడీ తినిపిస్తామని ఆ పార్టీ నేతలు చెబు తున్నారని, కానీ తాము గెలిచి ఢిల్లీ నుంచి భేల్ పూరీని తీసుకొచ్చి రుచి చూపిస్తానని మమతా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇటీవల బంగాల్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ ఝార్‌గ్రామ్‌లో ఒక దుకాణం వద్ద ఆగి ఝాల్?ముడీని కొన్నారు. ఆ ఘటన సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. బీజేపీ శ్రేణులు ఈ ఘటనను ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా ఉపయోగిం చుకున్నాయి. అయితే మోదీ ఝాల్‌ముడీ కొన్న ఉదంతంపై మమతా తీవ్రస్థాయిలో స్పందిం చారు. అదొక స్క్రిప్టెడ్ డ్రామాగా ఆమె అభివర్ణించారు. ప్రధాని మోదీ ఝాల్‌ముడీ తినడానికి ముందే అక్కడ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారని, భద్రతా కారణాల దృష్ట్యా ఆ ఝాల్‌ముడీని కూడా ఇంటి నుంచే సిద్ధం చేసు కుని తెచ్చినట్లు ఎద్దేవా చేశారు. కేవలం ఫొటోల కోసం ఆ దుకాణదారుడికి పది రూపాయలు ఇచ్చి వెళ్లారని మమతా పేర్కొన్నారు. బీజేపీ నేతలు బంగాలీ ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని మమతా దుయ్యబట్టారు. వారు ఎన్నికల కోసం మొదట చాయ్‌వాలా (టీ అమ్మేవారు) కార్డును వాడారని, ఇప్పుడు ఝాల్‌ముడీ కార్డును వాడుతున్నారని పేర్కొన్నారు. తాము స్పైసీ ఝాల్‌ముడీ తినే అలవాటు ఉన్నవాళ్లమని, తమకు ఆ పార్టీ నీతులు అవసరం లేదని బీజేపీపై ఘాటుగా స్పందించారు. తాను అన్ని రకాల ఆహారాలను గౌరవిస్తానని, ధోక్లా, దోశ, సత్తు, ఈద్ సమయంలో సేమియా వంటివి తింటానని, తనకు మతం గురించి ఎవరూ పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బీజేపీ నేతలు గెలుపుపై వ్యక్తం చేస్తున్న అమితమైన నమ్మకంపై మమతా అనుమానం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలు ఈవీఎంలను ఏమైనా ఫిక్స్ చేశారా? ప్రశ్నించారు. లేకపోతే ఎన్నికలు జరగకముందే ఫలితాలపై అంత ధీమా వారికి ఎలా ఉంటుందని ఆమె ప్రశ్నిం చారు. అందరి గురించి రాసిపెట్టుకున్నా! బీజేపీకి బ్రోకర్లుగా వ్యవహరిస్తున్న ప్రతి ఒక్కరి గురించి ," రాసిపెట్టుకున్నానని మమతా వ్యాఖ్యానిం చారు. అలాగే, రాష్ట్రంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ఢిల్లీని కూడా గెలుస్తామని కేంద్రానికి సవాల్? విసిరారు. కేంద్రంలో బీజేపీని గద్దె దించడమే తమ లక్ష్యమన్నారు. ఇందుకోసం ప్రతిపక్ష పార్టీలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి బీజేపీని ఎదురుదెబ్బ కొడతామని వ్యాఖ్యానించారు. అయితే, అధికార పీఠాన్ని తాను ఆశించడం లేదని పేర్కొన్నారు. "బీజేపీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న వ్యక్తుల పేర్లను, వారి ఇళ్ల అడ్రసులను నేను నోట్ చేసుకున్నాను. మమ్మల్ని నిఘాలో ఉంచుతున్నామని అనుకుంటున్నారేమో, గుర్తుంచుకోండి మీరు మాపై విజయం సాధించలేరు. మేం అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతాం. నేను బంగాల్‌లోనే పుట్టాను, బంగాల్‌లోనే కన్నుమూస్తాను. రాష్ట్ర ఎన్నికల్లో బంగాల్‌ను గెలుచుకున్న తర్వాత, నేను ఢిల్లీ పగ్గాలు చేపడతాను. నాకు అధికారం వద్దు, ఢిల్లీలో బీజేపీ పతనం కావడమే నాకు కావాలి."

-మమతా బెనర్జీ, బంగాల్ ముఖ్యమంత్రి

చౌరంగీ నియోజకవర్గానికి సంబంధించి ఏప్రిల్ 29న రెండో దశ పోలింగ్ జరగనుంది. ఇక్కడ బీజేపీ తరఫున సంతోశ్ పాఠక్ పోటీ చేస్తున్నారు. ఆయనకు వ్యతిరేకంగా తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి, రెండు సార్లు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న నైనా బందోపాధ్యాయ బరిలో ఉన్నారు. అయితే, ఆయనకు మద్దతుగా మమత ర్యాలీ నిర్వహించారు. కాగా, ఈ నియోజకవర్గం తృణమూల్ కాంగ్రెస్‌కు బలమైన కంచుకోటగా కొనసాగుతోంది. 2011లో తృణమూల్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈఛాన్ని నిరంతరం కైవసం చేసుకుంటోంది.

# నితీశ్ కుమార్‌ను రాజకీయంగా బీజేపీ అంతం చేసింది



**పాట్నా:** బీహార్‌లోని అధికార ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ మండి పడ్డారు. సుమారు రెండు దశాబ్దాల పాటు నితీశ్ కుమార్ నిర్వహించిన సీఎం పదవిని వదులుకునేలా ఒత్తిడి చేయడం ద్వారా బీజేపీ ఆయనను రాజకీయంగా సమాప్తం చేసిందని ఆరోపించారు. బీజేపీకి చెందిన సీఎం సామ్రాట్ చౌదరి నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం తన బలా న్ని నిరూపించుకునేందుకు శుక్రవారం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేత అయిన తేజస్వీ యాదవ్ ఈ సందర్భంగా సభలో మాట్లాడారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన సామ్రాట్ చౌదరికి అభినందనలు తెలిపారు. కాగా, బీజేపీతో పాటు ఎన్డీయే మిత్రపక్షమైన జేడీ(యూ)పై తేజస్వీ యాదవ్ విమర్శలు గుప్పించారు. 'నితీశ్ కుమార్ సీఎంగా కొనసాగేందుకు బీజేపీ అనుమతించదని మాకు ముందే తెలుసు. 2030 వరకు ఎన్డీయే కూటమి నేతగా నితీశ్ కుమార్ ఉంటారని బీజేపీ పదే పదే చెబుతూ వచ్చింది. కానీ ఇప్పుడు వారు ఆయనను పూర్తిగా రాజకీయంగా అంతం చేశారు' అని అన్నారు. మరోవైపు బీహార్‌లో రాజకీయ వాతావరణం అస్థిరంగా మారిందని, ఐదేళ్లలో ఐదు ప్రభుత్వాలు మారాయని తేజస్వీ యాదవ్ విమర్శించారు. అలాగే నాయకత్వం చేతులు మారిన తీరుపై కూడా ఆయన మండిపడ్డారు. 'ఎన్నికైన ముఖ్యమంత్రిని, ఎంపికైన ముఖ్యమంత్రి తొలగించారు' అని ఎద్దేవా చేశారు. కాగా, కొత్త సీఎం సామ్రాట్ చౌదరి ఆర్జేడీలో ఉన్న రోజులను తేజస్వి యాదవ్ సభకు గుర్తు చేశారు. 'ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ శిష్యుడైన సామ్రాట్ చౌదరి ఎదుగుదల పట్ల నేను సంతోషంగా ఉన్నాను. కానీ బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లలో లోతైన మూలాలు కలిగినవారు, ఆయన ఎదుగుదలను అసూయపడే వారి పట్ల ఆయన జాగ్రత్తగా ఉండాలి' అని సూచించారు. అలాగే సామ్రాట్ చౌదరి తండ్రి గతంలో చేసిన ప్రసంగాన్ని తేజస్వి యాదవ్ ప్రస్తావించారు.

# పవన్ ఖేరాకు ముందస్తు బెయిల్ నిరాకరించిన గౌహతి హైకోర్టు



**గౌహతి:** కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేరాకు గౌహతి హైకోర్టులో కూడా చుక్కెదురైంది. ఆయ నకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు గౌహతి హైకోర్టు నిరాకరించింది. అస్సాం క్రైం బ్రాంచ్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ భార్య రినికి భుయాన్ శర్మకు పలు దేశాల్లో పాస్‌పోర్టులు ఉన్నాయని, ఆమెకు విదే శాల్లో ఆస్తులు ఉన్నట్లు ఓ మీడియా సమావే శంలో పవన్ ఖేరా ఆరోపించారు. ఆ ఆరోప ణల నేపథ్యంలో ఖేరాపై గౌహతిలో కేసు నమో దు అయ్యింది. అయితే ఏప్రిల్ 21వ తేదీన గౌహతి హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఇవాళ జస్టిస్ పార్థివ్‌జ్యోతి సైకియా తన తీర్పును వెల్లడించారు. ముందస్తు బెయిల్‌ను తిరస్కరిస్తున్నట్లు కోర్టు పేర్కొన్నది. ఏప్రిల్ 7వ తేదీన ఢిల్లీలోని ఖేరా ఇంటికి అస్సాం పోలీసు లు వెళ్లారు. అయితే ఖేరా ముందస్తు బెయిల్ తొలుత తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

# ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ షాక్.. బీజేపీ గూటికి రాఘవ్ చద్దా




**ఢిల్లీ, ఏప్రిల్ 24:** ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి రాఘవ్ చద్దా రాజీనామా చేశారు. తాను బీజేపీలో చేరనున్నట్లు చద్దా తెలిపారు. తాను తప్పుడు పార్టీలో ఉన్న సరైన వ్యక్తినంటూ చద్దా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవలే ఆయన్ను పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ నుంచి ఆప్ తొలగించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా రాఘవ్ చద్దాతో సహా ఏడుగురు ఎంపీలు ఆప్ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా అనంతరం చద్దా సంచలన వ్యాఖ్యలు చేశారు. శు క్రవారం)సీనియర్ ఎంపీలు అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్‌లతో కలిసి చద్దా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఆయన మాట్లాడుతూ.. రాజ్యసభలోని ఆప్ ఎంపీలలో దాదాపు 2/3 వంతు మంది బీజేపీలోకి చేరుతారని చద్దా అన్నారు. అవినీతిపై పోరాడతామని హామీలతో ఒకప్పుడు ఢిల్లీలో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ(ఆప్), విలువలతో కూడిన రాజకీయాలకు దూరమవుతోందని ఆయన ఆరోపించారు. బీజేపీలో చేరనున్న వారిలో ఆప్ నేతల్లో హర్భజన్ సింగ్, స్వాతి మాలివాల్ ఉన్నారని చద్దా వెల్లడించారు. తన జీవితంలోని 15 ఏళ్లను ఆమ్ ఆద్మీ పార్టీ (ూాూా) కోసం అంకితం చేశానని, తాను తప్పుడు పార్టీలో ఉన్న సరైన వ్యక్తిని అన్నారు. తాను పార్టీకి దూరమై ప్రజలకు దగ్గరవుతున్నానని ఆయన అన్నారు. పదవులతొలగింపు, అవమానాల వల్లే పార్టీని వీడుతున్నట్లు ఆప్ అసంతృప్త నేతలు ప్రకటించారు. కేజ్రీవాల్‌తో పెరిగిన విభేదాలే ప్రధాన కారణమని, పార్టీ ఇప్పుడు తన సిద్ధాంతాలను కోల్పోయిందని ఆరోపించారు. 2/3 వంతు సభ్యులు కావడంతో 'పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం' నుంచి ఈ ఎంపీలకు ఊరట లభించనుంది. ఏడుగురు ఎంపీల రాజీనామాతో రాజ్యసభలో ఒక్కసారిగా ఆప్ బలం పడిపోయింది. ఆప్ ఎంపీల చేరికతో రాజ్యసభలో బీజేపీ బలం పెరగనుంది. ఆప్ ఎంపీల సామూహిక వలస ఢిల్లీ, పంజాబ్ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. రాజ్యసభలో ఆప్‌కు మంది ఎంపీలు ఉండగా.. వారిలో మెజార్టీ సభ్యులు(ఏడుగురు) పార్డీకి రాజీనామా చేశారు. రాఘవ్ చద్దాను ఒక పావుగా వాడి తమ పార్టీలో చీలిక తెచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆప్ ఆరోపించింది. ఏడుగురు ఎంపీలను తీసుకువస్తే.. మంత్రిని చేస్తామని చద్దాకు కేంద్రమంత్రి అమిత్ షా చెప్పినట్టుగా తమకు సమాచారం ఉందని వ్యాఖ్యలు చేసింది. అయితే ఈ ఆరోపణలన్నీ నిరాధారమైనవని బీజేపీ(దీజీూ) తోసిపుచ్చింది.

# ప్రజాప్రతినిధులకు జీతాలు ఎందుకు

ఉద్యోగుల బకాయిలు ఆరువేల కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందని కేబినేట్ భేటీలో చర్చకు వచ్చింది. గత పదేళ్ల కెసిఆర్ పాలనలో, ఇప్పుడు రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ఇవి అలాగే ఉండిపోయాయి. ఇంకా పెరిగి పోతున్నాయి. అయినా చీమకుట్టినట్లుగా లేదు. ఉచిత పథకాలకు, దుబారా ఖర్చులుకు వెనకాడని ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యలే జీతాల్లో 50శాత ఇప్పుడు వీరికి చెల్లిస్తామని, వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగాచెల్లిస్తామని మంత్రులు చెప్పు కొచ్చారు. అసలు మంత్రులు, ఎమ్మెల్యేలకు జీతాలు ఎందుకు లక్షల్లో వారికి ఎందుకు చెల్లించాలి. ఎందుకు వారికి పెన్షన్లు చెల్లించాలన్నది ఆలోచించాలి. మందు వారి జీతాలను మొత్తంగానే ఆపేయాలి. పెన్షన్లను రద్దు చేయాలి. ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు ఎందుకు పేరున్న, డబ్బున్న వారు కూడా ఇప్పటికీ పెన్షన్లు పొందుతుననారు. ఎన్నికల సమయంలో ఉచితానుచితాలు మరచి ఎప్పటి కప్పుడు ఆకర్షణీయ పథకాలను గుప్పిస్తున్నారు. అధికారంలో లేన్నప్పుడు ఉచితాల గురించి విమర్శించినవారే, తీరా అధికారంలోకివస్తే అదే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచిత పథకాలను ఏకరువు పెడుతున్నారు. ఎన్నికల్లో విపరీతంగా డబ్బులు పంచి పెడుతున్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడాని కన్నట్లు ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కదు సరికదా, అత్యవసరంగా లాభపడేది పార్టీలు మాత్రమే. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా కొడుతున్నాయి. జీతాలు ఇవ్వాలంటే మళ్ళీ అప్పులకు దేబిరించాల్సి వస్తోంది. ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరికను ఎవరూ పట్టించు కున్నట్లు లేదు. అత్యున్నత ధర్మాసనం వ్యాఖ్యలను కూడా సీరియస్‌గా తీసుకోవడం లేదు. ప్రజల బతుకులు బాగుపడే శాశ్వత ఆలోచన చేయడమే ప్రభుత్వ కర్తవ్యం కావాలి. ప్రస్తుత పరిస్థితులలో ఓటు కొనుక్కోకూడదు. ఓటు అమ్ముకోకూడదు అని చెబితే వినే వారెవరూ లేరు. దీనికితోడు ఉచిత పథకాలు రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా.. అధికారంలో ఉన్నవారు పట్టించుకోవడం లేదు. రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పుడు జీతాలు కూడా అప్పులు చేసి ఇవ్వాల్సి వస్తోంది.అధికారంలో ఉండగా తెలంగాణను అప్పుల్లో ముంచిన బిఆర్‌ఎస్ ఇప్పుడు విపక్షంలో ఉంటూ..మరిన్ని ఉచితపథకాల గురించి డిమాండ్ చేస్తున్నారు. తులం బంగారం ఇచ్చారా.. రైతుబంధు వేశారా..పెన్షన్లు నాలుగు వేలు ఇచ్చారా అంటూ నిలదీస్తున్నారు. గురుకులాలు అధ్వానంగా మారడానికి కాంగ్రెస్ కారణమన్నారు. నిజానికి గురుకులాలను లేదా హాస్టళ్లను ఒక్క గొడుగు కిందకు తీసుకుని రావాల్సి ఉంది. విద్య, వైద్యాలకు ఖర్చు చేయకుండా ఉచిత పథకాలకు చేస్తున్న ఖర్చులను వెంటనే ఆపకపోతే జీతాలు ఇవ్వలేరని తేలుతుంది. పెన్షనర్ల బకాయిలు చెల్లించడం లేదు. ఆర్టీసీ సమ్మెకు డబ్బులే కారణం. డబ్బులు ఇవ్వలేక, వారికి చెల్లింపులు చేయలేక,మహాలక్ష్మి పథకంతో దివాళా తీయిస్తూ, ఇవాళ ఆర్టీసీ సమ్మెలో ఓ కార్మికుడిని బలి తీసుకు న్నారు. శంకర్ గౌడ్ మృతి నిజానికి తీవ్ర విషాదం. తెలంగాణ ఉద్యమంలో కూడా ఇలాగే ఆత్మహత్య ల కు కాంగ్రెస్ కారణమయ్యింది. ముందుగా ఆర్టీసీ సమస్యను తేల్చాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది.

ఎపిలో జగన్ కూడా ఇదే తరహాలో బటన్ నొక్కుడు పథకాలతో దివాళా తీయించారు. చంద్రబాబు కూడా చేతిక ఎముక లేదన్నట్లుగా పథకాలను అందిస్తున్నారు. ఈ పథకాలు కొంపముంచుతున్నా ,రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఉచితాల పంపిణీలపై రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలకి ఖజానా ఖాళీ అయిపోతోంది. దానిని నింపడానికి మళ్ళీ అప్పులు. ఈ పద్ధతి ఏ ప్రభుత్వానికీ మంచింది కాదు. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్నాయి. జీతాలు కూడా చెల్లించ లేనప్పుడు మళ్లీ జనం నుంచే వసూలు చేయాలి. ఉచితాల పంపిణీ వలన జనంలో పేదరికం తగ్గిపోయిందని చెప్పడం అలవాటు చేసుకున్నారు. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తూ, తీరా అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం పరిపాటిగా మారింది. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించినా పట్టింపు లేదు. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ వంటివన్నీ ఖజానాను దివాళా తీయిస్తున్నాయి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం మంచి పద్ధతి. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్ ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించచుకోలేం. విద్య, వైద్యం అందించలేం. ఉచితాల విషయమై రాజ్యాంగపరంగా నిషేధాలు విధించడం అవసరమేమో ఆలోచించాలి. భారతదేశ ఆర్థిక పరిస్థితిని ఆందోళనకర స్థాయికి తీసుకెళ్తాయని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. తెలంగాణ, ఎపిల అభివృద్ధికి ఉచిత పథకాలే అడ్డంకిగా మారాయి. తక్షణం వాటిని నివారించడంతో పాటు. ఈ బాధ్యతను కేందప్రభుత్వమే తీసుకోవాలి. జీతాల చెల్లింపు లాంటి రోజువారీ కార్యక్రమాలను ఆపరాదు. అందుకోసం ముందుగా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపిల జీతభత్యాలను నిలిపివేసే పథకంతో ప్రారంభిస్తే మంచిది.




## ఆకర్శణలేని ట్రంప్ గోల్డ్ కార్డు పథకం

- నాలుగు నెలల్లో ఒక్కటి మాత్రమే జారీ
- అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హాళవార్డ్ లుట్నిక్

**వాషింగ్టన్,ఏప్రిల్24:** అమెరికాలో శాశ్వత నివాసం కోరుకునే విదేశీయుల కోసం గతేడాది డిసెంబర్‌లో ట్రంప్ ప్రభుత్వం గోల్డ్ కార్డు స్కీమ్‌ను ప్రారంభించింది. కొత్త స్కీమ్ అమల్లోకి వచ్చి నాలుగు నెలలు కావొస్తున్నా ఇప్పటివరకూ కేవలం ఒక్కరికే గోల్డ్ కార్డు దక్కింది. ఈ విషయాన్ని అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హాళవార్డ్ లుట్నిక్ పేర్కొన్నారు. అమెరికా కాంగ్రెస్ (చట్టసభలు) కమిటీకి ఈ వివరాలను గురువారం ఆయన వెల్లడించారు. గోల్డ్ కార్డు కావాలనుకునే విదేశీయులు 1 మిలియన్ డాలర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజు అదనం. అయితే, ఈ స్కీమ్‌కు డిమాండ్ అద్భుతంగా ఉందని మొదట్లో లుట్నిక్ చెప్పుకొచ్చారు.

ఏకంగా 1.3 బిలియన్ డాలర్ల విలువైన వాటిని జారీ చేశామని అప్పట్లో అన్నారు. ఇందుకు భిన్నంగా ఆయన కేవలం ఒక్క గోల్డ్ కార్డును మాత్రమే జారీ చేశామని తాజాగా పేర్కొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, వందల సంఖ్యలో గోల్డ్ కార్డు దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని లుట్నిక్ కాంగ్రెస్ కమిటీకి చెప్పారు. వీసా కోసం జనాలు క్యూకట్టారని కూడా లుట్నిక్ అన్నారు. అధికారులు ఈ మధ్యనే పూర్తి స్థాయి వ్యవస్థను ఏర్పాటు చేశారని, ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారని కూడా చెప్పారు. ట్రంప్ ప్రభుత్వం ఈ పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద ఎంపికైన వారికి కేవలం

# పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో విజయం బీజేపీదే

**మొదటిదశలో 110కి పైగా సీట్లు గెలుస్తాం**

**కేంద్రహోంమంత్రి అమిత్ షా ధీమా**

**కోల్‌కతా,ఏప్రిల్24:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం బీజేపీదే అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మొదటి దశ ఎన్నికల్లో 152 స్థానాలకు గాను బీజేపీ 110కి పైగా సీట్లు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో ఉన్న ఆయన కోల్‌కతాలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమన్నారు. రెండో దశలోనూ తామే ఎక్కువ సీట్లు నెగ్గుతామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది బీజేపీనే అంటూ ప్రకటించారు. మమతా బెనర్జీ, టీఎంసీ ప్రభుత్వానికి ఘోర పరాజయం తప్పదని హోంమంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. అందుకు మొదటి దశలో 92.88 శాతం ఓటింగ్ నమోదు కావడమే నిదర్శనమన్నారు. బెంగాల్ ఓటర్లు అభివృద్ధిని ఎంచుకున్నారని తొలి దశ ఎన్నికలతో స్పష్టమైందని చెప్పుకొచ్చారు. బెంగాల్‌లో మార్పు కోసం ప్రజలు ఉత్సాహంగా ఓట్లు వేశారన్నారు. మహిళల రక్షణ బీజేపీ మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అవినీతిపరులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. బెంగాల్‌లో బీజేపీ, పార్టీ అభ్యర్థులు తమ అంచనాలకు తగినట్లుగా పని చేశారని కితాబిచ్చారు. మరోవైపు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా పోలింగ్ పక్రియను నిర్వహించారంటూ ఎన్నికల సంఘం, స్థానిక పోలీసులు, భద్రతా దళాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. చాలా కాలం తర్వాత ఒక్కరి ప్రాణం కూడా పోకుండా జరిగిన బెంగాల్ ఎన్నికలు ఇవేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. కాగా, ఈనెల 23న పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. తమిళనాడులో 234 స్థానాలకు ఒకేసారి పోలింగ్ జరగ్గా.. పశ్చిమ బెంగాల్‌లో మాత్రం తొలి దశలో 152 స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. మిగిలిన 142 స్థానాలకు ఏప్రిల్ 29న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెల్లడిస్తారు.



# అత్యాచారం, హత్యాచారం కేసు





## రాహుల్ మీనాకు నాలుగు రోజుల పోలీస్ కస్టడీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్24:** రాజస్థాన్, ఢిల్లీ రాష్ట్రాల్లో అత్యాచారం, హత్యాచారం కేసుల్లో అరెస్టు చేసిన నిందితుడు రాహుల్ మీనాకు నాలుగు రోజుల పాటు పోలీస్ కస్టడీ విధించింది న్యాయస్థానం. ఇద్దరిపై అత్యాచారం చేసి అందులో ఒకరిని హత్య చేసిన కేసుల్లో అతన్ని పోలీసులు గురువారం నాడు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అతని స్టేట్మెంట్‌ను రికార్డు చేశారు. ఆ సమయంలో పోలీసులకు చుక్కలు చూపించాడు నిందితుడు రాహుల్. విచారణ సమయంలో నిందితుడు తన స్టేట్మెంట్‌ను పలుమార్లు మార్చి చెప్పినట్లు కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు తెలిపారు. అనంతరం నాలుగు రోజుల కస్టడీ కోరుతూ ఢిల్లీ పోలీసులు నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టారు. విచారణ సందర్భంగా 'నా వల్ల నేరం జరిగింది.. తప్పు జరిగిపోయింది' అంటూ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ దీపికా థాకరన్ ఎదుట రాహుల్ మీనా నేరం ఒప్పుకున్నాడు. విచారణ అనంతరం నిందితుడిని నాలుగు రోజుల పాటు పోలీస్ కస్టడీకి న్యాయస్థానం అప్పగించింది. రాజస్థాన్‌లోని అల్వార్‌లో మంగళవారం రాత్రి తన స్నేహితుడి భార్యపై నిందితుడు రాహుల్ మీనా అత్యాచారం చేశాడు. ఆమె భర్త ఇంట్లో లేని సమయంలో లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ తర్వాత ఓ వ్యాన్‌ను రూ.6 వేల కిరాయికి మాట్లాడుకుని ఢిల్లీకి బయలుదేరాడు. అక్కడికి చేరిన తర్వాత నగదు చెల్లించకుండానే పారిపోయాడు. గతంలో కైలాష్ హిల్స్ ప్రాంతంలో తాను పని చేసిన ఇంటి వద్దకు చేరుకున్నాడు. యజమాని, అతని భార్య జిమ్‌కి వెళ్లడంతో ఉదయం 6:30 గంటలకు ఇంట్లోకి ప్రవేశించాడు. ఒంటరిగా ఉన్న యజమాని కుమార్తెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. మొబైల్ ఛార్జర్ వైర్‌తో ఆమె గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం విలువైన వస్తువులు దోచుకుని పరారయ్యాడు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. గతంలో అక్కడ పని చేసిన సమయంలో నగదు విషయంలో అవకతవకలకు పాల్పడడంతో అతన్ని పని నుంచి తీసేశారు యజమాని. దాన్ని మనసులో పెట్టుకుని ఈ దారుణానికి ఒడికట్టాడు. రెండు రోజుల వ్యవధిలో ఇద్దరిపై అత్యాచారం చేసి అందులో ఒకరిని హత్య చేయడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పోలీసుల కస్టడీలో నిందితుడు ఇంకా ఎలాంటి విషయాలు వెల్లడిస్తాడో వేచి చూడాల్సిందే.

# కేరళను ఠారెత్తిస్తున్న ఎండలు

- గతంలో ఎప్పలూ లేనంతగా ఉష్ణోగ్రతలు
- స్వీయ నిర్బంధంతో ఇంట్లోనే ఉండాన్న సిఎం



**తిరువనంతపురం,ఏప్రిల్24:** కేరళలో గత రెండు రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ఆ రాష్ట్రంలో అధిక తేమతో కూడిన త్రీవమైన వేడి కనీసం ఏప్రిల్ 27 వరకు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ డైరెక్టర్ నీతా కె. గోపాల్ వెల్లడించారు. వడదెబ్బకు ఇప్పటికే ఆ రాష్ట్రంలో ఒకరిద్దరు మరణించారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ కోవిడ్-19 తరహాలో ఇప్పుడు సెల్ఫ్ లాక్ డౌన్ అంటే స్వీయ నిర్బంధం పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తీవ్రమైన ఎండ తగిలే సమయాల్లో నేరుగా సూర్యరశ్మికి గురికాకుండా ఉండేందుకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల మధ్య అనవసర ప్రయాణాలు, బహిరంగ ప్రదేశాలలో పనులు మానుకోవాలని ఆయన సలహా ఇచ్చారు. అలాగే ఈ సమయంలో బహరింగ ప్రదేశాల్లో సమావేశాలు, క్రీడా కార్యక్రమాలు నిషేధించ నున్నట్లు వెల్లడించారు. వడగాలుల హెచ్చరికల దృష్ట్యా, పాలక్కాడ్, కొల్లాం, త్రిస్సూర్ జిల్లాల్లో పండుగల సమయంలో పగటిపూట జరిగే ఏనుగుల ఊరేగింపులు, బాణాసంచా ప్రదర్శనలను నివారించాలని లేదా వాయిదా వేయాలని ఆయన ఆదేశించారు. అలాగే ప్రయాణికులకు, ప్రజలకు తాగునీటిని అందించడానికి నీటి ట్యాంకులను, నీడ ఉన్న విశ్రాంతి ప్రదేశాలను ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలు, కుటుంబశ్రీ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలసట లేదా వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని ఆయన సూచించారు. ఎండదెబ్బకు ఎవరైనా ఇబ్బంది పడుతున్నట్లు కనిపిస్తే వెంటనే వారిని నీడ ఉన్న ప్రదేశానికి తరలించి వైద్య సహాయం అందించాలని విజయన్ కోరారు..

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

# పోకో నుంచి పోకో సీ81, సీ81 ఎక్స్ ఫోన్లు విడుదల.. రూ.10 వేలలోపు ధర.. కీలక ఫీచర్లు ఇవే



దేశంలో ఇప్పటికీ 4జీ ఫోన్లు వాడేవాళ్లు చాలా మంది. అందులోనూ బేసిక్ మోడల్స్ వాడేవారు కూడా కోట్లలో ఉన్నారు. అలాంటివారి కోసమే పోకో సంస్థ కొత్తగా మరో రెండు ఫోన్లు మార్కెట్లోకి తీసుకొచ్చింది. పోకో సీ81, సీ81 ఎక్స్ పేర్లతో తక్కువ ధరలోనే బేసిక్ ఫీచర్లతో ఈ ఫోన్లు లాంఛ్ చేసింది. మంచి హార్డ్‌వేర్, పెద్ద బ్యాటరీ, పెద్ద డిస్‌ప్లే వంటివి వీటి ప్రత్యేకతలు. ఈ నెల 27 నుంచి ఈ ఫోన్లు ఆన్‌లైన్‌లో సేల్‌కు అందుబాటులో ఉంటాయి. ఈ ఫోన్ల ధర, ఇతర కీలక ఫీచర్లివి.

**పోకో సీ81**

6.9 అంగుళాల హెచ్‌డీం ఎల్‌సీడీ డిస్‌ప్లే, 120 హెర్జ్ రిఫ్రెష్ రేట్, 650 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, ఆక్టాకోర్ యునిసాక్ టీ7250 చిప్‌సెట్, 3జీబీం64జీబీ, ఎక్స్‌పాండబుల్ అప్‌టు 2టీబీ, 5,200 ఎంఏహెచ్ బ్యాటరీ, 15 వాట్స్ వైర్డ్ ఛార్జింగ్, 7.5 వాట్స్ రివర్స్ వైర్డ్ ఛార్జింగ్, 1,000 ఛార్జింగ్ సైకిల్స్ తర్వాత కూడా 80 శాతం హెల్దీ బ్యాటరీ, ఆండ్రాయిడ్ 15 ఓఎస్ , 13 ఎంపీ మెయిన్ కెమెరా, 8 ఎంపీ సెల్ఫీ కెమెరా, ఐపీ 52 రేటింగ్, సైడ్ మౌంటెడ్ ఫింగర్‌ప్రింట్ వంటి ఫీచర్లున్నాయి. ఇది ఎలైట్ బ్లాక్, ఐస్ బ్లూ కలర్స్‌లో లభ్యం. ధర రూ. 10,999.

**పోకో సీ81 ఎక్స్**

6.88 అంగుళాల హెచ్‌డీం ఎల్‌సీడీ డిస్‌ప్లే, 120 హెర్జ్ రిఫ్రెష్ రేట్, 240 హెర్జ్ టచ్ శాంప్లింగ్ రేట్, 800 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, ఆక్టాకోర్ యునిసాక్ టీ7250 చిప్‌సెట్, 4జీబీం64జీబీ, 6,300 ఎంఏహెచ్ బ్యాటరీ, 15 వాట్స్ వైర్డ్ ఛార్జింగ్, 7.5 వాట్స్ రివర్స్ వైర్డ్ ఛార్జింగ్, 1,000 ఛార్జింగ్ సైకిల్స్ తర్వాత కూడా 80 శాతం హెల్దీ బ్యాటరీ, ఆండ్రాయిడ్ 16 బేస్డ్ హైపర్ ఓఎస్ 3, 13 ఎంపీ మెయిన్ కెమెరా విత్ సెన్సర్, 8 ఎంపీ సెల్ఫీ కెమెరా, ఐపీ 52 రేటింగ్, సైడ్ మౌంటెడ్ ఫింగర్‌ప్రింట్ వంటి ఫీచర్లున్నాయి. ఇది ఎలైట్ బ్లాక్, ఐస్ బ్లూ, సన్‌సెట్ గోల్డ్ కలర్స్‌లో లభ్యం. ధర రూ.9, 999.

# ఆప్‌ను వీడిన స్వాతి మలివాల్.. కేజ్రీవాల్ ఇంట్లో జరిగిన దాడి ప్రస్తావన



**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాజ్యసభ సభ్యురాలు స్వాతి మాలివాల్ మరో బాంబ్ పేల్చారు. ఆ పార్టీని వీడుతున్నట్లు ఆమె ప్రకటించారు. అవినీతి, వేధింపులు, మహిళలపై దాడులు, గూండాలకు ప్రోత్సాహం వంటి కారణాల వల్ల తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో పోస్ట్‌లో పేర్కొన్నారు. (Swati Maliwal) 2006లో జాతీయ సేవ మార్గాన్ని ఎంచుకునేందుకు తన ఉద్యోగాన్ని వదిలేసినట్లు స్వాతి మాలివాల్ తెలిపారు. ఆర్టీఐ ఉద్యమం, అన్నా ఉద్యమం, ఆమ్ ఆద్మీ పార్టీ ఏర్పాటుతో పాటు ఢిల్లీ మహిళా కమిషన్‌లో 8 సంవత్సరాలు అంకితభావంతో సేవ చేసినట్లు చెప్పారు. ప్రతి దశలోనూ పూర్తి నిజాయితీతో, అంకితభావంతో తన వంతు సహకారం అందించినట్లు స్వాతి మాలివాల్ తెలిపారు.కాగా, 2024లో అరవింద్ కేజ్రీవాల్ ఇంట్లో తనపై జరిగిన దాడిని ఈ సందర్భంగా స్వాతి మాలివాల్ గుర్తు చేశారు. 'ఆయన (అరవింద్ కేజ్రీవాల్) నివాసంలో, ఆయన సూచన మేరకే నాపై దారుణంగా దాడి జరిగింది. నాతో అత్యంత అసభ్యంగా ప్రవర్తించారు. తన గూండాను రక్షించుకోవడానికి ఆయన ఎంతకైనా తెగించారు, పైగా అతనికి ఉన్నత పదవులు కట్టబెట్టి బహుమతిగా ఇచ్చారు. నన్ను నాశనం చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు, నాకు వ్యతిరేకంగా సాధ్యమైన అన్ని రకాల ప్రయత్నాలు చేశారు' అని ఆమె ఆరోపించారు.మరోవైపు స్థాపన సూత్రాలు, విలువలకు ఆప్ తిలోదకాలు ఇచ్చిందని స్వాతి మాలివాల్ ఆరోపించారు.

అరవింద్ కేజ్రీవాల్ అండతో ఎవరికీ జవాబుదారీగా లేని విధంగా పార్టీలో అవినీతి పెరుగుతున్నదని ఆమె విమర్శించారు. 'మహిళలపై జరుగుతున్న వేధింపులు, దాడులు, గూండా ప్రవృత్తి ఉన్నవారికి ఇస్తున్న ప్రోత్సాహాన్ని, అలాగే పంజాబ్‌లో జరుగుతున్న మోసాలు, దోపిడీని కళ్లారా చూసి.. నేను ఈ రోజు పార్టీని వీడాలని నిర్ణయించుకున్నా' అని ఎక్స్ పోస్ట్‌లో ఆమె పేర్కొన్నారు.

తనతో పాటు ఏడుగురు ఎంపీలు బీజేపీలో చేరుతున్నట్లు రాఘవ్ చద్దా ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఆప్‌ను వీడుతున్నట్లు స్వాతి మాలివాల్ వెల్లడించారు.

# పచ్చి మామిడి వర్సెస్ మామిడి పండు.. ఏయే పదార్థాల తయారీకి వేటిని వాడాలి..



మామిడి సీజన్ ప్రారంభమైతే మార్కెట్లు పచ్చి మామిడిపండ్ల నుంచి పండిన తీయని మామిడిపండ్లతో నిండిపోతాయి. ప్రతి ఒక్కరు వారికి నచ్చినవి కొనుగోలు చేసి వాటి రుచిని ఆస్వాదిస్తూ ఉంటారు. ఈ రెండింటికీ ప్రత్యేకమైన రుచి ఉండడంతోపాటు వంటల్లో వీటి ఉపయోగం కూడా వేరుగా ఉంటుంది. పచ్చి మామిడి తియ్యని, పులుపు రుచిని అందిస్తే, పండిన మామిడి సహజమైన తీపి, మృదుత్వాన్ని అందిస్తుంది. అందువల్ల వీటిని ఒకే పండుగా కాకుండా, వేర్వేరు పదార్థాలుగా చూడటం ఉత్తమం. పచ్చి మామిడి ప్రధానంగా పులుపు, కరకరలాడే టెక్స్చర్‌తో ఉంటుంది. అందుకే వంటల్లో తాజాదనాన్ని తీసుకురావడానికి ఇది ఉపయోగపడుతుంది. వేసవిలో పచ్చి మామిడి ఉల్లాసాన్ని పెంచే రుచిని అందిస్తుంది. పచ్చి మామిడితో చేసే వంటల్లో ఆవకాయలు, పచ్చళ్ళు ముఖ్యమైన వి. కాయ గట్టిగా ఉండటం వల్ల మసాలాలు, నూనె కలిసిపోతాయి. పచ్చి మామిడి చట్నీలు కూడా భోజనానికి రుచిని పెంచుతాయి.

**ఆమ్ పన్నా ఆరోగ్యకరం..**

సలాడ్లు, కచుంబర్‌లలో తురిమిన పచ్చి మామిడి కలిపితే రుచిలో ప్రత్యేకమైన మార్పు వస్తుంది. క్యారెట్, కీరదోసకాయ, పల్లీలు వంటి పదార్థాలతో కలిపితే కరకరలాడే, రుచికరమైన మిశ్రమంగా మారుతుంది. దాల్, కర్రీలలో కూడా పచ్చి మామిడి ఉపయోగిస్తారు. ఇది వంటకానికి తేలికపాటి పులుపును అందించి, రుచిని సమతుల్యం చేస్తుంది. కొబ్బరి ఆధారిత కర్రీల్లో ఇది తేలికపాటి తీపి-పులుపు సమతుల్యతను కలిగిస్తుంది. అలాగే వేసవిలో పచ్చి మామిడితో చేసే పానీయాల్లో ఆమ్ పన్నా ముఖ్యమైనది. ఇది శరీరానికి చల్లదనం ఇవ్వడంతోపాటు తక్షణ శక్తిని అందిస్తుంది. బెల్లం, మసాలాలు కలిపి తయారు చేసే ఈ పానీయం వేసవిలో ప్రత్యేకమైన ఉపశమనాన్ని ఇస్తుంది.

**అల్పాహారంగా పనిచేసే మామిడి పండ్లు..**

ఇక పండిన మామిడి తీపి, సువాసన, మృదుత్వంతో వంటల్లో ప్రధాన పాత్ర పోషిస్తుంది. దీన్ని డెజర్ట్స్‌లోనూ, పానీయాల్లోనూ విస్తృతంగా ఉపయోగిస్తారు. శ్రీఖండ్, కలాకండ్ వంటి మిఠాయిల్లో పండిన మామిడి అద్భుతంగా సరిపోతుంది. మామిడిని క్రీమ్‌తో కలిపినా, కేకులు, మఫిన్స్‌ల్లో వాడినా ప్రత్యేకమైన రుచి ఇస్తు ంది. స్మూతీలు, లస్సీలు, బౌల్స్‌లో పండిన మా మిడి గట్టిగా, క్రీమీ టెక్స్చర్‌ను ఇస్తుంది. పెరుగు, పాలు లేదా కొబ్బరితో కలిపి తీసుకుంటే పోషకాహారంగా ఉంటుంది. ఇవి వేసవిలో త్వరగా తయారయ్యే అల్పాహారంగా కూడా ఉపయోగపడతాయి. పండిన మామిడితో సాల్సాలు, టాపింగ్స్ కూడా తయారు చేయవచ్చు. ఉల్లిపాయలు, కొత్తిమీర, నిమ్మరసం, మిరపకాయలతో కలిపితే తీపి-కారం సమతుల్యతతో వంటకానికి కొత్త రుచిని అందిస్తుంది. కొన్ని ప్రాంతీయ కర్రీ ల్లో కూడా పండిన మామిడి వాడతారు. బెంగా లీ, గోవా వంటల్లో ఇది మసాలాలతో కలిసిపో తూ తేలికపాటి తీపి రుచిని ఇస్తుంది. పచ్చి మా మిడి ఉత్సాహం, పులుపు, కరకరలాడే గుణాన్ని ఇస్తే, పండిన మామిడి తీపి, మృదుత్వం, సం తృప్తిని అందిస్తుంది.

వంటకానికి అవసరాన్ని బట్టి వీటిని ఎంచుకుంటే ప్రతి వంటకాన్ని ప్రత్యే కంగా మార్చుకోవచ్చు. వేసవి కాలంలో ఈ రెండు రకాల మామిళ్లతో ఎన్నో రుచికరమైన వం టకాలు సిద్ధం చేసుకోవచ్చు.

# హెచ్‌సీఏలో అవినీతి.. సిట్ దర్యాప్తునకు ఆదేశించిన హైకోర్టు..!




**హైదరాబాద్** క్రికెట్ సంఘంలో జరిగిన అవకతవకలు త్వరలోనే వెలుగులోకి రానున్నాయి. హెచ్‌సీఏలో అక్రమాలపై సమగ్ర దర్యాప్తునకు హైకోర్టు ఆదేశించడమే అందుకు కారణం. హెచ్‌సీఏలో భారీగా నిధుల గోల్‌మాల్, ఇతర అక్రమాలపై సఫిల్‌గూడ క్రికెట్ క్లబ్ (Safilguda Cricket Club) ఫిర్యాదుపై శుక్రవారం విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక తీర్పు వెలువరించారు. హెచ్‌సీఏలో నిధుల గోల్‌మాల్, టికెట్ల అమ్మకంలో అక్రమాలు.. అవినీతిపై సఫిల్‌గూడ క్రికెట్ క్లబ్ చేసిన ఫిర్యాదుపై విచారణ చేపట్టిన హై కోర్టు దర్యాప్తునకు ఆదేశాలిచ్చింది. సీబీఐసీడీలోని సిట్‌తో దర్యాప్తు చేయాలని జస్టిస్ నగేశ్ భీమపాక ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు బృందానికి హెచ్‌సీఏ అధికారులు, సిబ్బంది సహకరించాలని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు జస్టిస్ నవీన్ రావు పర్యవేక్షణలో హెచ్‌సీఏ పనిచేయాలని జస్టిస్ నగేశ్ భీమపాక పేర్కొన్నారు.

# గ్రామీణ నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ప్రజలకు ఆరోగ్య భరోసా రోహిర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్



**ఏటూరు నాగారం,** గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏటూరు నాగారం మండలం రోహిర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్ మాట్లాడుతూ మంత్రి డా.. ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలు వారి పూర్తి సాకారంతో న్యూ వన్ అపోలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ (ఏటూరు నాగారం) . అజార హాస్పిటల్ (వరంగల్) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరం గ్రామ ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించిందినీ గ్రామ పంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్ అన్నారు ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. రోగులకు సాధారణ వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యంగా పరీక్షలను ఉచితంగా నిర్వహించడం విశేషం. అదనంగా థైరాయిడ్, కొలస్ట్రాల్ వంటి ముఖ్యమైన రక్తపరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించి ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచారు. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ నరసింహ, డాక్టర్ నీరజ పొన్నాల, డాక్టర్ శ్రీరాం మహేష్ పాల్గొని రోగులను పరిశీలించి తగిన వైద్య సూచనలు అందించారు. వారి సేవలు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా నిలిచాయి. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కావిరి అర్జున్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. హాస్పిటల్ మేనేజ్మెంట్ తరఫున పున్నం రాజ కుమార్, కుల్లా అనిల్ కుమార్ సమన్వయం చేపట్టారు.గ్రామ ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరింతగా నిర్వహించాలని నిర్వాహకులను కోరారు.

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఈ మెగా వైద్య శిబిరం ఆదర్శంగా నిలిచింది.

నిరు పేద ప్రజలకు ఉచితంగా మెరుగైన చికిత్స అం దించిన వైద్యులు, సిబ్బంది, నిర్వాహకులు మరియు సహకరించిన గ్రామ ప్రజాప్రతినిధులకు గ్రామస్తులు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆకుదారి మహేష్, గ్రామ కార్యదర్శి వీరు నాయక్, వార్డు సభ్యులు కొండగొర్ల తిరుపతి, గజ్జల అంకుల్, సోదరి సరస్వతి, రాజేష్, దోగిరి రామాంజలి, రాజశేఖర్, ఆకుదారి వెంకటమహాలక్ష్మి, దోంగిరి రఘు, దుర్గం స్వప్న, సూరం రమేష్, కొయ్యల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జిమిడా రవి, దోంగిరి మధుబాబు, దుర్గారావు, బంటి, కవిరి మండయ్య, అల్లంల చంటి, అల్లమల మహేష్, మూలకాల శ్రీను, కారోబార్ శంకర్, ఆకుదారి రమేష్, దోంగిరి రాంబాబు, గట్టయ్య, వరలక్ష్మి తది తరులు పాల్గొన్నారు.

# పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించకపోతే ప్రభుత్వ పతనం తప్పదు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి దావూద్



**ఏటూరు నాగారం :** గత రెండు రోజులుగా కురుస్తున్నా అకాల వర్షానికి నష్ట పోయిన పంట పొలాలను సిపిఎం మండల బృ ందం ఈరోజు శివపురం, గోగుపల్లి ,చిన్న బోయినపల్లి గ్రామాల్లో పంట పొలాలను సందర్శించారు అనంతరం ప్రభుత్వాన్ని ఉద్దేశించి దావూద్ మాట్లాడుతూ నిన్న మొన్న అధిక గాలులతో కూడిన వర్షంతో రైతుల వరి పొలాల్లో ధాన్యం రాలిపోయి మొత్తం పడిపోయాయని కోసిన రైతుల పరిస్థితి చూస్తే బరకాలు గాలులకు లేచిపోయి వాళ్ళ పరిస్థితి వర్ణాతీతం అన్నారు. అదేవిధంగా సంవత్సరం మే 14 .2025 న గో గుపల్లి అనే గ్రామంలో పక్కనే ఉన్న వాగులో ధాన్యం ఎండబెట్టుకుంటే అనుకోకుండా హఠాత్తుగా వర్షం పడడంతో49 మంది రైతుల ధాన్యం వాగులో కొట్టుకుపోయయని ఇదే టైంలో రాష్ట్రవ్యాప్తంగా కూడా నష్టం జరిగితే ప్రభుత్వం రాష్ట్ర మంత్రివర్గం 2025 మే 28న సమావేశమయ్యి నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర వ్యాప్తంగా 51 కోట్ల 50 లక్షలు. ములుగు జిల్లాలో ఐదు కోట్ల 73 లక్షలు వెంటనే మంజూరు చేసి సంవత్సరం గడిచిన రైతుల ఖాతాల్లో ఒక చిల్లిగవ్వ పడలేదంటే దీన్ని ఏమంటారు అని దావూద్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఇలాంటి నష్టపరిహారం చెల్లించకపోవడంతో ప్రైవేట్ వ్యాపారం రైతులు ఆశ్రయిస్తున్నారని ఇదే సందర్భంగా ప్రభుత్వం తడిసిన ధాన్యం పేరుతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మిల్లర్లు ఒప్పుకోవడం లేదని ఐదు కేజీల నుండి 15 కేజీల వరకు కోతలు విధిస్తున్నారని ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు నిర్వహించాలని కూడా అన్నారు. నష్టపరిహారం చెల్లించాలని ఎన్ని పోరాటాలు చేసిన రైతుల ఖాతాల్లో డబ్బులు పడకపోవడంతో రైతులు ప్రభుత్వంపై నిరసన జ్వాలలు వెళ్లిబుచ్చుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం నిన్న.

మొన్న కురిసిన వర్షాలకు నష్టాన్ని అంచనా వేసి గత సంవత్సరం డబ్బుల్ని ఈ సంవత్సరం నష్టాన్ని రైతులకు చెల్లించి పరువు కాపాడుకోవాలని లేని పక్షంలో రైతుల్ని సమీకరించి పోరాటాలు తీవ్రతరం చేస్తామని దావూద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్య క్రమంలో టిఎ ల్ రవి. తోలెం కృష్ణయ్య. ఎండి యాకూబ్. రెడ్డి వెంకటరెడ్డి. యానాల నర్సిరెడ్డి. ఈసం నారా యణ. పెంచికల లక్ష్మీనారాయణ. ఈసం రమే ష్. బత్తుల యాదగిరిలు పాల్గొన్నారు.

# నిర్మానుష్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్టీసీ బస్టాండ్ ఆర్టీసీ సమ్మె 2019.33 మంది కార్మికుల మృతి బాధ్యతపై మళ్లీ చర్చ ప్రభుత్వ కఠిన వైఖరి ప్రతిపక్షాల తీవ్ర విమర్శలు 2026లోనూ సమస్యల ప్రతిధ్వని



**ఏటూరు నాగారం :** తెలంగాణ లో 2019 అక్టోబర్ 21న ప్రారంభమైన ఆర్టీసీ సమ్మె రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఉద్యోగ భద్రత, జీతాల పెంపు, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న ప్రధాన డిమాండ్లతో కార్మికులు సమ్మె బాట పట్టారు. సమ్మెతీ వ్రత పెరుగుతూ రవాణా వ్యవస్థపై ప్రభావం చూపింది.సమ్మె కొనసాగిన రోజులలో మొత్తం 33 మంది ఆర్టీసీ కార్మికులు మృతి చెందిన ఘ టనలు నమోదయ్యాయి. వీరిలో కొందరు ఆత్మహత్యలకు పాల్పడగా, మరికొందరు గుండెపోటు, మానసిక ఒత్తిడి కారణంగా మరణించినట్లు సమాచారం. ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఎక్కువ ఘటనలు చోటుచేసుకున్నాయి.

**ప్రభుత్వం వైఖరి**

అప్పటి ప్రభుత్వం సమ్మెను అక్రమంగా పేర్కొంటూ, ఉద్యోగులను విధుల్లో చేరాలని ఆదేశాలు జారీ చేసింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న డిమాండ్‌ను తిరస్కరించింది. మరణాలు సమ్మె కారణంగా కావని అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రజా రవాణా అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రతిపక్షాల విమర్శలు ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వం వైఖరిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించాయి. కార్మికుల సమస్యలను పరిష్కరించడలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించాయి. సమ్మెను అణచి వేయడానికి ఒత్తిడి తీసుకువచ్చిందని విమర్శించాయి. మరణించిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశాయి.

**ప్రస్తుత పరిస్థితి (2026 ప్రతిధ్వని**

2026 ఏప్రిల్ నెలలో కూడా ఆర్టీసీ సమస్యలు మళ్లీ చర్చకు వస్తుండటం గమనార్హం. ఉద్యోగుల డిమాండ్లు పూర్తిగా పరిష్కారం కాలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం చర్చల ద్వారా పరిష్కారం చూపించాలని యత్నిస్తుండగా, ప్రతిపక్షాలు హామీల అమలు పై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.2019 ఆర్టీసీ సమ్మె తెలంగాణలో ఒక కీలక ఘట్టంగా నిలిచింది. 33 మంది కార్మికుల మృతి ఇప్పటికీ బాధాకర అంశంగానే ఉంది. ఈ ఘటనలపై బాధ్యత ఎవరికి అనే ప్రశ్నకు స్పష్టత లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.నర్సంపేట కి చెందిన ఆర్ టి సి. డ్రైవర్ శంకర్ గౌడ్ పెట్రోల్ పోసుకొని ఆత్మహుతి కి పాల్పడగా 80% కాలిపోవడంతో హైదరాబాద్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందడం జరిగింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపక్షాలు ప్రజాసంఘాలు ఆర్టీసీ కార్మికులు.ఆందోళన బాట పట్టారు. సమ్మెలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి కానీ ప్రాణం పోతే తిరిగి రాదు. మరల ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా వెంటనే ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి. వారి న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని. బాధ్యత శంకర్ గౌడ్ కుటుంబానికి ఎక్స్గ్రేషియా ప్రకటించి వారి కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆర్టీసీ బస్సులు బందు పాటించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రవేట్ వాహనాల్లో అధిక చార్జీలు చెల్లించి ప్రయాణం చేయాల్సిన పరిస్థితి మొదలైంది.

# ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ అంత్యక్రియలు పూర్తి..!




ఆర్టీసీ సమ్మె రెండో రోజు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి కన్నుమూసిన కోల శంకర్ గౌడ్ (Shankar Goud) అంత్యక్రియలు పూర్తయ్యాయి. అడుగడుగునా పోలీసుల నిర్బంధం కొనసాగగా ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తతల నడుమ శంకర్ గౌడ్‌కు కుటుంబసభ్యులు, ఆర్టీసీ ఉద్యోగులు కన్నీటి నివాళి అర్పించారు. ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్ల సాధనకు, కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం తీసుకు వచ్చేందుకు ప్రాణాలు అర్పించిన ఆయనకు వీడ్కోలు పలికేందుకు జనం భారీగా తరలివచ్చారు. శంకర్ గౌడ్ అమర్‌రహే నినాదాలతో.. కళాకారుల ఆటపాటలతో అంతిమయాత్ర సాగింది. నర్సంపేట డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్న కోల శంకర్ గౌడ్ గురువారం సమ్మెలో పాల్గొని.. ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నా రు. ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన ఆయన్ను తొలుత నర్సంపేట ఆస్పత్రికి, ఆపై వరంగల్ లోని ఎంజీఏ ఆస్త్రత్రికి తరలించారు. 80 శాతం కాలిన గాయాలతో శంకర్ గౌడ్ పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలించాలనుకున్నారు.

కానీ, దురదృష్టవశాత్తూ ఆయన మార్గ మధ్యలోనే మరణించారు.

శుక్రవారం ఉదయం శంకర్‌గౌడ్ మృతదేహాన్ని ముత్తోజిపేటకు తీసుకొచ్చిన పోలీసులు.. కుటుంబానికి అప్పగించారు. అయితే.. ప్రభుత్వ వైఖరితోనే శంకర్ గౌడ్ ఆత్మహత్య చేసుకున్నారని ఆర్టీసీ జేఏసీ నేతలు ఆయన మృతదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లాలని భావించారు. బీజేపీ ఎంపీ బండి సంజయ్, ఆర్టీసీ నాయకుల ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దాంతో, ముత్తోజి పేటలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పా డ్డాయి. చివర కు ఆర్టీసీ జేఏసీ నేతలతో పోలీసులు మంతనాలు జరిపి.. అంత్యక్రియలు పూర్తి చేశారు.

# నైపుణ్యాభివృద్ధితో యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు

**– ప్రభుత్వ పథకాలతో స్వయం ఉపాధి సాధించి ఆర్థిక స్వావలంబన సాధించాలి జిల్లా కలెక్టర్ అంకిత్**



కొత్తగూడెం :ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ వారం కార్యక్రమాలలో భాగంగా పాల్వంచలో శుక్రవారం నవ ఒకేషనల్ లో నైపుణ్యాభివృద్ధి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళలు, పురుషులతో కలెక్టర్ ప్రత్యక్షంగా మట్లాడి వారికి అందుతున్న శిక్షణ నాణ్యత, శిక్షణ కాలవ్యవధి, శిక్షణ అనంతర ఉపాధి అవకాశాలు, ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలు, ఆదాయ సాధన అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు. శిక్షణార్థుల అభిప్రాయాలను తెలుసుకుని, శిక్షణను మరింత ఫలప్రదంగా నిర్వహించేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా 2010లో స్థాపించబడిన నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్ ద్వారా పరిసర ప్రాంతాల పేద యువతకు వెల్డింగ్, ఎలక్ట్రికల్, ఫిట్టర్, సోలార్ టెక్నీషియన్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో నాణ్యమైన ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఇప్పటివరకు 2200 మందికి స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అందించగా, ప్రస్తుత సంవత్సరంలో 80 మందికి శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు.

శిక్షణ పొందిన అభ్యర్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలతో పాటు ప్రైవేటు సంస్థల్లో, అలాగే విదేశాల్లో కూడా ఉపాధి పొందడం గర్వకారణమని కలెక్టర్ అన్నారు . కొంతమంది స్వయం ఉపాధి ద్వారా తమ జీవనోపాధిని స్థిరపరచుకోవడం ప్రోత్సాహకరమని అన్నారు.అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ,ప్రస్తుత కాలంలో వృత్తి విద్య కు ఉన్న ప్రాధాన్యతను యువత సరిగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంప్రదాయ విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు కలిగి ఉంటేనే ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని తెలిపారు. కేవలం డిగ్రీలు పొందడం సరిపోదని, ఉద్యోగ రంగం అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ స్కిల్స్‌ను అభ్యసించడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు.

ప్రస్తుతం పరిశ్రమలు, సర్వీస్ రంగాలు నైపుణ్యంతో కూడిన సిబ్బందిని కోరుకుంటున్నాయని, వెల్డింగ్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫిట్టింగ్, సోలార్ టెక్నాలజీ, మెషిన్ ఆపరేషన్, డిజిటల్ సర్వీసులు వంటి రంగాల్లో శిక్షణ పొందిన వారికి మంచి డిమాండ్ ఉందన్నారు. ఈ కోర్సులు తక్కువ కాలంలో నేర్చుకునే వీలుతో పాటు త్వరగా ఉపాధి పొందే అవకాశం కల్పిస్తాయని తెలిపారు.వృత్తి విద్య కేవలం ఉద్యోగాలకు మాత్రమే పరిమితం కాకుండా స్వయం ఉపాధికి కూడా బలమైన మార్గం చూపుతుందని అన్నారు. శిక్షణ పొందిన యువత చిన్న స్థాయిలో యూనిట్లు ప్రారంభించి క్రమంగా వ్యాపారాలను విస్తరించుకోవచ్చని, దీనివల్ల ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని ప్రపంచ స్థాయిలో జపాన్, రష్యా వంటి దేశాలు వృత్తి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పారిశ్రామిక అభివృద్ధి సాధిస్తున్నాయని, అదే విధంగా మన దేశంలో కూడా నైపుణ్యాభివృద్ధి ద్వారా ఆర్థిక పురోగతిని సాధించవచ్చని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ పథకాలను యువత పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుని యువత స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చేతివృత్తులకు గౌరవం పెంచుకుని చిన్న స్థాయిలో ప్రారంభించిన వ్యాపారాలను క్రమంగా అభివృద్ధి చేసుకుంటే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సదుపాయాలతో ఏటీసీ కేంద్రాల ద్వారా వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్యం సాధించేలా విస్తృత కార్యక్రమాలు చేపడుతోందని, సంప్రదాయ కోర్సులతో పాటు సోలార్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ పొందడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని సూచించారు.అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేయడంతో పాటు, చేతివృత్తుల ద్వారా గత నెలలో సాధించిన ఆదాయానికి గుర్తింపుగా చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, తహసీల్దార్ ధారా ప్రసాద్, నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్ హెచ్ఆర్ శ్రీనివాసరెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి ఉపేందర్, ఏపీఎం వెంకయ్య, మహిళా సాధికారిక ప్రతినిధులు, నవ ఒకేషనల్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం నియోజకవర్గానికి 22 ధాన్యం కొనుగోలు కేంద్రాల మంజూరు

**– కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**– కేంద్రాలు సత్వరమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే**



కొత్తగూడెం : కొత్తగూడెం నియోజకవర్గానికి రికార్డు స్థాయిలో 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంజూరయ్యాయని, ఇది నియోజకవర్గ రైతాంగానికి ఎంతో శుభపరిణామమని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల మంజూరుపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ..గత ప్రభుత్వాల హయాంలో మండలానికి కేవలం ఒకటి, రెండు కేంద్రాలు మాత్రమే ఉండేవని, కానీ తమ ప్రత్యేక కృషితో ఈసారి ఏకంగా 22 కేంద్రాలను మంజూరు చేయించడం జరిగిందని, సుజాతనగర్ మండలానికి 4 కేంద్రాలు, చుంచుపల్లి మండలానికి 4 కేంద్రాలు, లక్ష్మీదేవిపల్లి మండలానికి 5 కేంద్రాలు, పాల్వంచ మండలానికి 9 కేంద్రాలు ఏర్పాటు కానున్నాయని వివరించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, పంటను సుదూర ప్రాంతాలకు తీసుకెళ్లే అవసరం లేకుండా గ్రామాల సమీపంలోనే కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తద్వారా రైతులకు రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా, దళారుల ప్రమేయం లేకుండా మద్దతు ధర నేరుగా వారి ఖాతాల్లోనే జమ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక సంఖ్యలో కేంద్రాలు రావడం వల్ల ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం అవుతుందని, ఎక్కడా జాప్యం జరగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నియోజకవర్గ అభివృద్ధికి, రైతుల మేలుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు, సంబంధిత అధికారులు యుద్ధప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.

# కేంద్రాలు సరే... కొనుగోళ్లు ఏవి

**– కొనుగోలు కేంద్రాలున్నా ఇబ్బందుల్లో రైతులు**

**-- సిపిఎం**

**– కేంద్రాలు ప్రారంభించినా కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతుల్లో ఆందోళన**

**– కొనుగోలు కేంద్రాలు ఉన్నా ధాన్యం కొనుగోలు ప్రారంభం కాలేదు**

**– వర్షాల భయంతో రైతులు ఆందోళనలో**

**– ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు అమ్మకాల పరిస్థితి**



సత్తుపల్లి : గ్రామానికి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం గొప్పలు చెప్పినప్పటికీ, ఆచరణలో పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ అన్నారు. సిపిఎం సత్తుపల్లి మండల కమిటీ సమావేశం శుక్రవారం రావి వీర వెంకయ్య భవనంలో బాల బుచ్చయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో వరి కోతలు ప్రారంభమై ధాన్యరాశులు పోసుకున్న రైతులకు ప్రభుత్వం నేటికీ ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి చేతులు దులుపుకుందన్నారు. దిక్కుతోచని రైతులు తమ పంటలను పట్టణాల్లోనే దళారులకు విక్రయిస్తున్నారని తెలిపారు.మండల పరిధిలోని పలు గ్రామాల్లో రైతులు పంటలు కోసి ధాన్యాన్ని రాశులుగా పోశారని పేర్కొన్నారు. ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో ఎప్పుడు వానలు కురుస్తాయోనని రైతులు బిక్కుబిక్కుమంటున్నారని చెప్పారు. గతంలో పంట కోతలు ప్రారంభమైన వెంటనే రైతులకు ధాన్యం ఆరబెట్టుకునేందుకు పట్టాలు అందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరకు ధాన్యం కొనుగోలు చేసేవారని గుర్తు చేశారు.ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ఊసే లేకపోవడంతో రైతులు తమ ధాన్యాన్ని 50 శాతం వరకు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు విక్రయించి, వారు మిల్లర్లకు తరలిస్తున్నారని అన్నారు. ఐకెపి ద్వారా కొనుగోలు చేసిన ధాన్యానికి మిల్లులు, గోదాములు ఖాళీగా లేవని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులంటే లెక్కలేదనే ధోరణి కనిపిస్తోందని విమర్శించారు.ఇప్పటికైనా అధికారులు రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, మండల కమిటీ సభ్యులు వేపులపాటి కుమారస్వామి, అయినంపూడి సనందరావు, కువ్వారపు లక్ష్మణరావు, బండి వేలాద్రి, తడికమళ్ళ రామకృష్ణ, ఎలగం కృష్ణయ్య, ఎలగం రాములు, దాట్ల రాంబాబు, బెజవాడ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు పట్టణంలో నూతన ప్రైవేట్ పాఠశాలలకు అనుమతి ఇస్తే ఊరుకునే సమస్య లేదు

**– ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉమ్మగాని హరీష్**



ఇల్లందు న్యూస్:-ఇల్లందులో ప్రైవేట్ స్కూళ్లకు అనుమతి ఇవ్వకూడదని స్థానిక ఎంఈఓ ఉమా శంకర్ కు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉమ్మగాని హరీష్, పట్టణ అధ్యక్షులు యాకేష్ శుక్రవారం వినతి పత్రాన్ని అంద జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు పట్టణ కేంద్రంలో నెంబర్ టు బస్తీలో గల పాత శాంతినికేతన్ స్కూల్లో నూతన ప్రైవేట్ స్కూల్ కి అనుమతి ఇవ్వకూడదని, ఇక్కడ దగ్గరలో ఉన్న ప్రభుత్వ యుపిఎస్ స్కూల్స్ మామిడి చెట్ల బడి, బర్లపెంట బడి రెండు ఉన్నప్పటికీ అక్కడ యుపిఎస్ పాఠశాల ఇన్చార్జి కూడా నో అబ్జెక్షన్ లెటర్ ఇవ్వడ మంటే ప్రభుత్వ పాఠశాలలో నడిపే ఉద్దేశం ప్రభుత్వానికి లేదా అని వారు ప్రశ్నించారు. ఎట్టి పరిస్థితుల్లో నెంబర్ టూ బస్తీలో నూతన ప్రైవేట్ స్కూల్ కి అనుమతిస్తే ఊరుకునే సమస్య లేదని,ప్రభుత్వ పాఠశాలలో విద్యారంగం బలపడాలి విద్యార్థుల సంఖ్య పెరగాలని అని మేము పలు కార్యక్రమాల ద్వార ప్రజల్ని అఖిలభారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) మోటివేషన్ చేస్తున్న క్రమంలో ప్రభుత్వ సంస్థలో పనిచేస్తూ ప్రభుత్వ టీచర్లుగా ఉంటూ నో అబ్జెక్షన్ లెటర్స్ ఇవ్వడం మాత్రం సమంజసం కాదన్నారు. ఈ ప్రైవేట్ స్కూల్ అనుమతి ద్వారా ఇక్కడ ఉన్నటువంటి రెండు యుపిఎస్ స్కూళ్ళు కూడా మూతపడే అవకాశం ఉందన్నారు. తల్లిదం డ్రులకు కల్లబొల్లి మాటలు చెబుతూ అడ్మిషన్స్ కోసం పర్మిషన్ లేకుండానే నూతన పాఠశాల వారు ప్రచారం చేయడం వింతగా ఉందన్నారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో కు,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని, అవసరమైతే బస్తీ వాసులను, ఇతర ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన ద్వారా పోషణ్ పక్వాడ్ అవార్డు లను అందుకున్న సూపర్వైజర్ కె. రోహిణి, అంగన్వాడి టీచర్ అక్కిరాజు శారద లు



ఇల్లందు న్యూస్:- ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన పోషన్ పక్వాడ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన చేతుల మీదుగా సూపర్వైజర్లు కే. రోహిణి, అంగనవాడి టీచర్ అక్కిరాజు శారదలు పోషణ పక్వాడ అవార్డులను పొందారు. ఈ సందర్భంగా అదన పు జిల్లా కలెక్టర్ విద్యా చచందన, శిశు సంక్షేమ జిల్లా అధికారి లెనినా లు మాట్లాడుతూ

శిశు సంక్షేమ శాఖ లోకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఏప్రిల్ 8 నుండి 22 వరకు జరిగిన పోషణ్ పక్వాడ్ ద్వారా శ్రీ మంతాలు, అక్షరాభ్యాసం, అన్న ప్రాసన కార్యక్రమాలు చేపట్టి గర్భిణీ స్త్రీలకు పిల్లలకు, పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వాలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాల పై అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ అంగన్వాడి కేంద్రాలకు ప్రభుత్వం ద్వారా వస్తున్న ఇందిరమ్మ అమృతం,గుడ్లు,పాలు,బాలమృతం వంటి గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు కిశోర బాలికలకు పౌష్టికాహారం అందిస్తూన్నామని, తల్లి పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండటం కొరకు ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. వీటి ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాలు విజయవంతమైనందుకుజిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో పోషక పక్వాడ్ అవార్డులు జిల్లా అదనపు కలెక్టర్ చందన విద్య మరియు డి డబ్ల్యూ అధికారి లెనినా చేతుల మీదుగా

ఇల్లందు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ పనిచేస్తున్న సూపర్వైజర్ కె.రోహిణి ఇల్లందు మున్సిపాలిటీ వెంగళరావు కాలనీ అంగన్వాడీ టీచర్ అక్కిరాజు శారద లకు అవార్డు గ్రహీతలు ఎన్నికై వీరు అవార్డు పత్రాలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సతీష్,జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాకేష ,ఇల్లందు శిశు సంక్షేమ శాఖ అధికారి అరుణకుమారి, టేకులపల్లి శిశు సంక్షేమ ప్రాజెక్టు అధికారి మంగతాయారు, పాల్వంచ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారి లక్ష్మీ ప్రసన్న తోపాటు జిల్లాలో ఉన్న శిశు సంక్షేమ ప్రాజెక్టు అధికారులు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ టీ సి కార్మికులను ప్రభుత్వంలో వెంటనే విలీనం చేయాలి

**– టీయూసిఐ డిమాండ్**

**– ఆర్టీసీ సమ్మెకు టి అరుణోదయ సంఘాల మద్దతు**

**– షేక్ యాకుబ్ షావలి కంపాటి పార్టీ పృథ్వి**

**బుర్ర రాఘవులు**




ఇల్లందు న్యూస్ :- ఆర్ టీ సి కార్మికులను వెంటనే ప్రభుత్వంలొ విలీనం చేసి, వారి సమస్యలు పరిష్కరించాలనీ టియుసిఐ జిల్లా కార్య దర్శి, షేక్ యాకుబ్ షావలి పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కంపాటి పృథ్వి, అరుణోదయ జిల్లా అధ్యక్షులు బుర్ర రాఘవులు, పాల్గొని మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్ టీ సి కార్మికులు గత మూడు రోజులుగా ఇల్లందు బస్ డిపో ముందు చేస్తున్న సమ్మెకు సంఘీభావంగా ప్రదర్శన నిర్వహిస్తూ డిపో ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ కార్మికుల దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతుగా మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు.

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి లోకి వచ్చిన వెంటనే ఆర్టీసీనీ ప్రభుత్వంలొ విలీనం చేస్తామన్నారు. బకాయిలను వెంటనే చెల్లిస్తామన్నారు.టి ఎస్ ఆర్ టి సి కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వసతులు, సదుపాయాలను కల్పిస్తామని,

ఆర్టీసీ బస్సులను ఆధునికరించి, విస్తరిస్తామని అధునాతనమైన సౌకర్యాలతో సర్వీసులను ప్రారంభిస్తామని ఆర్టీసీ యూనియన్లను పునరుద్ధరిస్తామని పేర్కొని అధికారంలోకొచ్చి నేటికీ మూడు సంవత్సరాలు గడుస్తున్నా స్పందించడం లేదన్నారు. కమిటీలతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. అలా కాకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకొని కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసుకోవాలని, జనాభాకు అనుగుణంగా బసుల సంఖ్య పెంచాలని, 30శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని, ఖాళీలు వెంటనే భర్తీ చేయాలనీ పలు రకాల డిమాండ్ లను వెనటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. టీయూసిఐ నిత్యం మీ వెంటే ఉంటుందని తమ డిమాండ్ లు పరిస్కారం అయ్యేంత వరకు ఆర్టీసీ కార్మికులు ఐక్యంగా సమ్మె కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కునూరు వీరన్న, కోశాధికారి శ్రీరామోజీ శేషయ్య, హమాలి యూనియన్ అధ్యక్ష/కార్యదర్శులు బొల్ల సీతారాములు, శ్యామ్, ఏరియా కమిటీ నాయకులు పిల్లి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో ఇల్లందు మాజీ మున్సిపల్ పాలకవర్గ సభ్యుల గెట్ టుగెదర్






ఇల్లందు న్యూస్ :-ఇల్లందు మున్సిపల్ పాలకవర్గం 2014--2019 కాలానికి చెందిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో శుక్రవారం మీడా రంలో నిర్వహించిన గెట్ టుగెదర్ కార్యక్రమం అంగరంగ వైభవంగా, ఆత్మీయ వాతావరణంలో మేడారం సమ్మక్క సారక్క సన్నిధిలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆనాటి ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ మడత రమ వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణ అభివృద్ధికి దాదాపు 120 కోట్ల నిధులు మంజూరై చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను సభ్యులు గుర్తుచేసుకున్నారు. ఆ కాలంలో చేపట్టిన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాలు, ఇతర మౌలిక వసతుల పనులు నేటికీ ప్రజలకు ఉపయోగపడుతున్నాయని పేర్కొంటూ అప్పటి పాలకవర్గం సమిష్టి కృషిని స్మరించుకున్నారు.కలిసి పనిచేసిన రోజుల్లో ఎదుర్కొన్న అనుభవాలు, అభివృద్ధి పనుల అమలు సమయంలో ఎదురైన సవాళ్లు, ప్రజల సహకారం వంటి అంశాలను పరస్పరం చర్చించుకుంటూ సభ్యులు పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆ కాలంలో ప్రజల విశ్వాసంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు పట్టణ రూపురేఖలను మార్చాయని, ఆ జ్ఞాపకాలు ఇప్పటికీ స్ఫూర్తినిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సభ్యుల మధ్య ఉన్న స్నేహభావం, అనుబంధం మరింత బలపడింది.ఈ సందర్భంగా

ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న ప్రస్తుత ఇల్లందు 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ తో పాటు మిగతా మాజీ కౌన్సిలర్ల ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి కౌన్సిలర్ బృందం మొత్తం పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. సభ్యులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిం చుకుంటూ భవిష్యత్తులో కూడా ఇలాంటి గెట్ టుగెదర్ కార్యక్రమాలు తరచూ నిర్వహించుకోవాలని నిర్ణయిం చుకున్నారు. కార్యక్రమం మొత్తం స్నేహపూర్వక, ఆనందభరిత వాతావరణంలో సాగి పాల్గొన్న ప్రతి ఒక్కరికీ చిరస్మరణీయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాసరావు, శంకర్ పల్లి కమీషనర్ అంజన్ కుమార్, మాజీ కౌన్సిలర్లు రవి నాయక్, పర్రె స్వర్ణలత, బాధావత్ సరోజ, తులసిరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



# ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చిన సన్ రైజర్స్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సగం దశను పూర్తి చేసుకుంది. రెండో దశ మ్యాచ్‌లు ఆరంభం కానున్నాయి. దాంతో లీగ్ మరింత రసవత్తరంగా మారనుంది. వారం వారం గడిచే కొద్ది ప్లే ఆఫ్స్ సమీకరణాలు ఆసక్తికరంగా మారడం ఖాయం. ప్రస్తుతానికి ప్లే ఆఫ్స్ రేసు అయితే ఆసక్తికరంగా మారింది. పంజాబ్ కింగ్స్ ఆడిన 6 మ్యాచ్‌ల్లో 5 విజయాలు.. ఒక రద్దుతో 11 పాయింట్లతో లీగ్ టేబుల్లో టాప్ ప్లేస్‌లో ఉంది. ఇక రాజస్థాన్ రాయల్స్ 7 మ్యాచ్‌ల్లో 5 విజయాలు.. రెండు ఓటములతో 10 పాయింట్లతో రెండో స్థానంలో.. ఆర్సీబీ 6 మ్యాచ్‌ల్లో 4 విజయాలు.. రెండు ఓటములతో 8 పాయింట్లతో మూడో స్థానంలో.. సన్ రైజర్స్ హైదరాబాద్ 7 మ్యాచ్‌ల్లో 4 విజయాలు.. 3 ఓటములతో 8 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నాయి. అయితే ఈ నాలుగు జట్లే ప్లే ఆఫ్స్‌కు చేరతాయనే గ్యారెంటీ లేదు. ప్రస్తుతానికి 10 జట్లకు కూడా ప్లే ఆఫ్స్ అవకాశాలు ఉన్నాయి. అయితే కేకేఆర్, లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ జట్లు ప్లే ఆఫ్స్ చేరాలంటే మిగిలిన 7 మ్యాచ్‌ల్లో కనీసం 6 గెలవాలి. ప్రస్తుతానికి ఈ మూడు జట్లు ప్లే ఆఫ్స్ చేరడం చాలా కష్టం. ఇక పంజాబ్ కింగ్స్ మిగిలి ఉన్న 8 మ్యాచ్‌ల్లో 3 మ్యాచ్‌ల్లో గెలిచినా ప్లే ఆఫ్స్ చేరుతుంది.ఇక సన్ రైజర్స్ హైదరాబాద్ విషయానికి వస్తే ప్లే ఆఫ్స్ ఊరిస్తోంది. ఆరంభంలో ఓటములతో సీజన్‌ను ఆరంభించినా.. హ్యాట్రిక్ విజయాలతో ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది.సన్ రైజర్స్ హైదరాబాద్ ప్రస్తుతానికి 7 మ్యాచ్‌ల్లో 4 విజయాలు.. 3 పరాజయాలతో 8 పాయింట్లతో లీగ్ టేబుల్లో 4వ స్థానంలో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్‌లతో ప్లే ఆఫ్స్‌కు గట్టి పోటీ ఉంది. పంజాబ్ కింగ్స్, రాజస్తాన్ రాయల్స్, ఆర్సీబీ జట్లు టాప్3లో వెళ్లినా.. నాలుగో స్థానం కోసం సన్ రైజర్స్, చెన్నై, గుజరాత్, ఢిల్లీ జట్ల మధ్య గట్టి పోటీ అయితే ఉంది. ఇతర జట్లపై ఆధారపడకుండా నేరుగా ప్లే ఆఫ్స్ చేరాలంటే సన్ రైజర్స్ హైదరాబాద్ కనీసం 16 పాయింట్లు సాధించాల్సి ఉంటుంది. అంటే మరో 8 పాయింట్లు కావాలి. అంటే నాలుగు విజయాలు. మిగిలి ఉన్న 7 మ్యాచ్‌ల్లో కనీసం 4 మ్యాచ్‌ల్లో నెగ్గితేనే ప్లే ఆఫ్స్‌కు చేరుతుంది. 5 లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల్లో గెలిస్తే టాప్ 2లో నిలుస్తుంది.అలా కాకుండా 7 మ్యాచ్‌ల్లో మూడింటిలో నెగ్గితే మాత్రం అప్పుడు ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. 14 పాయింట్లతో ప్లే ఆఫ్స్ చేరాలంటే టాప్ 2లో నిలిచిన జట్లు డామినేషన్ చూపించాలి. అదే సమయంలో సన్ రైజర్స్ హైదరాబాద్ నెట్ రన్ రేట్ కూడా బాగుండాలి. కానీ, ఇది చాలా కష్టం. సన్ రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ చేరాలంటే 4 మ్యాచ్‌ల్లో తప్పక గెలవాలి. ఇక సన్ రైజర్స్ హైదరాబాద్ తన తదుపరి మ్యాచ్‌ల్లో రాజస్థాన్ రాయల్స్ (ఏప్రిల్ 26న), ముంబై ఇండియన్స్ (ఏప్రిల్ 29న), కేకేఆర్ (మే 3న), పంజాబ్ కింగ్స్ (మే 6న), గుజరాత్ టైటాన్స్ (మే 12న), చెన్నై సూపర్ కింగ్స్ (మే 18న), ఆర్సీబీ (మే 22న) ఆడనుంది. కేకేఆర్, పంజాబ్ కింగ్స్, ఆర్సీబీలతో జరిగే మ్యాచ్‌లను ఉప్పల్ వేదికగా ఆడనుంది.

# కమలం గూటికి మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్!



ఆమ్ ఆద్మీ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీలు సామూహికంగా పార్టీని వీడుతుండటం రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్, రాఘవ్ చద్దాతో సహా మొత్తం ఏడుగురు ఎంపీలు బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నారు. ఈ పరిణామంతో దేశ రాజధాని రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.ఆమ్ ఆద్మీ పార్టీకి రాజ్యసభలో ఉన్న 10 మంది ఎంపీలలో ఏడుగురు ఇప్పుడు బీజేపీ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధమయ్యారు. రాఘవ్ చద్దా నేతృత్వంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. రాఘవ్ చద్దా, సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్ ఇప్పటికే బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య నేతలను కలిసి సభ్యత్వం తీసుకోగా.. హర్భజన్ సింగ్ సహా మిగిలిన నలుగురు ఎంపీలు త్వరలోనే కాషాయ కండువా కప్పుకోనున్నారు.గత కొంతకాలంగా ఆమ్ ఆద్మీ పార్టీ అగ్ర నాయకత్వంతో రాఘవ్ చద్దాకు విభేదాలు నడుస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజాగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆప్ ఎంపీలైన సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్, హర్భజన్ సింగ్, రాజేంద్ర గుప్తా, స్వాతి మలివాల్, విక్రమ్‌జీత్ సాహ్నీ అందరూ తమ దారిని మార్చుకున్నట్లు స్పష్టం చేశారు. పార్టీలో అంతర్గత పరిస్థితులు సరిగ్గా లేకపోవడమే ఈ నిర్ణయానికి కారణమని తెలుస్తోంది.భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ 2022 మార్చిలో ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. అప్పట్లో పంజాబ్ నుంచి ఆ పార్టీ హర్భజన్ సింగ్‌ను రాజ్యసభకు పంపింది. అయితే గత కొంతకాలంగా హర్భజన్ సింగ్ రాజకీయ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ.. ప్రస్తుతం ఐపీఎల్ 2026లో వ్యాఖ్యాతగా బిజీగా ఉన్నారు. పార్టీ మార్పుపై ఆయన సోషల్ మీడియాలో ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ.. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ స్పందిస్తూ.. భజ్జీ తన ఫోన్ కాల్స్‌కు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీ బలం గణనీయంగా పడిపోనుంది. 10 మంది సభ్యుల నుంచి కేవలం ముగ్గురు సభ్యులకు ఆ పార్టీ పరిమితం కానుంది. మరోవైపు దేశవ్యాప్తంగా విస్తరించాలని చూస్తున్న ఆప్‌కు ఇది కోలుకోలేని దెబ్బ అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఏడుగురు ఎంపీల రాకతో ఎగువ సభలో బీజేపీ బలం మరింత పెరగనుంది.

# చెన్నైకి శాపంగా మారిన రుతురాజ్ గైక్వాడ్



చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ముంబై ఇండియన్స్‌ను 103 పరుగుల భారీ తేడాతో చిత్తు చేసింది. జట్టు మొత్తం సమష్టిగా రాణించినా, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మాత్రం కేవలం 14 బంతుల్లో 22 పరుగులు చేసి వెనుదిరిగాడు. అల్లా గజన్‌ఫర్ బౌలింగ్‌లో తిలక్ వర్మకు క్యాచ్ ఇచ్చి అవుట్ కావడంతో, ఒక స్టార్ ఓపెనర్‌గా ఆయన బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడలేకపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గైక్వాడ్ వైఫల్యం జట్టు బ్యాటింగ్ ఆరంభాన్ని బలహీనపరుస్తోంది.ప్రస్తుత సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ గణాంకాలు చూస్తే ఎవరైనా విస్తుపోవాల్సిందే. ఈ ఏడాది ఆడిన 7 ఇన్నింగ్స్‌ల్లో ఆయన వరుసగా 6, 28, 7, 15, 7, 19, 22 పరుగులు మాత్రమే చేశారు. అంటే మొత్తం 7 మ్యాచ్‌ల్లో కలిపి కేవలం 104 పరుగులు మాత్రమే సాధించాడు. ఆయన సగటు కేవలం 14.86గా ఉండటం విశేషం. కనీసం ఐదు ఇన్నింగ్స్‌లు ఆడిన ఓపెనర్లలో అత్యంత తక్కువ సగటు కలిగిన ఆటగాడిగా గైక్వాడ్ అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. ఆయన స్ట్రైక్ రేట్ కూడా 120 లోపే ఉండటం గమనార్హం.ఒకవైపు గైక్వాడ్ ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడుతుంటే, అదే జట్టులో సంజూ శామ్సన్ పరుగుల విధ్వంసం సృష్టిస్తున్నాడు. శామ్సన్ ఇప్పటివరకు ఆడిన 7 మ్యాచ్‌ల్లో 58.60 సగటుతో ఏకంగా 293 పరుగులు చేశాడు. ఇందులో రెండు మెరుపు శతకాలు కూడా ఉండటం విశేషం. శామ్సన్ అద్భుతమైన ఫామ్‌లో ఉండటంతో, వచ్చే సీజన్ నాటికి చెన్నై జట్టు నాయకత్వ బాధ్యతలను ఆయనకు అప్పగించే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నాడు. 31 ఏళ్ల శామ్సన్ నాయకత్వ లక్షణాలు కూడా గైక్వాడ్ స్థానానికి ఎసరు పెట్టేలా ఉన్నాయి.రుతురాజ్ గైక్వాడ్ గతంలో అద్భుతమైన ప్రదర్శన చేసినప్పటికీ, ప్రస్తుత ఫామ్ ఆయన కెప్టెన్సీని ప్రశ్నార్థకం చేస్తోంది.

# తల్లి మరణించిన బాధలోనూ మ్యాచ్ ఆడిన ముకేశ్



ముంబయి ఇండియన్స్‌పై చెన్నై సూపర్ కింగ్స్ భారీ విజయం సాధించింది. వాంఖడే వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో 103 పరుగుల తేడాతో సీఎస్కే నెగ్గింది. అయితే ఈ మ్యాచ్‌లో సెంచరీ బాదిన సంజు శాంసన్‌తోపాటు బౌలర్ ముకేశ్ చౌదరి డెడికేషన్ పట్ల ప్రశంసలు కురుస్తున్నాయి. తన తల్లి మరణించిన రెండు రోజులకే బరిలోకి దిగడంపై ముకేశ్‌ను విశ్లేషకులు మెచ్చుకుంటున్నారు. దీంతో మ్యాచ్‌లో ముకేశ్ స్పెషల్ అట్రాక్షన్‌గా మారాడు.ఈ మంగళవారం ముకేశ్ చౌదరి తల్లి దీర్ఘకాలిక అనారోగ్యంతో కన్నుమూశారు. ఆ సమయంలో అతడు హైదరాబాద్‌లో సన్‌రైజర్స్‌తో మ్యాచ్ ఆడుతున్నాడు. ఈ వార్త అందగానే ముకేశ్ మ్యాచ్ అనంతరం హుటాహుటిన తన సొంత గ్రామం రాజస్థాన్‌లోని భిల్వారాకు వెళ్లాడు. అక్కడ బుధవారం తల్లి అంత్యక్రియల కార్యక్రమాలు పూర్తి చేసుకొని అదే రోజు ముంబయితో మ్యాచ్‌కు ముందు చెన్నై జట్టుతో కలిశాడు. తల్లి మరణించిన బాధలోనూ జట్టు అవసరాల కోసం వెంటనే బరిలోకి దిగడం అందర్నీ కలచివేసింది.ముకేశ్‌కు ముంబయితో మ్యాచ్‌లో తుదిజట్టులో చోటు దక్కింది. ఇక దుఃఖంలో ఉన్న ముకేశ్ చౌదరి ఆ ప్రభావాన్ని తన ఆటపై పడనివ్వలేదు. తొలుత బ్యాటింగ్‌లో 7 పరుగులు చేశాడు. అనంతరం బౌలింగ్‌లో సత్తా చాటాడు. తన తొలి ఓవర్ ఐదో బంతికే ప్రమాదకరమైన క్వింటన్ డికాక్ వికెట్ పడగొట్టాడు. ఈ వికెట్ తీసినప్పుడు ముకేశ్ ఎలాంటి సంబరాలు చేసుకోలేదు. ఆ సమయంలో అతడు కాస్త ఎమోషనల్ అయ్యాడు. నిశ్శబ్దంగా మైదానంలోనే నిలబడ్డాడు. ఆకాశం వైపునకు వేలు చూపిస్తూ 'అమ్మా, ఇది నీ కోసమే' అన్నట్లుగా ఈ వికెట్‌ను తన తల్లికి అంకితం ఇచ్చాడు. మ్యాచ్ అనంతరం చెన్నై కెప్టెన్ రుతురాజ్ వ్యాఖ్యలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ విజయం ముకేశ్‌కు అంకితం ఇస్తున్నట్లు చెప్పాడు. అటు సీఎస్కే ప్లేయర్లు కూడా ముకేశ్ తల్లికి నివాళిగా ఈ మ్యాచ్‌లో నల్ల ఆర్మ్ బ్యాండ్‌లు ధరించి బరిలోకి దిగారు. మాజీ క్రికెటర్ అశ్విన్ దీనిపై స్పందించాడు. తల్లి లేని లోటు ఎప్పటికీ మనకు తెలుస్తుందని, తల్లిదండ్రుల ప్రేమను ఈ ప్రపంచంలో మరెవరూ భర్తీ చేయలేరని అన్నాడు. తన ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశాడు. 'ముకేశ్ తన తల్లిని కోల్పోయాడు. ఆ దుఃఖం నుంచి కోలుకోవడానికి అతనికి కొంత సమయం కావాలి. అయితే ఇలాంటివి జరిగిన తర్వాత కొన్ని రోజులు ఇంట్లోనే ఉండాలని కొందరు అంటారు. మరికొందరు బయటకు వెళ్లి ఆడాలని చెబుతారు. జనాలు ఎప్పుడూ ఏదో ఒకటి అంటూనే ఉంటారు' 'మన సమాజం ఏ స్థాయికి దిగజారిందో నాకు అర్థం కావడం లేదు. అయితే ఇవన్నీ ఉన్నప్పటికీ, అతను మ్యాచ్ ఆడాలని నిర్ణయించుకున్నాడు. ఈ పరిస్థితుల్లో అతడు మ్యాచ్ ఆడాలనే తన తండ్రి, బంధువులు కోరుకుని ఉంటారని నేను కచ్చితంగా చెప్పగలను. ఎందుకంటే అవకాశాలు మళ్లీ ఎప్పుడు వస్తాయో ఎవరికీ తెలియదు. ఈ రోజు అతను ఆడిన తీరు, బౌలింగ్ చేసిన విధానం, అతడు చూపించిన స్ఫూర్తిని ప్రశంసిస్తున్నా. నాలుగు ఓవర్లలో 30 పరుగులిచ్చి ఒక వికెట్ పడగొట్టాడు' 'అయితే నిజంగా ముకేశ్ ఈ మ్యాచ్‌లో మరిన్ని వికెట్లు తీయాలని నేను దేవుడిని ప్రార్థించాను. మనం ఏ వయసులో ఉన్నా అమ్మ అమ్మనే. ఆమె లేని లోటు ఎప్పటికీ మనకు తెలుస్తుంది. తల్లిదండ్రుల ప్రేమను ఈ ప్రపంచంలో మరెవరూ భర్తీ చేయలేరు' అని అశ్విని అన్నాడు.

# రిటైర్మెంట్‌తో షాకిచ్చిన సమిత్ పటేల్



ఇంగ్లాండ్ వెటరన్ క్రికెటర్ సమిత్ పటేల్ తన సుదీర్ఘమైన కౌంటీ క్రికెట్ ప్రయాణానికి వీడ్కోలు పలికాడు. గోవాలో జరిగిన వరల్డ్ లెజెండ్స్ ప్రో టీ20 లీగ్‌లో పాల్గొనడమే ఆయన కెరీర్‌కు శాపంగా మారింది. ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) నిబంధనల ప్రకారం, అనుమతి లేని లీగ్‌లలో ఆడే ఆటగాళ్లు ఏడాది పాటు ఇంగ్లీష్ దేశీయ క్రికెట్‌కు అనర్హులు. ఈ నిబంధన కారణంగా సమిత్ పటేల్‌పై 12 నెలల నిషేధం విధించడంతో, ఆయన ఇక ఆడే అవకాశం లేక రిటైర్మెంట్ ప్రకటించక తప్పలేదు. సమిత్ పటేల్ 2008 నుంచి 2015 మధ్య కాలంలో ఇంగ్లాండ్ తరపున 60 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. అంతర్జాతీయ స్థాయిలో కంటే కౌంటీ క్రికెట్‌లో ఆయన ఒక దిగ్గజంగా ఎదిగాడు. నాటింగ్‌హామ్‌షైర్ క్లబ్ తరపున దాదాపు 22 ఏళ్ల పాటు సేవలందించాడు. తన కెరీర్‌లో అన్ని ఫార్మాట్లు కలిపి 25,000 పైగా పరుగులు సాధించడమే కాకుండా, 800 పైగా వికెట్లు తీసి అత్యుత్తమ ఆల్ రౌండర్‌గా నిలిచాడు. ది హండ్రెడ్ వంటి ప్రతిష్టాత్మక లీగ్‌లలో కూడా ఆయన తన ముద్ర వేశాడు.తన రిటైర్మెంట్ గురించి సమిత్ పటేల్ మాట్లాడుతూ, లీగ్‌లో ఆడితే ఎదురయ్యే పరిణామాల గురించి స్పష్టత ఉంటే తాను ఆ నిర్ణయం తీసుకునేవాడిని కాదని పేర్కొన్నాడు. వచ్చే సీజన్ కోసం కొన్ని కౌంటీ జట్లతో చర్చలు జరుగుతున్నాయని, కానీ ఈ నిషేధం తన అవకాశాలను దెబ్బతీసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. అయితే, కేవలం ఇంగ్లాండ్ దేశీయ క్రికెట్‌కు మాత్రమే స్వస్తి పలుకుతున్నానని, ప్రపంచవ్యాప్తంగా జరిగే ఇతర ఫ్రాంచైజీ లీగ్‌లలో ఆటగాడిగా కొనసాగుతానని ఆయన స్పష్టం చేశాడు.సమిత్ పటేల్ వీడ్కోలు సందర్భంగా నాటింగ్‌హామ్‌షైర్ క్లబ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించింది. క్లబ్ డైరెక్టర్ మిక్ నెవెల్ మాట్లాడుతూ, పటేల్ కేవలం ఒక ఆటగాడు మాత్రమే కాదని, క్లబ్ చరిత్రలో ఒక చెరగని ముద్ర వేసిన యోధుడని కొనియాడాడు.

# కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అందుబాటులోకి..

సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులకు శుభవార్త. ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్‌తో కీలక పోరుకు ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అందుబాటులోకి రావడం నిజంగా గుడ్ న్యూసే. రేపు(ఏప్రిల్ 25) రాజస్థాన్ రాయల్స్ జట్టుతో జరగబోయే మ్యాచ్ లో తాను బరిలోకి దిగుతున్నానని స్వయంగా ప్యాట్ కమిన్స్ ప్రకటించడం గమనార్హం. ఈ మేరకు కమిన్ ఇన్ స్టాలో పోస్ట్ పెట్టాడు.కమిన్స్ తన ఇన్ స్టాలో పూర్తిస్థాయిలో బౌలింగ్ చేస్తూ కనిపించిన చిత్రాలను పంచుకుంటూ, "చాలా కాలం తర్వాత వస్తున్నాను, రేపు మళ్లీ మైదానంలోకి దిగడానికి ఆతృతగా ఉన్నాను," అని రాశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ కూడా 'వస్తున్నాడు' అంటూ ఎక్స్ వేదికగా కమిన్స్ ఫోటోను షేర్ చేసింది. ఈ సీజన్‌లో తొలి ఏడు మ్యాచ్‌లకు దూరమయ్యాక అతని ఈ ఉత్సాహం స్పష్టమైంది. అతని జట్టు సహచరుడు ట్రావిస్ హెడ్ "ఈ ఏఐ చిత్రాలు రోజురోజుకూ మెరుగుపడుతున్నాయి" అని సరదాగా వ్యాఖ్యానించాడు.కమిన్స్ లేకపోవడంతో ఇషాన్ కిషన్ సన్‌రైజర్స్‌కు ఐపీఎల్ కెప్టెన్‌గా నాయకత్వం వహించాడు. కాగా, గతేడాది జులై నుంచి వెన్ను గాయంతో బాధపడుతున్న ఈ ఆస్ట్రేలియా ఆటగాడు టీ20 ప్రపంచ కప్‌కు దూరమయ్యాడు. ఆ తర్వాత డిసెంబర్‌లో ఒకే యాషెస్ టెస్టులో మాత్రమే కనిపించాడు. ప్యాట్ కమిన్స్ పేస్ బౌలింగ్, నాయకత్వ సామర్థ్యాలకు ఉన్న ప్రాముఖ్యత దృష్ట్యా, ఈ సుదీర్ఘ విరామం జాతీయ జట్టుకూ, ఫ్రాంచైజీకి ఆందోళన కలిగించింది. మార్చి 27న జట్టుతో చేరినప్పటికీ.. ఏప్రిల్ 4న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో మ్యాచ్ తర్వాత చివరి వైద్య పరీక్షల కోసం స్వదేశం వెళ్ళాడు. ఆస్ట్రేలియాలో ఫిట్‌నెస్ పరీక్షను పూర్తి చేసుకుని, ఇప్పుడు సన్‌రైజర్స్ తరపున తిరిగి రంగప్రవేశం చేస్తున్నాడు.సన్‌రైజర్స్ ప్రారంభంలో మొదటి 4 మ్యాచ్‌లలో మూడు ఓడిపోయి.. అనంతరం వరుసగా 3 విజయాలతో పుంజుకున్నారు. అంటే 7 మ్యాచ్ లలో 4 గెలిచి 8 పాయింట్లు, ం0.820 నెట్ రన్ రేట్‌తో పాయింట్ల పట్టికలో టాప్ ఫోర్‌లోకి దూసుకెళ్లారు.ఢిల్లీ క్యాపిటల్స్‌పై సాధించిన 47 పరుగుల తేడాతో విజయం తర్వాత సన్‌రైజర్స్ ఈ మ్యాచ్‌లోకి వస్తోంది. ఆ మ్యాచ్‌లో హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో అభిషేక్ శర్మ అజేయంగా 135 పరుగులు చేసి అద్భుత ప్రదర్శన కనబరిచాడు. ఈ విజయ ఉత్సాహంలో వారు రియాన్ పరాగ్ నాయకత్వంలోని రాజస్థాన్ రాయల్స్‌ను ఎదుర్కోనున్నారు.



# అభిమానులతో సచిన్ బర్త్ డే సెలబ్రేషన్స్

భారత క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్ శుక్రవారం (ఏప్రిల్ 24) 53వ పుట్టినరోజు జరుపుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో ముంబయిలోని ఆయన నివాసం వద్దకు పెద్ద ఎత్తున అభిమానులు చేరుకున్నారు. సచిన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమానుల సమక్షంలో సచిన్ సచిన్ కేక్ కట్ చేశాడు. ఈ వేడుకలో ఆయన సతీమణి అంజలి కూడా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో సచిన్ వీరాభిమాని సుదీర్ కూడా హాజరయ్యారు. మరోవైపు, సోషల్ మీడియాలో సచిన్‌కు బర్త్ విషెస్ వెల్లువెత్తాయి. ప్రముఖులు, సెలబ్రిటీలు, ప్రస్తుత, మాజీ క్రికెటర్లు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.సచిన్ కుమారుడు అర్జున్ తెందుల్కర్ తన తండ్రికి శుభాకాంక్షలు చెప్పాడు. అయితే ప్రస్తుతం అర్జున్ ఐపీఎల్ ఆడుతున్నాడు. అతడు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్టుతో ఉన్నాడు. దీంతో తండ్రిని స్వయంగా కలువలేకపోయాడు. అందుకే ఆన్‌లైన్‌లోనే తండ్రికి శుభాకాంక్షలు చెప్పాడు. ఈ వీడియోను లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తమ ఎక్స్ అకౌంట్‌లో షేర్ చేసింది.

# టేకాఫ్ కాదు... టేకోవరే

## 'గాయపడ్డ సింహం' చిత్రంపై మేకర్స్ ధీమా




విలక్షణ నటులు తరుణ్ భాస్కర్, జేడీ చక్రవర్తి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న కొత్త చిత్రం 'గాయపడ్డ సింహం' (జీపీఎస్) విడుదలకు సిద్ధమైంది. ఈ సినిమాను మే 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా, విడుదలకు కేవలం ఏడు రోజులు మాత్రమే మిగిలి ఉందంటూ ఒక ఆసక్తికరమైన కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది."7 రోజుల్లో.. టేకాఫ్ కాదు టేకోవర్... గుర్తుందిగా... థియేటర్లలో మాత్రమే" అనే టీజింగ్ క్యాప్షన్‌తో రిలీజ్ చేసిన ఈ పోస్టర్ సోషల్ మీడియాలో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా వస్తున్న పోస్టర్లు, ట్యాగ్‌లైన్లు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. ముఖ్యంగా, "నవ్వకండి! ఇది సీరియస్ మ్యాటర్!" అనే మరో ట్యాగ్‌లైన్ కూడా క్యూరియాసిటీని రేకెత్తిస్తోంది.కశ్యప్ శ్రీనివాస్ రచన, దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. సప్త అశ్వ, జీ స్టూడియోస్ బ్యానర్లపై కల్యాణ చక్రవర్తి మంతెన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ కుమార్ బన్సల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. విభిన్నమైన కథాంశంతో వస్తున్న ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# నితిన్ కొత్త సినిమా ఫిక్స్

## సితార బ్యానర్‌లో 'మిరాయ్' బ్యూటీతో జోడీ!





వరుస పరాజయాలతో సతమతమవుతున్న యంగ్ హీరో నితిన్, ఈసారి పక్కా కమర్షియల్ హిట్ కొట్టాలనే పట్టుదలతో ఉన్నాడు. చాలా కథలను తిరస్కరించిన తర్వాత, నితిన్ ఒక కొత్త దర్శకుడి ఫ్యామిలీ డ్రామాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. సితార ఎంటర్టైన్మెంట్స్ ఈ సినిమాను నిర్మించనుంది. ఈ నెలాఖరులో ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం కానుంది.

'అశోకవనంలో అర్జున కల్యాణం', 'మిరాయ్' చిత్రాలతో ఆకట్టుకున్న రితికా నాయక్ ను ఈ సినిమాలో కథానాయికగా ఎంపిక చేసినట్టు సమాచారం. వరుణ్ తేజ్ సినిమాలతో బిజీగా ఉన్న ఆమెకు నితిన్ సినిమా మరో క్రేజీ ఆఫర్ అని చెప్పొచ్చు. ఇది ఒక స్వచ్ఛమైన ఫ్యామిలీ డ్రామా అని సమాచారం. నితిన్ గతంలో 'అ ఆ' వంటి ఫ్యామిలీ ఎంటర్టైనర్లతో భారీ విజయాలు అందుకున్న నేపథ్యంలో, ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి.

# 15 ఏళ్ల తర్వాత రీఎంట్రీ ఇస్తున్న సమీరా రెడ్డి



టాలీవుడ్‌లో 'జై చిరంజీవ', 'అశోక్' తదితర సినిమాలతో భారీ క్రేజ్ సంపాదించుకున్న అందాల భామ సమీరా రెడ్డి... బాలీవుడ్ లో కూడా పలు చిత్రాల్లో మెరిసింది. అయితే, పెళ్లి తర్వాత తన కుటుంబం కోసం ఆమె సినిమాలకు దూరమైంది. ఇప్పుడు ఆమె సెకండ్ ఇన్నింగ్స్ కు సిద్ధమైంది. సుమారు 15 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత వెండితెరపైకి రీఎంట్రీ ఇస్తుండటం విశేషం. 2014లో వివాహం తర్వాత సినిమాలకు దూరమైన సమీరా రెడ్డి, ఇప్పుడు సంజయ్ దత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఆఖ్రీ సవాల్' చిత్రంతో సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత అభిజీత్ మోహన్ వారంగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో ఆమె ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తారు. ఇకపై రొటీన్ కమర్షియల్ పాత్రల కంటే నటనకు ఆస్కారం ఉన్న అర్థవంతమైన పాత్రలే చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ప్రయాణం నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం మే 8న విడుదల కానుంది. ఇందులో సంజయ్ దత్ ప్రొఫెసర్‌గా నటిస్తుండగా, మిథున్ చక్రవర్తి కుమారుడు నమాశి చక్రవర్తి ఒక విద్యార్థి పాత్రను పోషిస్తున్నాడు. ఇందిరా గాంధీ హత్య తర్వాతి పరిణామాలు, బాబ్రీ మసీదు కూల్చివేత వంటి కీలక చారిత్రక అంశాలను చూపించనున్నారు.



# రామ్ చరణ్ ను కలిసిన 'వాళా 2' టీమ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, మలయాళంలో భారీ విజయం సాధించిన 'వాళా 2' చిత్ర బృందానికి తన శుభాకాంక్షలు తెలియజేశారు. మలయాళంలో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన ఈ సినిమాను రేపు (ఏప్రిల్ 24) తెలుగులోనూ విడుదల చేస్తుండటంతో, చిత్ర బృందానికి ఆయన మద్దతు ప్రకటించారు. ఈ విషయాన్ని రామ్ చరణ్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఇవాళ 'వాళా 2' టీమ్ పెద్ది సెట్స్ పై రామ్ చరణ్ ను కలిసింది.దీనిపై రామ్ చరణ్ స్పందిస్తూ, ""వాళా 2' టీమ్‌ను కలవడం చాలా ఆనందంగా ఉంది. మలయాళంలో భారీ విజయం సాధించిన ఈ చిత్రం ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాను తెలుగు వారికి అందిస్తున్న నిర్మాతలు సాహు గారపాటి, అర్చనలకు నా అభినందనలు" అని పేర్కొన్నారు. మంచి కంటెంట్ ఉన్న సినిమాను విస్తృత ప్రేక్షకులకు పరిచయం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.

ఈ ప్రాజెక్టు వెనుక కీలక శక్తిగా ఉన్న దర్శకుడు విపిన్ దాస్, మరో దర్శకుడు సావిన్ ఎస్ఏతో పాటు, షైన్ స్క్రీన్స్ బ్యానర్‌కు, యువ చిత్ర బృందానికి రామ్ చరణ్ ఆల్ ది బెస్ట్ చెప్పారు.


# విడుదలకు సిద్ధమవుతున్న ఎస్వీ కృష్ణారెడ్డి 'వేదవ్యాస్'




ప్రముఖ సీనియర్ దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న 'వేదవ్యాస్' చిత్రం శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుని నిర్మాణ కార్యక్రమాల్లో చివరి దశకు చేరుకుంది. కె. అచ్చిరెడ్డి సమర్పణలో, మాజీ శాసనసభ్యుడు కొమ్ముూరి ప్రతాపరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హైందవ ధర్మ విశిష్టతను శాస్త్రీయ దృక్పథంతో వివరిస్తూ సాగే ఈ సకుటుంబ కథాచిత్రంపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత కొమ్ముూరి ప్రతాపరెడ్డి తన కొత్త నిర్మాణ సంస్థ 'సాయి ప్రగతి ఫిలిమ్స్' బ్యానర్‌ను ఫిలిం నగర్‌లోని సాయిబాబా ఆలయంలో శాస్త్రోక్తంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, సమర్పకులు అచ్చిరెడ్డితో కలిసి ఆయన పంచకట్టులో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ చిత్రంతో పిడుగు విశ్వనాథ్ హీరోగా తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. కొరియన్ నటి జూన్ హ్యాంజీ, మంగోలియన్ నటుడు షరన్ బోల్డ్ సెగ్మంట్ కీలక పాత్రల్లో నటిస్తుండటం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. వీరితో పాటు సాయికుమార్, సుమన్, బాబు మోహన్, అలీ, రఘుబాబు, అజయ్ ఘోష్ వంటి ప్రముఖ తారాగణం ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు.

ఎప్పటిలాగే ఈ చిత్రానికి కూడా కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు, సంగీతం, దర్శకత్వం అనే ఐదు ప్రధాన బాధ్యతలను ఎస్వీ కృష్ణారెడ్డి స్వయంగా నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# గ్లామర్ డోస్ పెంచేసిన కృతి సనన్..



సూర్య భగవానుడి భగభగ మంటలకు ప్రజలు అల్లాడిపోతుంటే .. హీరోయిన్లు కూడా ఆ వేడిని మరింత పెంచడానికి సెగలు పుట్టించేలా ఔట్ ఫిట్స్ ధరిస్తూ సోషల్ మీడియా వేదికగా అందాలు ఆరబోస్తున్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదు.. ఒకరి తర్వాత ఒకరు.. ఒకరితో ఒకరు పోటీపడుతూ గ్లామర్ విందు వడ్డిస్తూ అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు . ఇక సోషల్ మీడియా వాడకం ఎప్పుడైతే పెరిగిపోయిందో అటు చిన్న పిల్లల్ని మొదలుకొని పెద్దవాళ్ల వరకు ప్రతి ఒక్కరు మొబైల్ ఫోన్ లేనిదే గడవని రోజులు . అలాంటి ఈ సమయంలో హీరోయిన్స్ కూడా తమ అందాలను ఎరగా వేసి క్యాష్ చేసుకుంటున్నారు అనే వార్తలు ఎప్పటికప్పుడు వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే అలా అందాలతో మరింత హీట్ పెంచుతూ బ్లాక్ అవుట్ ఫిట్ లో సెగలు పుట్టించే ప్రయత్నం చేసింది కృతి సనన్. విభిన్నమైన ఫోజులు ఇస్తూ సెగలు పుట్టించేలా ఫోటోలకు పంచుకుంది. బ్లాక్ అవుట్ ఫిట్ లో కృతి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. లెదర్ మెటీరియల్ ను తలపించేలా బ్లాక్ డ్రెస్ ధరించిన ఈమె తన అవుట్ ఫిట్ ను మరింత అందంగా మార్చుకుంది. హుందాగా ఫోటోలకు ఫోజులిస్తూ మెస్మరైజ్ చేసింది. మరికొన్ని ఫోటోలలో రొమాంటిక్ గా ఫోజులిస్తూ నెటిజన్స్ ను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. అలా మొత్తానికైతే కృతి తాజాగా షేర్ చేసిన ఈ లేటెస్ట్ ఫోటోషూట్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇండస్ట్రీలోకి రాకముందు పెద్ద పెద్ద కంపెనీల కమర్షియల్ యాడ్స్ లలో నటించిన ఈమె.. తొలిసారి తెలుగులో మహేష్ బాబు హీరోగా వచ్చిన 1: నేనొక్కడినే అనే సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది. ప్రముఖ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను 14 రీల్స్ ఎంటర్టైన్మెంట్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మించారు. దేవిశ్రీప్రసాద్ సంగీతాన్ని అందించారు. ఇక ఈ సినిమాతో తెలుగు ప్రేక్షకులను తన అందం , హైట్ తో అందర్నీ ఆకట్టుకున్న కృతి సనన్.. హిందీలో జాకీ ష్రాఫ్ వారసుడు టైగర్ ష్రాఫ్ తో హీరోపంతి సినిమాలో నటించి హిందీ రంగ ప్రవేశం చేసిం.ది ఇక తర్వాత ఆది పురుష్ సినిమాలో సీత పాత్ర పోషించి.. ఇటు తెలుగు ప్రేక్షకులను మరోసారి పలకరించింది కృతి సనన్.



Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888